ఒఆర్ఒపి బకాయిలను
మార్చి 15లోగా చెల్లించాలి
- కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 159 | విజయవాడ, మంగళవారం 10 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 10 January 2023 | Rs

బోల్సనారో బరితెగింపు
- పార్లమెంట్, అధ్యక్ష భవనం సహా కీలక కార్యాలయాలపై మూక దాడులు

లోపలి పేజీలో..

నారీ 'జన సముద్రం'

ఐద్వా ముగింపు సభకు పోటెత్తిన మహిళలు

సమానత్వ సాధనే లక్ష్యం

మతోన్మాదంపై సంఘటిత పోరు : పినరయి పిలుపు

ఐద్వా బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కేరళ సిఎం పినరయి విజయన్

మల్లు స్వరాజ్యం నగర్ (తిరువనంతపురం) : నారీలోకం కదిలింది. సమానత్వ సాధనే లక్ష్యమని నినదించింది. వర్షపు చినుకులు వంకలై, వాగులై, నదులై సముద్రంలో కలిసినట్టు ఎక్కడికక్కడ చిన్న, చిన్న బృందాలుగా బయలుదేరిన మహిళలు ఐద్వా జాతీయ మహాసభ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు పోటెత్తారు. దీంతో బహిరంగ సభ జరిగిన మల్లు స్వరాజ్యం నగర్ (పుత్తరి కండం మైదానం) నారీ జన సముద్రంగా కనిపించింది. విద్యార్థులు, యువతులు, దినసరి కూలీలు, ఉద్యోగులు, గృహిణిలు ఇలా వివిధ తరగతులకు చెందిన మహిళలు బహిరంగసభలో భాగస్వాములయ్యారు. ఐద్వా జెండాలు ప్రదర్శిస్తూ మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా చేసిన నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. మతోన్మాదాన్ని ఓడించడం ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందని, ఈ లక్ష్య సాధనకు సంఘటిత పోరు చేయాలని ముఖ్య అతిథిగా హాజరైన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. భారీ ప్రదర్శనలకు బదులుగా ఎక్కడికక్కడ చిన్న, చిన్న బృందాలుగా చేరి సభకు తరలిరావాలని ఐద్వా ముందుగానే పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో సోమవారం ఉదయం నుండే తిరువనంతపురం నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది. అన్ని వార్డుల్లోనూ ఉదయాన్నే పతాకావిష్కరణలు చేశారు. ఆ ప్రాంతంలోని మహిళలందరు అక్కడికే చేరుకుని ప్రదర్శనగా మహాసభ ప్రాంగణానికి బయలుదేరారు. నగరంలోని అన్ని నివాస ప్రాంతాల్లోనూ ఈ తరహా కార్యక్రమాలు జరిగాయి. కేరళ సాంప్రదాయ రీతులను ప్రదర్శిస్తూ కళా రూపాలుగా ఈ ప్రదర్శనలు సాగాయి. ఆయుర్వేద కళాశాల నుండి ప్రారంభమైన ఒక ప్రదర్శనలో తెల్లటి డ్రస్సుపై ఎర్రటి కోటు ధరించిన 13 మంది మహిళలు సాంప్రదాయ డ్రమ్ములు వాయిస్తూ కనిపించారు. మరో 13 మంది యువతులు ఐద్వా జెండాలను ప్రదర్శిస్తూ మార్చ్‌ఫాస్ట్ చేశారు. 13వ మహాసభకు గుర్తుగా వారు ఈ విన్యాసాన్ని ప్రదర్శించారు. ఇటువంటి దృశ్యాలే తిరువనంతపురం నగరమంతా కనిపించాయి. ముగింపు సభలో లక్షమంది మహిళలు భాగస్వాములైనట్లు ఐద్వా ప్రకటించింది.

అధ్యక్షులు పి.కె శ్రీమతి | ప్రధాన కార్యదర్శి మరియం ధావలె | కోశాధికారి పుణ్యవతి

- కార్యదర్శివర్గంలోకి డి. రమాదేవి, మల్లు లక్ష్మి
- 104 మందితో జాతీయ కమిటీ

లోపలి పేజీలో..

సాదాబైనామాకు కొర్రీలు

- అత్యధికం తిరస్కరణలే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు లేకుండా కాగితాలపై రాసుకున్న భూముల కొనుగోలు, అమ్మకాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసినా, గడువు తేదీలు పలు మార్లు పెంచినా రైతులు ఆశించిన మేర పురోగతి కనిపించలేదు. రెవెన్యూ ఉన్నతాధికారులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా ఆచరణలో ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కి అనే చందంగా తయారైంది రిజిస్టర్ కాని భూములు సాదాబైనామా ద్వారా పరిష్కరించుకుని రిజిస్టర్ చేసుకోవచ్చని భావిస్తున్న రైతులకు రెవెన్యూ అధికారులు వేస్తున్న "కొర్రీలు" తలనొప్పిగా మారాయి. ప్రభుత్వం రైతులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ సమస్యకు పరిష్కారం చూపాలని చెబుతున్నప్పటికీ అలా జరగడం లేదు. ఫలితంగా ఆశించిన మేర మ్యుటేషన్ ప్రక్రియ ముందుకుసాగడం లేదు. తాజాగా ఈ నెల 6న విజయవాడలో జరిగిన కోస్తాంధ్ర జిల్లాల రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులను పరిశీలిస్తే సాదాబైనామా అనుకున్నంత వేగంగా జరగడం లేదని స్పష్టమవుతోంది. కోస్తాంధ్రలోని తొమ్మిది జిల్లాల్లో మొత్తం 1,34,219 దరఖాస్తులు రాగా, 86,597 తిరస్కరించారు. కేవలం 2,265 మ్యుటేషన్లు మాత్రమే జరిగాయి. రెవెన్యూ సదస్సులో సాదాబైనామా అంటే ఏమిటీ? ఆయా భూములను రెగ్యులర్ చేయాలంటే ఏమేమి డాక్యుమెంట్లు ఉండాలని ఆ శాఖ ఉన్నతాధికారులు అడిగిన ప్రశ్నకు కొంతమంది తహసీల్దార్లు సరైన సమాధానం చెప్పలేక పోయారని తెలిసింది. నూతనంగా ఉద్యోగాలు పొందిన తహసీల్దార్లకు అవగాహన కొరవడటం ఒక కారణం కాగా, మరొక వైపు సీనియర్ అధికారులు ఒప్పంద పత్రాలు రాసుకున్న భూ యజమానుల్లో కొందరు చనిపోవడం, కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన కాగితాలు ఉన్నా అవి ఒరిజనల్ అవునా కాదా? ప్రస్తుతం భూమి సాగుచేసుకుంటున్న రైతులు, ఒప్పందం రాసుకున్న వారు ఒకరేనా అనే అంశాన్ని తేల్చడంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది కాలయాపన చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజనపై

కేంద్రానికి సుప్రీం నోటీస్

- తెలంగాణకూ నోటీస్
- సమస్యను త్వరగా పరిష్కరించాలి: ఏపి ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ఆస్తులు, అప్పుల విభజనపై ఏపి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, తెలంగాణకు నోటీసులు జారీ చేసింది. ఏపి, తెలంగాణ ఆస్తుల, అప్పుల విభజన వేగంగా చేయాలని ఏపి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. కోర్టు ఆదేశాల మేరకు పిటిషన్ కాపీలు ప్రతివాదులందరికీ అందజేశామని ఏపి తరపు సీనియర్ న్యాయవాది విశ్వనాధన్ తెలిపారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగుల విభజన మాదిరిగా ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని విశ్వనాధన్ కోరారు. ఈ కేసులో ఆ విధంగా చేయలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణకు తెలంగాణ, కేంద్రం తరపున న్యాయవాదులు హాజరు కాలేదు. దీంతో తెలంగాణ, కేంద్రాలకు నోటీసులు జారీ చేసిన ధర్మాసనం ఆరు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని పేర్కొంది. రిజయిండర్ దాఖలుకు నాలుగు వారాలపాటు సమయం ఇచ్చింది.

విభజన చట్టంలో పేర్కొన్న 9, 10 షెడ్యూల్‌లోని సంస్థలను విభజించాలని ఏపి ప్రభుత్వం కోరింది. ఈ మేరకు ఏపి ప్రభుత్వం సుప్రీంలో ఈ విభజన జరగకపోవటం వల్ల జరిగిన నష్టాన్ని వివరించింది. ఈ రెండు షెడ్యూల్ సంస్థల విలువ దాదాపు రూ.1,42,601 కోట్లుగా కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. లక్ష మందికి పైగా ఉద్యోగుల పరిస్థితి ఎటూ తేలలేదని కోర్టుకు ప్రభుత్వం నివేదించింది. ఈ రెండు షెడ్యూళ్లకు సంబంధించి దాదాపు 91 శాతం సంస్థలు తెలంగాణలోనే ఉన్నాయని ఏపి ప్రభుత్వం తెలిపింది. విభజన అంశంలో తెలంగాణ నుంచి సహకారం లేదని కోర్టుకు వివరించింది. దీంతో విభజన వ్యవహారం ఆలస్యం జరుగుతోందని పేర్కొంది.

కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

- దేశ సంపద అదాని, అంబానీలపరం
- రైతు, కార్మిక, వ్యసాయ కార్మిక, కౌలురైతు సంఘాల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సదస్సులో మాట్లాడుతున్న విజుకృష్ణన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించకపోతే దేశసంపదంతా అదాని, అంబానీలపరం అవుతుందని అఖిల భారత కిసాన్‌సభ ప్రధాన ప్రధాన కార్యదర్శి విజుకృష్ణన్ పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీకి రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కౌలురైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని ఎంబివికెలో ఎపి రైతుసంఘం, ఎపి కౌలురైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియుల ఆధ్వర్యాన రాష్ట్ర సదస్సు జరిగింది. ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, దడాల సుబ్బారావు, ఎవి నాగేశ్వరరావు, వై రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. నరేంద్రమోడీ 2014 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని, వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీ పథకాన్ని మరింతమెరుగ్గా అమలు చేసి దేశానికి అచ్చేదిన్ తెస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి రాగానే హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విజుకృష్ణన్ విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి అదాని, అంబానీలకు దేశసంపదను ఎలా దోచిపెట్టాలి, ఎలా ప్రజల సంపదను కార్పొరేట్లకు మళ్లించాలనే అంశాలపై ఆలోచిస్తున్నారని అన్నారు. ఎన్నోఏళ్ల పోరాటాల ఫలితంగా సాదించుకున్న కార్మిక హక్కులను హరించివేసేలా లేబర్‌కోడ్‌లు తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకే బ్రిటీష్‌కాలంనాటి చీకటి జీఓలను తీసుకువచ్చారని విమర్శించారు. కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా నరేంద్రమోడీ కార్పొరేట్‌లకు దోచిపెట్టే విధానాలను అమలు చేసిందన్నారు. మోడీ విధానాల మూలంగా జీవనాధారం కోల్పోయి రైతులు, వ్యవసాయ కార్మికులు, చివరకు అసంఘటిత రంగ కార్మికులు కూడా ఆత్మహత్యలకు పాల్పతున్నారని అన్నారు. ఈ విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని కోరారు. ఆలిండియా వ్యవసాయ మిగతా 2లో

త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం
- మంత్రి విడదల రజని

లోపలి పేజీలో..

ముస్లిముల సంక్షేమం పట్టని ప్రభుత్వాలు

సుబాన్

చిష్టి

- అవాజ్ రాష్ట్ర మహాసభలో వక్తలు
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సుభాన్, చిష్టీ

లోపలి పేజీలో..

'అంబేద్కర్, ద్రవిడ నేతల'ను ప్రస్తావించని గవర్నర్

- తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం
- అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

గవర్నర్ తీరును వ్యతిరేకిస్తున్న స్టాలిన్

చెన్నై : తమిళనాడు శాసనసభను ఉద్దేశించి తొలిరోజు చేసే ప్రసంగంలో 'అంబేద్కర్, ద్రవిడ నేతలు, ద్రవిడ పాలన'ను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ప్రస్తావించకపోవడం వివాదానికి దారితీసింది. దీనిపై సిఎం అభ్యంతరం వ్యక్తం చేయడంతో, గవర్నర్ సోమవారం అసెంబ్లీ నుండి అర్ధంతరంగా వాకౌట్ చేశారు. శాసనసభను ఉద్దేశించి గవర్నర్ చేసే సాంప్రదాయ ప్రసంగం నుండి కొన్ని ఎంపిక చేసిన భాగాలను వదిలివేయడాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో సభ్యులకు పంపిణీ చేయబడిన ప్రసంగ ప్రతిని మాత్రమే రికార్డు చేయాలంటూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆమోదించబడిన ప్రసంగ పాఠం నుండి గవర్నర్ ఒక పేరాగ్రాఫ్‌ను చదవకుండా వదిలిపెట్టడమే ఈ పరిస్థితికి కారణమైంది. వదిలిపెట్టిన ఆ పేరాలో జాతీయ, ప్రాంతీయ ప్రముఖుల ప్రస్తావన, అలాగే 'ద్రవిడ నమూనా' పాలన అనే పదాలు వున్నాయి. స్పీకర్ ఎం.ఎ.అప్పవు గవర్నర్ ప్రసంగ పాఠం తమిళ అనువాదాన్ని చదివి వినిపించిన వెంటనే, గవర్నర్ రవి చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ స్టాలిన్, ప్రింట్ చేయబడిన, ముందుగా ఆమోదం తెలియజేయబడిన, సభ్యులందరికీ పంపిణీ చేయబడిన ప్రసంగ పాఠపు కాపీనే అసెంబ్లీ రికార్డుల్లో వుంచాలంటూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గవర్నర్ తన ప్రసంగంలో మిగతా 7లో

అప్పులు తిరిగివ్వకుండా వేధించడంతో...

వలంటీర్ ఆత్మహత్య

- వైసిపి నాయకులే కారణమంటూ సూసైడ్ నోట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

శరవణ

అప్పు తీసుకున్న వారు తీర్చకపోగా బెదిరింపులకు దిగడంతో వార్డు వలంటీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు వైసిపి నాయకులే కారణమంటూ తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో సోమవారం జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. మృతుని కుటుంబసభ్యుల కథనం ప్రకారం... చిత్తూరు నగర పరిధిలోని 11వ డివిజన్ జోగిళ్ల కాలనీలో వార్డు వలంటీర్‌గా శరవణ (35) పనిచేస్తున్నారు. సూసైడ్ లేఖ రాసి తన ఇంటి వద్ద ఉన్న వేపచెట్టుకు ఉరేసుకుని తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు. వైసిపి నాయకులైన ఎంఎల్ఎ అనుచరులు రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ అంజలికి రూ.1.21 లక్షలు, షేక్ సయ్యద్‌కు రూ.8.22 లక్షలు, పలమనేరుకు చెందిన సుమన్‌కు రూ.36 లక్షలు తాను అప్పుగా ఇచ్చానని, వారు తిరిగి చెల్లించకపోగా తాము ఎంఎల్ఎ అనుచరులమని, తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని, డబ్బు తిరిగి ఇచ్చేది లేదని, దిక్కున్నచోట చెప్పుకోమని దుర్భాషలాడడంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ ఈ నోట్‌లో పేర్కొన్నాడు. దీంతో, తన పేరు బయటకు రానివ్వదంటూ, అప్పు తిరిగి చెల్లిస్తానంటూ మృతుడి బంధువులపై అంజలి ఒత్తిడి చేశారు. ఎంతో చలాకీగా అందరితో సరదాగా ఉండే వలంటీర్ శరవణ ఆత్మహత్యతో జోగిళ్ల కాలనీలోని యువకులు ఆగ్రహానికి గురయ్యారు. ఆయన మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. సిఐ నరసింహరాజు సర్ది చెప్పడంతో శాంతించారు. వైసిపి నాయకుల అవసరాల కోసం అప్పుగా ఇచ్చి వారు తిరిగి చెల్లించకపోవడంతో తాను అప్పుగా తెచ్చిన చోట మాట నిలుపుకోలేక మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడని శరవణ సోదరి దేవి కంట తడిపెట్టారు. ఆమె ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులను శిక్షించాలి : సిపిఎం

శరవణ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడా గంగరాజు డిమాండ్ చేశారు. శరవణ సోదరి దేవిని సిపిఎం నాయకులు సురేంద్ర, చైతన్యలతో కలిసి ఆయన పరామర్శించారు.

IDBI BANK

ఐడిబిఐని 2023లో

అమ్మేస్తాం

- దీపమ్ సెక్రటరీ పాండే

న్యూఢిల్లీ : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి), కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఐడిబిఐ బ్యాంక్ వాటాలను 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి విక్రయిస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) సెక్రటరీ తూహిన్ కాంత్ పాండే తెలిపారు. ఐడిబిఐ బ్యాంక్ విక్రయానికి ఈ నెల 7వ తేదీ వరకూ దరఖాస్తులను స్వీకరించగా, దేశీయ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడిదారులు పోటీపడుతున్నారని ఆయన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ డాక్యుమెంట్లను ఆర్‌బిఐకి సమర్పించినట్లు చెప్పారు. వాటాల విక్రయం తర్వాత కేంద్ర ప్రభుత్వానికి కనీస లేదా మైనారిటీ వాటానే ఉంటుందన్నారు. ఐడిబిఐలోని మెజారిటీ 60.72 శాతం వాటాలను విక్రయించేందుకు మోడీ సర్కార్ పలు నిబంధనలను సవరించింది. ప్రస్తుతం ఈ బ్యాంక్‌లో ఎల్ఐసికి, కేంద్రానికి కలిపి 95 శాతం వాటా ఉంది. ఎల్ఐసికి 49.24 శాతం, ప్రభుత్వానికి 45.48 శాతం, నాన్ ప్రమోటర్ షేర్‌హోల్డర్లకు 5.29 శాతం చొప్పున వాటాలున్నాయి. కొనుగోలు చేసే ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు పన్నుల్లో రాయితీ ఇవ్వాలని మోడీ సర్కార్ భావిస్తోంది.

'కృష్ణా' ప్రాంతంలోనే కెఆర్ఎంబి

- రైతుల డిమాండ్
- రేపు తుది నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయం (కెఆర్ఎంబి)ను కృష్ణా నది పరివాహక ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోర్డు కార్యాలయాన్ని విశాఖకు తరలించాలని ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై బుధవారం నిర్వహించే కెఆర్ఎంబి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనుండటంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రభుత్వ నిర్ణయం అమలైతే నీటి పంపిణీలో సమస్యలు వచ్చినపుడు రైతులు, రైతుసంఘాలు వినతిపత్రం ఇవ్వడానికి కూడా అంత దూరం వెళ్లాల్సిఉంటుంది. ఇది తెలంగాణాలోని మహబూబ్‌నగర్, నల్గొండ ఉమ్మడి జిల్లాలతోపాటు రాష్ట్రంలోని కర్నూలు, గుంటూరు, కృష్ణా, ప్రకాశం ఉమ్మడి జిల్లాల రైతులకు కూడా తలకు మించిన భారమవుతుంది. బోర్డు సమావేశాల కోసం స్థానిక అధికారులు కూడా తరచు విశాఖకు వెళ్లాల్సివస్తుందని, ఫలితంగా రైతులకు అందుబాటులో ఉండరన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ పరిస్థితి ఏర్పడితే రైతాంగం పరిస్థితి మరింత క్లిష్టమవుతుందంటున్నారు. ఈ కారణంగానే తెలంగాణ ప్రభుత్వం కెఆర్ఎంబిని విశాఖకు తరలించాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాష్ట్రానికి చెందిన అధికారుల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతున్నా, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోవడం గమనార్హం. విశాఖకు బదులుగా రాష్ట్రంలోని కృష్ణానది పరివాహకప్రాంతంలో ఏ జిల్లాలోనైనా బోర్డును ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

అర్థరహితం

కృష్ణానదిపై వున్న ప్రాజెక్టుల ఆపరేషన్‌లు ఒక చోట నదిజలాల నిర్వహణకు సంబం దించిన కార్యాలయం మరోచోట వుండాల నడం అర్థరహితం. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజిలులాంటి కీలకమైన ప్రాజెక్టులు వున్న ఈ ప్రాంతాంలోనే బోర్డు కార్యాలయం పెట్టడం సమంజసం అవుతుంది తప్ప ఎక్కడో దూరంలో వున్న విశాఖపట్నంలో పెట్టాలనుకోవడం సరైంది కాదు.

- వై కేశవరావు రైతు సంఘం సీనియర్ నాయకులు

విజయవాడలో ఏర్పాటు చేయాలి

కెఆర్ఎంబి కార్యాలయంను విజయవాడలోనే ఏర్పాటు చేయాలి. కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో కాకుండా వెయ్యి కిలోమీటర్ల దూరంలోని విశాఖపట్నంలో పెట్టడం సరైందికాదు. తెలంగాణాకు కూడా విశాఖపట్నం దూరమని వ్యతిరేకిస్తోంది, అందరికీ అందుబాటులో వుండేలా విజయవాడలో పెట్టడమే సమంజసం.

-ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర సాగునీటి సంఘాల అధ్యక్షులు

అప్పుల బాధతో

రైతు బలవన్మరణం

ప్రజాశక్తి-త్రిపురాంతకం (ప్రకాశం జిల్లా)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన త్రిపురాంతకం మండలంలోని సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుట్లపల్లికి చెందిన రైతు తెళ్లమేకల ఆది శేషయ్య (55) కొన్నేళ్లుగా సుమారు తొమ్మిది ఎకరాల పొలంలో మిర్చి, పత్తి, వరి పంటలు సాగుచేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లురావడం, దిగుబడి రాకపోవడంతో రూ. 15 లక్షల వరకూ అప్పులపాలయ్యారు. దీంతో మనస్తాపం చెంది ఊరి సమీపంలోని మిరప కళ్లాల్లో ఆదివారం రాత్రి చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సోమవారం ఉదయం గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు.

సమస్యలపై జివిఎంసి కార్మికుల ధర్నా
- 243 మంది అరెస్టు

లోపలి పేజీలో..

నెలాఖరులో మంత్రులతో భేటీలు

- ప్రతిపాదనల ఖరారుపై కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-అమరావతి

వార్షిక బడ్జెట్‌పై తుది కసరత్తుకు ఆర్థిక శాఖ సన్నాహాలు చేసుకుంటోంది. ఇప్పటికే శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రాథమిక కసరత్తును పూర్తి చేసిన ఆర్థికశాఖ ఇప్పుడు మంత్రులతో భేటీలు నిర్వహించాలని యోచిస్తోంది. ఆర్థికశాఖ మంత్రి నేతృత్వంలోనే ఈ భేటీలు నిర్వహించనున్నారు. సుమారుగా ఈ నెలాఖరులో మంత్రులతో భేటీలు ఉంటాయని సమాచారం. అధికారులు సమర్పించిన ప్రతిపాదనలపై మంత్రులతో కూడా సమీక్షించి వాటిని ఎలా కుదించాలన్న ఆలోచన చేస్తారని తెలిసింది. అనంతరం ఆర్థికశాఖ తుది బడ్జెట్‌పై ఒక అవగాహనకు వచ్చి, ముఖ్యమంత్రికి నివేదించాలని భావిస్తోంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో ఆర్‌టిసి ఉద్యోగికి ఐదు పతకాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరులో ఈ నెల 6, 7 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2023లో ఎపిఎస్‌ఆర్‌టిసిలో విజయవాడ బస్టాండ్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ప్రసాద్ వివిధ కేటగిరీలలో ఐదు పతకాలను సాధించారు. రెండు గోల్డ్, రెండు వెండి, ఒక బ్రాంజ్‌పతకం ఆయన గెలుచుకున్నారు. డిస్కస్‌త్రో, ట్రిపుల్ జంప్‌లో గోల్డ్, లాంగ్‌జంప్, హై జంప్ విభాగాల్లో సిల్వర్, 400మీటర్ల రన్నింగ్‌లో బ్రాంజ్‌పతకాన్ని సాధించారు. విధినిర్వహణలో వుంటూనే క్రీడల్లో రాణిస్తున్న ప్రసాద్‌ను సోమవారం ఆర్‌టిసి చైర్మన్ ఎ మల్లికార్జునరెడ్డి తన ఛాంబర్‌లో అభినందించారు. ఆర్‌టిసి ఉద్యోగి వివిధ క్రీడాంశాల్లో 30 పతకాలను సాధించడం అభినందనీయమని, ఫిబ్రవరిలో హర్యానాలో జరిగే నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ప్రసాద్‌కు అందిస్తామని తెలిపారు.

జాతీయ స్థాయిలో ఎపిఎండిసి కార్యక్రమాలు

- ఎమ్‌డి విజి వెంకటరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎండిసి) జాతీయ స్థాయిలో మైనింగ్ కార్యక్రమాలను విజయవంతంగా విస్తరిస్తోందని ఎపిఎండిసి ఎమ్‌డి విజి వెంకటరెడ్డి అన్నారు. మధ్యప్రదేశ్‌లోని సుల్యారీలో ఎపిఎండిసి ఆధ్వర్యంలోని కోల్‌మైన్ నూతన ప్రాజెక్టు కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. గతంలో ఎపిఎండిసి రాష్ట్రానికే పరిమితమయిందని, నేడు జాతీయ స్థాయిలో వాణిజ్య సరళిలో బొగ్గు గనులను నిర్వహిస్తున్న కోల్‌ఇండియా, సింగరేణి సరసన నిలవడం గర్వకారణమని చెప్పారు. మధ్యప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో ప్రైవేట్ సంస్థలతో పోటీపడి మైనింగ్ ప్రాజెక్టులను దక్కించుకుందని తెలిపారు. సుల్యారీ ద్వారా ఇరవై ఏళ్లకు పైగా ఐదు మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయబోతున్నామని చెప్పారు. మరిన్ని ప్రాజెక్టులను ప్రారంభించి రాష్ట్రానికి మైనింగ్ రెవెన్యూను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సలహాదారు డిఎల్‌ఆర్ ప్రసాద్, జనరల్ మేనేజర్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలకు రేపటి నుంచి సంక్రాంతి సెలవులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జూనియర్ కళాశాలలకు బుధవారం నుంచి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరిబాబు సోమవారం ఒక ప్రటకనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన కళాశాలలు పున:ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏప్రిల్ 19 నుంచి 'టెన్త్' మూల్యాంకనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం ఏప్రిల్ 19వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 6,60,859 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షలు ముగిసిన తరువాత రోజు నుంచే మూల్యాంకనం ప్రారంభమవుతుందని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి సోమవారం తెలిపారు. 26వ తేదీ వరకు మూల్యంకనం జరుగుతుందని తెలిపారు. మొత్తం ఎనిమిది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కానుందని పేర్కొన్నారు. మొత్తం 23 కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే : చంద్రబాబు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్ర పునర్ నిర్మాణం టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. జగన్ పాలనలో సర్వనాశనం అవుతున్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి చేసే పోరాటంలో టిడిపి ముందు పీఠిననిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ కలలుగన్న పేదరికంలేని సమాజం నిర్మించేందుకు, ఆయన ఆశన సాధన దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి కంకణబద్ధులై పనిచేద్దామని చంద్రబాబు కోరారు. ఎన్‌టిఆర్ అధ్యక్షతన టిడిపి ప్రభ్వుత్వాన్ని ఏర్పాటు చేసి జనవరి 9తో 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే పార్టీగా రాష్ట్ర పునర్నిర్మాణానికి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. టిడిపి ప్రభుత్వ ఏర్పాటుతోనే తెలుగు వారి జీవితాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని, తెలుగు జాతి ప్రయాణాన్ని టిడిపి ఆవిర్భావం ముందు ఆవిర్భావం తరువాతగా చూడాలని పేర్కొన్నారు. నాటి దారుణ రాజకీయ పరిస్థితులు, ప్రజల వెతలు చూసిన ఎన్‌టిఆర్ పేదరికంలేని సమాజం కోసం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టారని వివరించారు. రెండు రూపాయలకే కిలో బియ్యంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. టిడిపి ఆవిర్భావంతోనే బిసిలకు రాజ్యాధికారం దక్కిందని, ఎస్‌సి, ఎస్‌టిలకురిజర్వేషన్ల పెంపు, మైనార్టీలకు ప్రత్యేక కార్పొరేషన్‌ల ఏర్పాటుతో వారి జీవితాల్లో వెలుగు తెచ్చారని వివరించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పాలనలో సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ప్రజల వద్దకే పాలన వంటి కార్యక్రమాలతో పాలనలో జవాబుదారీ తనం తీసుకొచ్చానని పేర్కొన్నారు.

బిసిలకు గుర్తింపు ఎన్‌టిఆర్‌తోనే : అచ్చెన్నాయుడు

బిసిలకు తొలిసారి గుర్తింపు తీసుకొచ్చింది ఎన్‌టిఆర్ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె. అచ్చెన్నాయుడు మరో ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేక వైద్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. జగన్‌ను గద్దెదించి పేదరికం లేని సమాజం, ఆర్థిక అంతరాలు తగ్గించే పరిపాలన అందించడమే ఎన్‌టిఆర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. ఎన్‌టిఆర్ క్రమశిక్షణ, సంపాదించిన కీర్తి, చూపిన స్ఫూర్తి టిడిపికి బలమని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్రానికి పట్టిన జగన్ కర్మ పొగొట్టడమే తెలుగుజాతి ఎన్‌టిఆర్‌కు అర్పించే నిజమైన నివాళని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించి మహిళా సాధికారతకు పెద్దపీట వేసి మహిళాలోకం మదిలో ఎన్‌టిఆర్ అన్నగా సుస్థిర స్థానం సంపాదించుకున్నారని శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, 36 ఏళ్ల అవినీతి కాంగ్రెస్‌కు ఎన్‌టిఆర్ చరమగీతం పాడారని ఎన్‌టిఆర్ తనయుడు రామకృష్ణ పేర్కొన్నారు.

ముందస్తు ఎన్నికలుండవు

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉండవని, టిడిపి, జనసేనలే కాదు వారితో కమ్యూనిస్టులు కలిసినా జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. టిడిపి, జనసేన మొదటినుండి కలిసే వున్నాయని ఇప్పుడేదో కలిసినట్లు హడావిడి చేస్తున్నారని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్లు అయిన సందర్భంగా తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలను జరిపారు.

కేక్‌కట్ చేసి మిఠాయిలను పంచారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి, జనసేనలది అపవిత్రమైన కలయిక అని, ఇన్ని రోజులు వున్న ముసుగును ఇప్పుడు తొలగించుకున్నారని అన్నారు. చనిపోయిన ప్రజల కుటుంబాలను కాకుండా చంపిన వారిని పరామర్శించటం ఏంటని ప్రశ్నించారు. రోడ్లపై సభలు వద్దంటే చంద్రబాబునాయుడు ఎంత మొండిగా వ్యవహరించారో రాష్ట్ర ప్రజలు చూశారని అన్నారు. రాష్ట్రంలో 11 మంది చనిపోతే పవన్‌కల్యాణ్ కనీసంగా పరామర్శించలేదని అన్నారు. వారి మరణాలకు కారణమైన చంద్రబాబును పరామర్శించడం విడ్డూరంగా వుందన్నారు. 2024 షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని అన్నారు. వెంటిలేటర్‌పై వున్న పార్టీలే ముందస్తు ఎన్నికలు కోరుకుంటున్నాయని అన్నారు. బిజెపి కూడా టిడిపి, జనసేనలతో కలిస్తే సిపిఐ ఏమిచేస్తుందో ఆ పార్టీ నేత కె రామకృష్ణ చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన రజనీకాంత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును సినీ నటులు రజనీకాంత్ కలిశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో సోమవారం ఈ భేటి జరిగింది. మర్యాదపూర్వకంగా రజనీకాంత్ కలిసిన్నట్లు టిడిపి పేర్కొంది.

'ఫేసియల్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి

- ఉద్యోగులకు ప్రభుత్వ ఆదేశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఫేసియల్ రికగ్నేషన్ బేస్డ్ అటెండెన్స్ సిస్టమ్‌ను నూరు శాతం అమలు చేయాలని, దీనికోసం రూపొదించి యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సాధారణ పరిపాలనాశాఖ సోమవారం అన్ని డిపార్టుమెంటల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, జిల్లాల కలెక్టర్లు, డిఆర్‌ఓలకు ఉత్తర్వుల కాపీలను పంపారు. అటెండెన్స్ యాప్ డౌన్‌లోడ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. త్వరలో అటెండెన్స్‌కు సంబంధించి ప్రభుత్వం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొంది.యాప్‌ను https//app-store.herb.apcfss.inగు గూల్‌ప్లేస్టోర్‌లో https//play. google.com/store/apps) అందుబాటులో ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంగన్‌వాడీలకు వద్దు : యూనియన్ డిమాండ్

అంగన్‌వాడీలకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బేబీరాణి, కె.సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్‌వైజర్ పోస్టుల్లో వయోపరిమితిని తొలగించాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయజోక్యం అరికట్టాలని, 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగామార్చాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలని, ర్యాలీలు, సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓనెంబరు1నిరద్దుచేయాలని వారు కోరారు.

టిడిపి కార్యకర్తలపై వేధింపులు ఆపాలి :డిజిపికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

కుప్పం సహా పలు నియోజకవర్గాల్లో టిడిపి కార్యకర్తలను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని, వీటిని అరికట్టాలని డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సోమవారం లేఖ రాశారు. పోలీసులే ఫిర్యాదుదారులుగా టిడిపి మద్దతుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. సెక్షన్ 307 విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల ఉల్లంఘన జరుగుతోందని, తమ కార్యకర్తలను వేధిస్తున్నారని ఈ లేఖలో ప్రస్తావించారు. కుప్పం, పుంగనూరు, మాచర్ల తదితర ప్రాంతాల్లో అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో సెక్షన్ 307 నమోదు చేయడం, అందులో నిందితుల జాబితాలో ఇతరులని పేర్కొనడం ప్రతి కేసులోనూ జరుగుతోందని పేర్కొన్నారు. ఇలాంటి అనైతిక, చట్టవిరుద్ధమైన ఎఫ్‌ఆర్‌ఐ ఆధారంగా పోలీసులు టిడిపి కార్యకర్తలను విచక్షణారహితంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. కుప్పంలో టిడిపి మద్దతుదారులపై విచక్షణారహితంగా లాఠీఛార్జి చేసిన తరువాత పోలీసులే సెక్షన్ 307 కింద కేసులు పెట్టారని, విధుల్లో ఉన్న పోలీసులు యునిఫారం, నేమ్ బ్యాడ్జ్ ధరించలేదని పేర్కొన్నారు.

రైతాంగ ఉద్యమనేత ఉప్పల కాంతారెడ్డి కన్నుమూత

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాజ్యసభ మాజీ సభ్యులు మధు నివాళి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నివాళులర్పిస్తున్న పి మధు, ఇన్‌సెట్‌లో కాంతారెడ్డి

రైతాంగ ఉద్యమ నేత, సిపిఎం సీనియర్ నాయకులు ఉప్పల కాంతారెడ్డి (88) కన్నుమూశారు. వయోభారంతో సూర్యాపేట జిల్లా మునగాల గ్రామంలోని ఆయన నివాసంలో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాజ్యసభ మాజీ సభ్యులు పి. మధు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాలపాటు విరామం ఎరుగని పోరాట యోధులుగా కాంతారెడ్డి మంచి గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. చిన్ననాటి నుంచే బాలల సంఘాల్లో చేరి విప్లవ రాజకీయాల్లో ఓనమాలు దిద్దుకున్నారని చెప్పారు. ఎన్నో నిర్బంధాలను తట్టుకుని నిలబడ్డారని తెలిపారు. అతివాద, మితవాద ధోరణులను ఎదిరించి సిపిఎం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. మునగాల జమీందారీ వ్యతిరేక పోరాటంలోనూ, భూ పోరాటాలు, ప్రజాపోరాటాలు, కూలిపోరాటాలు, రైతాంగ ఉద్యమాలకు కాంతారెడ్డి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. ఆయన మృతి సిపిఎం, ప్రజాసంఘాలకు తీరనిలోటన్నారు. కాంతారెడ్డి కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సిపిఎం కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కాంతారెడ్డికి విప్లవ జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టియాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, దేవరం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంతారెడ్డి మృతి పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది.

కాంతారెడ్డి మృతి పట్ల సిపిఎం సంతాపం

అమరావతి బ్యూరో : తెలంగాణ రైతాంగ పోరాట యోధులు రైతు రంగ నాయకుడు ఉప్పల కాంతారెడ్డి మరణం పట్ల సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంతారెడ్డి మృదు స్వభావని, వయసుతో నిమిత్తం లేకుండా అందరితోనూ కలిసిపోయే వ్యక్తని తెలిపారు. తాను రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కాలంలో ఆయనతో కలిసి పని చేసినట్లు పేర్కొన్నారు. సమస్యలపై మంచి అవగాహన ఉన్న వ్యక్తని, ఉమ్మడి నల్గొండ జిల్లా రైతు సంఘంలో చాలా కాలంపాటు పని చేశారని వివరించారు. ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి, రైతు ఉద్యమానికి తీరని లోటని తెలిపారు.

మంత్రి అంబటిని అడ్డుకునేందుకు 'జనసేన' యత్నం

- పోలీసులు ముందస్తు అరెస్టులు
- అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై కార్యకర్తల బైఠాయింపు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా దాచేపల్లి పర్యటనకు వచ్చిన మంత్రి అంబటి రాంబాబును అడ్డుకునేందుకు జనసేన పార్టీ కార్యకర్తలు సోమవారం విఫలయత్నం చేశారు. మంత్రి పర్యటన ఆద్యంతం ఉద్రిక్తతల మధ్య సాగింది. పవన్ కల్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జనసేన పార్టీ కార్యకర్తలు మంత్రి అంబటిని అడ్డుకుంటారని భావించి పోలీసులు ముందస్తుగా ఆ పార్టీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. పార్టీ కార్యాలయంలో సమావేశమైన దాదాపు 25 మంది జనసేన కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీన్ని నిరసిస్తూ మరికొంత జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు వీరిని కూడా స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి అంబటి పర్యటన పూర్తయింది. మంత్రి అంబటి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పూర్తి చేసుకుని మీడియాతో మాట్లాడుతూ తాను గురజాల నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వస్తే జనసైనికులు అడ్డుకోవాలని చూడడం ప్రజాస్వామ్యమా? ఇందుకు పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని అన్నారు.

దేవాదాయశాఖ సలహాదారునిగా శ్రీకాంత్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ సలహాదారునిగా అనంతపురానికి చెందిన జ్వాలాపురం శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో ఎండోమెంట్ కమిషనరు హరిజవహర్‌లాల్‌ను కలిసి ఆయన నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడుతూ దేవాదాయశాఖ ప్రతిష్ట పెరిగే విధంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పజెప్పిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సెల్ఫీల వంతెన వద్దు

- బతుకుదెరువు బ్యారేజీ కట్టండి
- కెఆర్‌ఎంబికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన నిర్మిస్తే సెల్ఫీలకు మాత్రమే పనికొస్తుందనీ, బ్రిడ్జి కమ్ బ్యారేజ్ నిర్మిస్తే రాయలసీమ, పాలమూరు ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు మరోసారి అన్యాయం చేయొద్దని కోరారు. తీగల వంతెన ప్రతిపాదన విరమించుకుని బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మించాలని కెఆర్‌ఎంబి చైర్మన్ సింగ్‌ను కోరారు. బైరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం హైదరాబాద్ జలసౌధలో సింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. కృష్ణా బోర్డు కార్యాలయం విశాఖలో కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం బైరెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిపై వంతెన నిర్మించాలనే డిమాండ్‌తో ఈనెల 28న చలో సిద్ధేశ్వరం కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ప్రకటించారు. కృష్ణానదిపై సోమశిల వద్ద నిర్మించతలపెట్టిన బ్రిడ్జి కమ్ బ్యారేజీ కర్నూలు జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు వరప్రసాదాయిని అని చెప్పారు. 70 టిఎంసిల వరద జలాలను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. జల విద్యుత్ ఉత్పత్తికి కూడా అవకాశం ఉందని తెలిపారు.

వికలాంగులకు రైల్వే రాయితీ ఐడికార్డులు

- పాస్‌ల కోసం రైల్వేస్టేషన్‌కు రానక్కర్లేదు
- ఆన్‌లైన్ ద్వారా కార్డులు మంజూరు : దక్షిణ మధ్యరైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వికలాంగులు రైల్వేలో రాయితీతో ప్రయాణించేందుకు వీలుగా దక్షిణ మధ్య రైల్వే దివ్యాంగ్‌జన్ రైల్వేరాయితీ పేరుతో ఐడి కార్డు సిస్టిమ్‌ను ప్రవేశపెట్టింది.ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విజయవాడ రైల్వే డివిజన్‌లోని వాణిజ్య విభాగం, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ అంతటారాయితీ పొందుతున్న వికాలాంగుల కోసం డిసెంబరు 22న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు అరుణ్‌కుమార్‌జైన్ ట్రయల్ వెర్షన్‌ను ప్రారంభించారు. రాయితీ కార్డు కోసం ఐడి కార్డులను పొందేందుకు ఐడి కార్డుల కోసం ఆన్‌లైన్ ద్వారా నేరుగా రైల్వే అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. వెబ్ ఆధారిత అప్లికేషన్ సేవ దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ https//scr.indian-railways.gov.in) విజయవాడ డివిజన్‌లోని వాణిజ్య విభాగం అధికారిక పేజీలో అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. వికలాంగులు దివ్యాంగ్‌జన్ దరకాస్తుదారులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని, అప్లికేషన్‌ను సమర్పించే విధానాన్ని వినియోగదారుల సౌలభ్యం కోసం యూట్యాబ్ లింక్ అందించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. పరిశీలన అనంతరం కార్డుపై కాంపిటెంట్ అథారిటీ డిజిటల్ సంతకం చేస్తుందని, సిస్టిమ్ ద్వారా ఆటోమేటిక్‌గా సందేశం పంపడంతో పాటు కార్డు స్టేటస్‌కూడా పంపడంజరుగుతుందన్నారు.దరకాస్తుదారులు ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ఒరిజినల్ రైల్వే కన్షెషన్ సర్టిఫికెట్‌ను సరెండర్ చేయడం కోసం సీనియర్ డిసిఎంకార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.విజయవాడ డివిజన్‌లోని వికలాంగులందరూ ఈ రాయితీ పాస్‌ను వినియోగించుకోవాలని విజయవాడ రైల్వే డిఆర్‌ఎం శివేంద్రమోహన్ విజ్ఞప్తి చేశారు.

విశాఖ 'ఉక్కు' ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించే చర్యలను నిలిపివేసి, పరిశ్రమ ప్రభుత్వ రంగంలో కొనసాగేలా చూడాలని సామాజికవేత్త, జై ఆంధ్ర సంఘం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ మహదేవ్ డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 697వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ కోక్ ఓవెన్ డిపార్టుమెంట్ ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి గుజరాత్‌కు వెళ్తున్న గ్యాస్‌లైన్‌ను అడ్డుకొని చూపితే కేంద్రం తప్పక దిగివస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వానికి విశాఖ ఉక్కు సెగ తగిలేలా ఈ నెల 30న తలపెట్టిన ఉక్కు ప్రజా గర్జన సభ జరగాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, కో కన్వీనర్ జె అయోధ్యరామ్, నాయకులు ఎన్ రామచంద్రరావు, జె రామకృష్ణ, యు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఐసిఎస్- యుఎస్ ఫోటోగ్రఫీ 'ఐకాన్'గా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీకి ప్రసిద్ధమైన అమెరికన్ సంస్థ, ఐసిఎస్ ఇమేజ్ కొలీగ్ సొసైటీ, విజయవాడకు చెందిన ఫోటో జర్నలిస్టు తమ్మా శ్రీనివాసరెడ్డిని ఐసిఎస్ "ఐకాన్"గా గుర్తించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ అవార్డుకు 8మంది ఎంపిక కాగా అందులో ఒకరిగా శ్రీనివాసరెడ్డికి ఐసిఎస్ -యుఎస్ పురస్కారం లభించింది. ఈ మేరకు శ్రీనివాసరెడ్డిని సంస్థ చైర్మన్ టోనీలీకిమ్ మెయిల్ ద్వారా అభినందనలు తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో జరిగే అంతర్జాతీయ సమావేశంలో అమెరికాలో ఈ అత్యున్నత అవార్డును ప్రధానం చేయనున్నారు. ఫ్రాన్స్, స్వీడన్, స్విట్జర్లాండ్, యూరప్, రొమేనియా, అమెరికా దేశాల నుంచి ఒక్కొక్కరు, మన దేశం నుంచి పశ్చిమ బెంగాల్‌కు చెందిన మధు సర్కార్‌తో పాటు మన రాష్ట్రానికి చెందిన తమ్మా శ్రీనివాసరెడ్డిలకు ఈ గౌరవం లభించింది. 1996లో ఐసిఎస్ సంస్థలో సామాన్య మెంబరుగా ప్రారంభమైన శ్రీనివాసరెడ్డి ప్రయాణం గత దశాబ్ద కాలంగా ఆ సంస్థ అందించే గౌరవ పురస్కారాలు పొందేందుకు దాదాపుగా 590మందిని శ్రీనివాసరెడ్డి ప్రోత్సహించారు.గతేడాది ప్రపంచంలోనే అత్యున్నతమైన బ్రిటీష్ రాయల్ ఫోటోగ్రఫిక్ సొసైటీ నుంచి ఫెలోషిప్ అనే హానర్‌ను శ్రీనివాసరెడ్డి సాధించారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అత్యున్నత అవార్డుకు ఎంపిక చేసినందుకు తాను రుణపడి ఉంటానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

బిజెపి పాలనలో కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ

ప్రజాశక్తి - హిందూపురం (సత్యసాయి జిల్లా)

కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని ఎపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. ఈ నెల 26 నుంచి రెండు నెలల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మతాన్ని అడ్డుపెట్టుకుని బిజెపి పాలన సాగిస్తోందని విమర్శించారు. దేశంలో మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలను రాజేస్తోందని తెలిపారు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి అనాలోచిత నిర్ణయాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు మంజూరు చేస్తామని2014 ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని తెలిపారు. బిజెపిని ప్రశ్నించాల్సిన అధికార, ప్రతిపక్ష, జనసేన పార్టీలు నరేంద్రమోడీ ఎదుట మోకరిల్లాయని విమర్శించారు. ఈ మూడు పార్టీలూ బిజెపి గొడుగు కిందనే ఉన్నాయన్నారు. ఇలాంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలోఎపి కాంగ్రెస్ కార్యనిర్వాహణ అధ్యక్షులు జంగా గౌతమ్, నాయకులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు అనుమతివ్వాలి

- డిజిపికి వర్ల రామయ్య లేఖ

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో ఈ నెల 27 నుంచి చేపట్టబోయే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ డిజిపికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమవారం లేఖ రాశారు. పాదయాత్రకు అనుమతితోపాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈ లేఖలో కోరారు. లోకేష్‌ను టార్గెట్ చేస్తూ ఇటీవల సైతం కొంతమంది సంఘ విద్రోహ శక్తులు బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రాజకీయ వ్యతిరేకులు, ఫ్యాక్షనిస్టుల నుంచి లోకేష్ ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్రకు, రాత్రి బసకు కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకూ ఆదేశాలు ఇవ్వాలని ఈ లేఖలో కోరారు. కుప్పం, పుంగనూరు, మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో అక్రమంగా అదుపులోకి తీసుకున్న తమ పార్టీ కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

మొదటి పేజీ తరువాయి

కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ దేశ ఆర్థికవ్యవస్థ మోడీ నాయకత్వంలో ఐదవ స్థానంనుండి మూడోస్థానంలోకి పోయిందని మాట్లాడేవారు దేశ సంపద ఎవరిగుప్పెట్లోకి పోయిందో చెప్పాలని అన్నారు. పెరిగిన జిడిపిలో సామాన్యుల వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశసంపద అంతా 10శాతంగా వున్న పెట్టుబడిదారులు, భూస్వాములకు కట్టబెడుతున్నారని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను హరించి కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆపిల్ రైతుల సంఘటితంతోనే అక్కడ బిజెపి ఓడిపోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితం కావాలని కోరారు. సిఐటియు జాతీయ సహాయ కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ దేశంలో ఉద్యోగులు, కార్మికులపై దాడిని కార్పొరేట్లు ముమ్మరం చేశారని అన్నారు. యథేచ్ఛగా మానవ వనరులతోపాటు ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారని విమర్శించారు. పోరాటాలతోనే కేంద్రప్రభుత్వానికి ముకుతాడు వేయాలని కోరారు. ఏప్రిల్ 5న చలోఢిల్లీ పిలుపును జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తీర్మానం పెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బరావమ్మ, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివనాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఎపి పేపరు మిల్లు వద్ద ఉద్రిక్తత

- 'పరంపర'లో అక్రమాలపై కార్మికుల ఆందోళన
- అరెస్టులకు పాల్పడిన పోలీసులు
- కార్మికుల పోరాటానికి ఎమ్మెల్యే, సిఐటియు, వైసిపి మద్దతు
- రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగుతున్న ఆందోళన

నాయకులతో పోలీసుల వాగ్వాదం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గత అగ్రిమెంట్‌ను అమలు చేయకపోగా పరంపరం పేరుతో జరిగిన అక్రమాలపై రాజమండ్రిలోని ఎపి పేపర్ మిల్లు కార్మికులు కన్నెర్ర చేశారు. యాజమాన్యం తీరుకు నిరసిస్తూ మిల్లు గేటు ఎదుట సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఒక దశలో పేపరు మిల్లుకు నీటిని సరఫరాను అడ్డుకోవడంతో మిల్లు యాజమాన్యం సుమారు అరగంట పాటు తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేసింది. పోలీసులు అరెస్టుకు పాల్పడ్డారు. అక్రమార్కులకు యాజమాన్యం వత్తాసు పలకడం, పోలీసుల తీరుతో పేపరు మిల్లు వద్ద ఉద్రిక్తత నెలకొంది. కార్మికుల ఆందోళనకు ఎమ్మెల్యే జక్కంపూడి, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. పరంపర స్కీము పేరుతో ఇండస్ట్రియల్ రిలేషన్స్ ఎపి పేపరు మిల్లు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జయకృష్ణ, కార్మిక సంఘం నేత ప్రవీణ్‌చౌదరి వందలాది పోస్టులు విక్రయించారని కార్మిక సంఘాలు ఇప్పటికే దశల వారీ ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. అక్రమార్కులతో కుమ్మక్కైన యాజమాన్యం అనుభవంలేని సుమారు 68 మందికి సోమవారం అపాయింట్‌మెంట్లు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులు మిల్లు ఎదుట బైఠాయించారు. యాజమాన్యం స్పందించకపోవడంతో కొద్దిమంది నాయకులు ఎపి పేపరు మిల్లుకు సరఫరా చేసే పంప్‌హౌస్ వద్ద బైటాయించి నీటి సరఫరాను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో సుమారు అరగంటపాటు ఉత్పత్తిని పేపర్ మిల్లు యాజమాన్యం నిలిపివేసింది. జిల్లాలోని సుమారు 200 మంది పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వైసిపి నాయకులు శివరామసుబ్రహ్మణ్యంతోపాటు పలువురు కార్మికులను అరెస్టు చేసి నగరంలోని త్రీ టౌన్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఆ తర్వాత ఉత్పత్తిని యాజమాన్యం మళ్లీ ప్రారంభించింది. కార్మికులకు మద్దతుగా పేపరు మిల్లు గేటు వద్ద ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ బైఠాయించారు. కార్మిక శాఖ కమిషనర్ తక్షణమే ఇక్కడకు వచ్చి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ పేపరు మిల్లు పరిరక్షణకు అనుగుణంగా పోరాటం సాగిస్తామన్నారు. కార్మిక చట్టాలను గౌరవించకుండా జరుగుతున్న అక్రమ వ్యవహారాలను కలెక్టర్, కార్మిక శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి ప్రయోజనమూ లేకపోవడంతో యాజమాన్యాన్ని నిలదీయడానికి వచ్చామన్నారు. యాజమాన్యం మొండివైఖరిని వీడకపోతే మిల్లులను తెరవనీయబోమని హెచ్చరించారు. అరుణ్ మాట్లాడుతూ అక్రమ అపాయింట్‌మెంట్లను తక్షణమే రద్దు చేయాలని, అర్హులైన సీనియర్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి పొద్దుపోయే వరకూ కార్మికుల ఆందోళన కొనసాగుతోంది.

'ప్రత్యేక హోదా'పై నాయకుల్లో కొరవడిన చిత్తశుద్ధి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎపికి ప్రత్యేక హోదా సాధించడం పట్ల నాయకుల్లో చిత్తశుద్ధి లేదని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ అన్నారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. .దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనూ, అవసరమైనప్పుడు రాజకీయ పార్టీలు ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నాయని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం ఏర్పడిన తర్వాత ప్రత్యేక హోదా ఇవ్వడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి ఆర్.మణినాయుడు, రాష్ట్ర కన్వీనర్ కెవివిబి.ప్రసాద్, జిల్లా కన్వీనర్ ఎస్.నాగూర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ సీతల్ మదన్, ఎన్‌వి.భాస్కర్, పివి.రామారావు పాల్గొన్నారు.

'బాబు, పవన్ భేటీతో జగన్‌కు బిపి'

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీతో తాడేపల్లిలో సిఎం జగన్‌కి బిపి పెరిగిందని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందు ముందు బాహుబలులు చాలా మంది చంద్రబాబును కలుస్తారని, అప్పుడు జగన్‌కు హార్ట్ అటాక్ వస్తుందని తెలిపారు. దర్శకుడు రాం గోపాల్ వర్మ మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో మంత్రులు హద్దులు మీరి మాట్లాడుతున్నారని, వారంతా పద్ధతి మార్చుకోవాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, లొడగల కృష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ
టెండరు నోటిఫికేషన్

నెం.ఎహెచ్ఎఫ్02-ఎస్‌టిఎమ్‌టిఓఎస్‌టిఎస్ఓ/8/2022-పి అండ్ ఇ ఎస్ఇసి-డిఎహెచ్, తేది: 07.01.2023
పని వివరములు: పశు సంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు, గణతంత్ర దినోత్సవం-2023 సంర్భముగా శకటము తయారు చేసి ప్రదర్శించుటకు ఏజెన్సీ ఎంపిక కొరకు టెండర్ కోరడమైనది. టెండర్ డాక్యుమెంట్ ఆన్‌లైన్‌లో తెరుచు తేది: 10.01.2023, సా.4గం. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9963994094.
సం/- సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ.
DIPRNo.7413/CL/ADVT/1/1/2021-22

ANNAPURNA BROADCASTING PRIVATE LIMITED
Regd. Office: D.NO.40-26/1-1, MOHIUDDIN ESTATE, BRINDAVAN COLONY VENKATESWARAPURAM, OPP. "A" CONVENTION, LABBIPET VIJAYAWADAAP 520010 IN. CIN:U93090AP2017PTC105291I E-mail:srinivasaankem21@gmail.com

మూలధనం తగ్గింపు కోసం ఎన్‌సిఎల్‌టి అమరావతి బెంచ్ సమక్షంలో దాఖలు చేసిన పిటిషన్‌కు సంబంధించిన నోటీసు
కంపెనీ పిటిషన్ నెం. 10 శీట 2022
అమరావతి బ్రాడ్‌కాస్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ..... పిటిషనర్

రు.10/- రూపాయల ముఖ విలువ కలిగి 82,10,000 పూర్తి పెయిడప్ షేర్లుగా విభజింపబడిన కంపెనీ ఈక్విటీ షేర్ క్యాపిటల్ రు.8,21,00,000/- ను రు.10/- ముఖవిలువ కలిగిన 8,21,000 పూర్తి పెయిడప్ షేర్లుగా విభజించిన రు.82,10,000/- మొత్తమునకు తగ్గించుటకు సంబంధించి కంపెనీ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ హైదరాబాద్ బెంచ్ ముందు ది.06 జనవరి 2023న పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.
ఈ నోటీసు ప్రచురణ తేదీ నాటికి కంపెనీకి ఎటువంటి సెక్యూర్డ్ క్రెడిటార్స్ లేరు.
ఈ పిటిషన్‌పై ఎవరికైనా అభ్యంతరం వుంటే దానిని ధృవీకరించే పత్రాలతో పాటు తనకు సంబంధించిన పేరు, చిరునామా, మరియు అధీకృత ప్రతినిధి ఎవరైనా వుంటే వారి పేరు, చిరునామా వంటి వివరాలను దిగువ సంతకం దారుకు డోర్ నెం.40-26/1-1, మొహియుద్దీన్ ఎస్టేట్, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, 'ఎ' కన్వెన్షన్ హాల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ ఎపి 520010 చిరునామాకు లేదా srinivasaankem21@gmail.com చిరునామాకు ఇ-మెయిల్ ద్వారా ఈ నోటీసు ప్రచురితమైన మూడు నెలలోగా పంపగలరు.
పైన పేర్కొన్న వ్యవధిలోపు ఎటువంటి అభ్యంతరమూ అందకపోతే క్రెడిటార్స్ జాబితాలోని ఎంట్రీలతోపాటు మూలధనం తగ్గింపునకు కోసం దాఖలు చేసిన పై పిటిషన్‌కు సంబంధించిన అన్ని వ్యవహారములు సరైనవేనని పరిగణింపబడతాయి.

For ANNAPURNA BROADCASTING PRIVATE LIMITED
సం/-లక్ష్మీ శ్రీనివాస్ అంకెం
మేనేజింగ్‌డైరెక్టర్
తేదీ: 09-01-2023
స్థలం: విజయవాడ
07783663

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY
ప్రకటన
కొత్తఢిల్లీ, 19 డిసెంబర్, 2022

S.O. 5927 (E) - జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) సెక్షన్ 3ఎ యొక్క సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో EPC మోడ్‌ద్వారా జాతీయ రహదారి-16 యొక్క నిర్మాణము (విస్తరణ/చదునైన రెండు దారులు/ నాలుగు దారులు మొదలగునవి) నిర్వహణ, యాజమాన్యం, కార్యకలాపాల నిమిత్తం డిజైన్ కి.మీ.0.300 (ప్రస్తుతం ఉన్న కి.మీ.1098.680 (జ్యోతి మహల్ జంక్షన్ ముందు)) నుండి డిజైన్ (కి.మీ. 2.770 ప్రస్తుతం ఉన్న కి.మీ. 1096.210 (రమేశ్ హాస్పిటల్ జంక్షన్ దాటి)) 3 లేన్ వెస్టర్న్ సైడ్ ఫ్లైఓవర్ నిర్మాణం యొక్క ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ భూభాగంలో NH -16 విశాలతలో ఎన్.టి.ఆర్. జిల్లాలో దిగువ షెడ్యూలులో సంక్షిప్తముగా వివరించిన భూమిని ప్రజోపయోగ నిమిత్తము భూసేకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వము భావిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడమైనది.
ఈ భూమికి సంబంధించిన ఆసక్తి గల వ్యక్తికి భూమి, పై విధముగా ఉపయోగించుటకు ఏదైనా అభ్యంతరాలున్నట్లయితే సదరు సెక్షన్ 3సి యొక్క సబ్ సెక్షన్ (1) ప్రకారము ఈ నోటిఫికేషన్ అధికారిక గెజిట్ ప్రకటించిన తేది నుండి 21 రోజులలోగా తమ అభ్యంతరాలను తెలుపవలెను.
అట్టి అభ్యంతరాలను కాంపిటెంట్ అథారిటీ మరియు సబ్ కలెక్టర్, విజయవాడ, అం.ప్ర. వారికి లిఖిత పూర్వకముగా తగు ఆధారములతో సమర్పించవలెను. సదరు ఆధారములు సమర్పించిన మీదట కాంపిటెంట్ అథారిటీ వారు సదరు అభ్యంతరములు తెలిపిన వారికి, స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారాగాని సదరు అభ్యంతరములు తెలియపరచుటకు అవకాశము కలిగించి, అవసరమని భావించినచో తదుపరి విచారణ చేసి సదరు అభ్యంతరాలను ఆమోదింపచుటకు, లేదా నిరాకరించుటకు గాని తెలియజేస్తూ కాంపిటెంట్ అధికారి వారు ఉత్తర్వులు జారీ చేయుదురు.
సదరు చట్టంలోని 3సి, సబ్ సెక్షన్ (2) అనుసరించి కాంపిటెంట్ అథారిటీ వారిచే జారీ చేయుబడిన ఉత్తర్వులు తుది అగును.
ఆసక్తి గలవారు ఈ నోటిఫికేషన్‌లో పొందు పరచిన భూములు ప్లానులు మరియు తత్సంబంధిత వివరములు సదరు కాంపిటెంట్ అథారిటీ వారి కార్యాలయం వద్ద తనిఖీ చేసుకొనుటకు లభ్యమగును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.టి.ఆర్. జిల్లా జాతీయ రహదారి-16 పై కి.మీ. 1098.680 నుండి కి.మీ. 1096.210 భూసేకరణ నిమిత్తం ప్రతిపాదించబడిన భూముల యొక్క సంక్షిప్త వివరణ, కట్టడములు గలవి మరియు కట్టడములు లేనివి.

రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్ — జిల్లా: ఎన్.టి.ఆర్

వ. సం.	సర్వే/ ప్లాట్ నెంబర్	భూమి వివరం	భూమి వర్గీకరణ	విస్తీర్ణ (స్థానిక యూనిట్‌లో)	విస్తీర్ణ (హెక్టారులో)
తాలుకా: విజయవాడ ఈస్ట్					
గ్రామం: గుణదల					
1	448/1ఎ	ప్రైవేట్	పుంజ	202.0000000 (చ.మీ)	0.0202000
2	448/2ఎ	ప్రైవేట్	పుంజ	50.0000000 (చ.మీ)	0.0050000
3	451/1	ప్రైవేట్	పుంజ	185.0000000 (చ.మీ)	0.0185000
4	452/1ఎ12	ప్రైవేట్	పుంజ	100.0000000 (చ.మీ)	0.0100000
5	453/1ఎ	ప్రైవేట్	పుంజ	162.0000000 (చ.మీ)	0.0162000
6	453/2ఎ1	ప్రైవేట్	పుంజ	150.0000000 (చ.మీ)	0.0150000
7	453/2ఎ2	ప్రైవేట్	పుంజ	50.0000000 (చ.మీ)	0.0050000
8	454/4ఎ	ప్రైవేట్	పుంజ	130.0000000 (చ.మీ)	0.0130000
9	455/2ఎ	ప్రైవేట్	పుంజ	60.0000000 (చ.మీ)	0.0060000
గ్రామం: విజయవాడ టౌన్ (వి.ఎమ్.సి)					
1	ఎన్.టి.ఎస్ నెం.135/1	ప్రైవేట్	పుంజ	154.0000000 (చ.మీ)	0.0154000
2	ఎన్.టి.ఎస్ నెం.136/1	ప్రైవేట్	పుంజ	190.0000000 (చ.మీ)	0.0190000
3	ఎన్.టి.ఎస్ నెం.137/1	ప్రైవేట్	పుంజ	190.0000000 (చ.మీ)	0.0190000
4	ఎన్.టి.ఎస్ నెం.143/1	ప్రైవేట్	పుంజ	250.0000000 (చ.మీ)	0.0250000
5	ఎన్.టి.ఎస్ నెం.145/2ఎ	ప్రైవేట్	పుంజ	265.0000000 (చ.మీ)	0.0265000
	మొత్తం			2,138.0000	0.2138

[F.No. NHAI/NH16/WBCFO/LA/3A]
రాజేష్ గుప్తా, డైరెక్టర్
రోడ్లను మాత్రమే కాదు, జాతిని నిర్మిస్తుంది

ఫలించిన పోరాటం

- విధుల్లోకి చేరాలని మాతృ భాషా వాలంటీర్లకు ఉత్తర్వులు
- రెండేళ్ల సుదీర్ఘ పోరాటానికి తలొగ్గిన ప్రభుత్వం
- ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవం
- కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి : అప్పలనర్స

ప్రజాశక్తి-పాడేరు: పాడేరు ఏజెన్సీలోని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న మాతృభాష వాలంటీర్ల సుదీర్ఘ పోరాటం ఫలించింది. ఐటీడీఏ అలక్ష్యం మూలంగా రెండేళ్లుగా భాషా వలంటీర్లు విధులకు దూరంగా ఉన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో పలుసార్లు ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భాషా వాలంటీర్లు తమను కొనసాగించాలని కోరుతూ ఆందోళనలు కొనసా గించారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవతో భాషా వాలంటీర్లు విధుల్లోకి చేరేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ఆదివాసి మాతృభాష విద్య వాలంటీర్లు విధుల్లోకి చేరాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన మౌలిక ఆదేశాల మేరకు గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏపీ గిరిజన సంఘం నేతలతో కలిసి భాష వలంటీర్లు మిఠాయిలు పంచుకొని విజయోత్సవం జరుపుకున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి: గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనర్స

ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనరస మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో ఆదివాసి మాతృభాష విద్యా వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని, గత రెండు సమస్యల నుండి నిర్వహించిన సుదీర్ఘ పోరాట ఫలితంగా విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. రెండేళ్లుగా భాష వాలంటీర్లను కొనసాగించక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 39 వేల మంది ఆదివాసి చిన్నారులకు మాతృభాష విద్యా బోధన అందని ద్రాక్షగా మారిందని, 1200 మంది మాతృభాషా విద్యా వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరిని 2019లో విధుల నుండి తొలగించారని, నిధులు లేవంటూ విధుల్లోకి తీసుకోకుండా గత రెండు సంవత్సరాల నుండి ఆదివాసి మాతృభాష వాలంటీర్లను నానా ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ ముట్టడి, 24 గంటల దీక్షలు, రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కూడా నిర్వహించిన ఫలితంగా ఎట్టకేలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివాసి మాతృభాషా విద్యా వాలటీర్లను విధుల్లోకి తీసుకున్నారని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఆదేశాలను అనుసరించి మాతృభాష విద్యా వాలంటీర్లు విధుల్లోకి చేరాలని, విద్యాశాఖ కార్యాలయం నుండి మౌలిక ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. జనవరి నెల జీతాలు చెల్లిస్తామని, భవిష్యత్తులో పాడేరు ఐటిడిఏకి కేటాయించిన కోటి 89 లక్షలతో జీతాలు ఇస్తామని జిల్లా కలెక్టర్ ఆదివాసి మాతృభాష వాలంటీర్లకు తెలియజేశారన్నారు. ఉన్నత విద్యావంతులైన ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్లు మారుమూల ప్రాంతాల్లో కూడా ఆదివాసి చిన్నారులకు విద్య అందించే సమర్థవంతమైన బాధ్యతను నిర్వహిస్తున్నారని, వారికి కనీస వేతనం ప్రభుత్వ నిబంధన ప్రకారం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారులు ఉండగా సలహాదారుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వృధా ఖర్చు పెడుతుందని, భాషా వాలంటీర్లకు నిధులు లేవని చెప్పడం సరికాదన్నారు.

కలెక్టర్‌కు ధన్యవాదాలు

ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్ల రెన్యూవల్ కోసం విశేషమైన కృషి చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు, భాష వలంటీర్ల ఉద్యమానికి సహకరించిన గిరిజన సంఘం, ప్రజా సంఘాల నేతలకు ప్రత్యేకమైన ధన్యవాదాలను భాషా వాలంటీర్ల సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పి.శ్రీను, కే.సర్బనాయుడు, డివిజన్ నాయకులు చిట్టిబాబు, రాంబాబు, శ్రీను తెలిపారు.

విశాఖ ఏజెన్సీలో ఒక డిగ్రీ నమోదు

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉమ్మడి విశాఖ జిల్లాలో చలి తీవ్రత గడచిన నాలుగు రోజులుగా కొనసాగుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. జనం చలితో గజగజలాడుతున్నారు. రోజు కూలీలు, దూర ప్రాంతాలకు పనులపై వెళ్లేవారు పెరుగుతున్న చలి దెబ్బకు గురౌతున్నారు. ఇళ్లల్లో పనిచేసుకునే వారికి ఈ చలి తీవ్ర ఆటంకంగా మారింది. నగరంలో పనులు మానుకునేవారు, చలితో బాధపడే వారు పలుచోట్ల దర్శనమిస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలైనా సరే సూర్యుడు కనిపించకపోవడం, మంచు తెరలతో ఆకాశం కప్పబడి ఉండడంతో జీవన శైలిలో జనం మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. డిసెంబరులో పెద్దగా చలి ప్రభావం కనిపించలేదు. జనవరి మొదలైన నాలుగు రోజుల తర్వాత చలి పంజా విసరడం ప్రారంభించింది. ఇంకా పెరిగే అవకాశాలే ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తాజాగా చెబుతున్నారు. సోమవారం విశాఖ నగరంలో 18.7 డిగ్రీలు నమోదైంది. ఈ రోజు సాధారణ ఉష్ణోగ్రత 20.7 ఉండాలి. కేవలం 2 డిగ్రీలే తగ్గినా చలి మోతాదుతో జనం విలవిలలాడారు. పొగమంచు నగరంలో పలుచోట్ల దట్టంగా కురుస్తోంది. సాగర తీర ప్రాంతాలన్నీ ఉదయం 8 గంటల వరకూ మంచుతో కప్పబడి ఉంటున్నాయి. మాధవదార, వన్ టౌన్ ఏరియాలోనూ ఇదే పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. పోర్టు ఏరియా ప్రాంతాల్లో ఒకవైపు పొగమంచు.. మరోవైపు కాలుష్యం, దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర శ్వాస సమస్యలతో సతమతమవుతున్నారు. గతేడాది డిసెంబరు వరకూ చలికాలం వాతావరణం ఎక్కడా అనిపించలేదు. కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే చిన్నగా చలిగాలులు వీచాయి. ప్రస్తుతం చల్ల చల్లగా వీధులు, ప్రాంతాలూ మారిపోయాయనే చెప్పొచ్చు. పాడేరు ఏజెన్సీలో కొద్ది రోజులుగా అత్యల్పంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరీ అత్యల్పంగా సోమవారం జి.మాడుగులలో 1.9 డిగ్రీలు నమోదైంది. చింతపల్లిలో ఈ నెల 8న 1.5 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, 9న సోమవారం 2.0 డిగ్రీలు నమోదైంది. హుకుంపేటలో 2.3, జికె.వీధిలో 2.6, డుంబ్రిగుడలో 3.2, అరకు లోయలో 3.2, పాడేరులో 3.6 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance
నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
శాఖా కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వార ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణహ్రీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	పల్లపోతు గౌరీశంకర్ (రుణగ్రహీత) LHGTR00001420826.	బడెపురం రోడ్డు, తాడికొండ గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు డో.నం.361-1 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522236. హద్దులు: ఉత్తరం: కలువకొలను నారాయణమ్మ, దక్షిణం: కలువకొలను నారాయణమ్మ రావు, తూర్పు: పంచాయతీ బజార్, పడమర: ఓసిరి సాంబయ్య ఆస్తి స్వాధీనతా తేది: 07-జనవరి-2023.	08-09-2022 Rs. 46,08,035/-	గుంటూరు-బి
2.	రవి కుమార్ ఓరుగంటి (రుణగ్రహీత), శ్రీలక్ష్మి ఓరుగంటి (సహ రుణగ్రహీత), LHVJW00001291504.	ప్లాట్ నం.95, రోడ్డు నం.2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, బిజెజెఆర్ విగ్రహం వద్ద, గుడివాడ-పామర్రు రోడ్డు వద్ద, కొమరవోలు గ్రామం పామర్రు మండలం ఆంధ్రప్రదేశ్ 521322. హద్దులు: ఉత్తరం: ఓపెన్ ప్లాట్ నం.94, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నం.96, తూర్పు: ఇతరుల యొక్క స్థలం, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. స్వాధీనత తేది: 07-జనవరి-2023	28-09-2022 Rs. 23,35,110/-	విజయవాడ-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది: 10 జనవరి, 2023
ప్రదేశం: గుంటూరు, గుడివాడ.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance
నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణహ్రీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	విజయ్ కుమార్ కె.ఆర్.వి.ఎల్. గజవల్లి (రుణగ్రహీత), గజవల్లి ఎస్.వి.ఎస్.ఆర్.అజయ్‌కుమార్ (సహ-రుణగ్రహీత), మహాలక్ష్మి గజవల్లి (సహ-రుణగ్రహీత) , NHVJW00000738981.	డో.నెం. 27-19-8, వార్డు నం.9, బ్లాక్ నం.10, మూల్యాంకనం నం.181371, దుర్గయ్య వీధి గవర్నర్‌పేట విజయవాడ-520002 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520002. హద్దులు: ఉత్తరం: 10 అడుగుల వెడల్పు వే సైట్-51 అడుగులు., దక్షిణం: ఇతరుల ఆస్తి, తూర్పు: 10 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి మరియు గోడ, పడమర: విక్రేత యొక్క సోదరునికి అమ్మడానికి అంగీకరించిన ఆస్తి. స్వాధీనతా తేది: 06-జనవరి-23.	30-05-2022 Rs. 6,82,40,805/-	విజయవాడ-బి
2.	బందరుపల్లి నారాయణరావు (రుణగ్రహీత), LHVJW00001373387.	8 82, ఫ్లాట్ నం.301 ఎ బ్లాక్, 3వ అంతస్తు ట్రెండ్‌సెట్ టవర్స్ నందిగామ పిన్‌కోడ్ 521175 ఎన్ఎ నందిగామ-521185. హద్దులు: ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. స్వాధీనతా తేది: 07-జనవరి-23.	10-10-2022 Rs. 23,29,575/-	విజయవాడ-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.
తేది : 10 జనవరి, 2023,
ప్రదేశం : విజయవాడ, నందిగామ.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్) ముంబయి 400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖా కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారు/ (రుణఖాతా నెం)/చిరునామా	ఆస్తుల యొక్క అడ్రస్/ సెక్యూర్ ఆస్తులు/ అమలు చేసిన ఆస్తులు	డిమాండ్ నోటీసు పంపిన తేదీ/ నోటీసుతేదీ నాటికి బకాయి మొత్తము	ఎన్‌పిఎ తేది:
1.	వెంకట రాఘవేంద్ర లంకోజి (రుణగ్రహీత), శాంతి లంకోజి (సహ రుణగ్రహీత), ఇంటి నం.-22-5/1 ఖాజీపేట కొలకలూరు గుంటూరు-522307./ LHVJW00001384989	ఎఫ్ఎఫ్2, ఆర్ఎస్ నం.172/2, 172/3, 1వ అంతస్తు సాయి టెన్యూర్: 491 టోవె, విజయవాడ, ఎన్ఎ, విజయవాడ-520007. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి గోడ బి/డబ్ల్యు ఎఫ్ఎఫ్-2 మరియు ఎఫ్ఎఫ్-1, తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	26-12-2022 Rs. 25,08,860/-	03/08/ 2022
2.	షేక్ మహమ్మద్ ఖాసీం (రుణగ్రహీత), షేక్ గౌసియా (సహ రుణగ్రహీత), డో.నం.22 5 31 పెద్ద మసీద్, స్మేనపల్లి, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403. LHGTR00001405507	డో.నం.22 5 31, పెద్ద మసీదు సెంటర్, సత్తెనపల్లి, యాక్సిస్ బ్యాంక్ వద్ద, 188, గుంటూరు, 522403. హద్దులు: ఉత్తరం: షేక్ ఖయూమ్ యొక్క ఆస్తి 106, దక్షిణం: కాంపౌండ్ గోడ 106, తూర్పు: మున్సిపల్ బజార్ 24 7, పడమర: కషిమిల్లి మరియు ఇతరుల యొక్క ఆస్తి 24.5.	26-12-2022 Rs. 16,10,331/-	08/08/ 2022
3.	షేక్ మహమ్మద్ ఖాసీం (రుణగ్రహీత), షేక్ గౌసియా (సహ రుణగ్రహీత), డో.నం.22 5 31 పెద్ద మసీద్, స్మేనపల్లి, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403 . LHGTR00001407246	డో.నం.22 5 31, పెద్ద మసీదు సెంటర్, సత్తెనపల్లి, యాక్సిస్ బ్యాంక్ వద్ద, 188, గుంటూరు, 522403. హద్దులు: ఉత్తరం: షేక్ ఖయూమ్ యొక్క ఆస్తి 106, దక్షిణం: కాంపౌండ్ గోడ 106, తూర్పు: మున్సిపల్ బజార్ 24 7, పడమర: కషిమిల్లి మరియు ఇతరుల యొక్క ఆస్తి 24.5.	26-12-2022 Rs. 72,694/-	08/08/ 2022

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 10 జనవరి, 2023,
ప్రదేశం: గుంటూరు.
అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

పబ్లిక్ నోటీసు

ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్స్, బొమ్మనా హాల్లి, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత/ హామీదారుడు/(లోను ఖాతా నంబర్) & చిరునామా	ఆస్తుల యొక్క అడ్రస్/ సెక్యూర్ ఆస్తులు/అమలు చేసిన ఆస్తులు:	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	వునుదుర్తి వెంకట సత్య సాయి కిరణ్/ దిగుమర్తి శ్రీవిద్య/ఫ్లాట్ నం.402, డో.నం.4 25 60, జయ గ్రాండ్ మధురవాడ ఎస్.నం.256 1 258 7 విశాఖపట్నం-530019- LBGTR00002593242/ LBVPM00002095064	అనుబంధం "ఎ" (సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు) షెడ్యూల్ : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, మధురవాడ గ్రామం యొక్క మొత్తం ఆ సైట్ కొలిచే పరిధిలో 36 చ.గజాలు. లేదా 30.09 చ.మీటర్లు. ఉన్న అవిభక్త మరియు పేర్కొనబడని వాటా మొత్తం నుండి పరిధి 544 చ.గజాలు. లేదా 454.784 చ.మీటర్లు. తో కలిసి "జయ గ్రాండ్" యొక్క 3వ అంతస్తులో సెమీ-ఫినిష్ ఫ్లాట్ నం.402 కొలిచే 1000 చ.అడుగులు. (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ కొలిచే 70 చ.అడుగులు. తో ఉన్న లే అవుట్ బిఎల్‌పి నం.29/93 యొక్క ప్లాట్ నం.1 ఎస్.నంబర్లు. 256/1 మరియు 258/7 ద్వారా కవర్ చేయబడిన మరియు హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: జయ ప్రభా రెసిడెన్సీ, పడమర: పీసా అప్పారావు ద్వారా ఇతరులకు అమ్మబడిన స్థలం, ఉత్తరం: తల్లూరి చైతన్య మరియు తల్లూరి వసుంధర దేవికి చెందిన సైట్. కొలతలు: తూర్పు: 68.00 అడుగులు. లేదా 20.739 మీటర్లు., దక్షిణం: 70.00 అడుగులు. లేదా 21.349 మీటర్లు., పడమర: 68.00 అడుగులు. లేదా 20.739 మీటర్లు., ఉత్తరం: 74.00 అడుగులు. లేదా 22.569 మీటర్లు. 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.402 యొక్క సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.401, దక్షిణం: ఓపెన్ టు స్పేస్ పడమర: ఓపెన్ టు స్పేస్, ఉత్తరం: కామన్ కారిడార్, మెట్లకేస్ మరియు లిఫ్ట్.	08/11/2022 RS. 15,39,374.00/-	11/05/ 2022
2.	బొమ్మిశెట్టి రమ్య/బొమ్మిశెట్టి నారాయణ మూర్తి శశి కిరణ్/శ్రీ కృష్ణ ఎన్‌క్లేవ్ ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ఫ్లాట్ నం.1 గ్రౌండ్ ఫ్లోర్ విజయవాడ రూరల్ గుణదల రిజిస్ట్రార్ తాలూక కృష్ణాజిల్లా ఆర్.ఎస్.నం.75 1 బి 75 1 సి 75 2 సి విజయవాడ-521108/ LBVJW00004882496	అనుబంధం "ఎ" (సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు) వివరణ: స్థిరాస్తి యొక్క వివరణ: తనఖా సృష్టికి సెక్యూర్డ్ గా అందించే ఆస్తి: షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.75/1బి, 75/1సి మరియు 75/2 లో అనిశ్చిత ఉమ్మడి హక్కు పరిధిలో 18 చ.గజాలు. లేదా 15.05 చ.మీటర్లు. మొత్తం నుండి విస్తీర్ణం 145 చ.గజాలు. లేదా 121.238 చ.మీటర్లు. ఉన్న హద్దులు: తూర్పు: తుమ్మల శివరాణి ఇతరులకు అమ్మిన ఆస్తి, దక్షిణం: అడుసుమిల్లి కృష్ణమోహన్‌రావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, పడమర: 8 చ.గజాలు వెడల్పు బజార్, ఉత్తరం: పొక సుశీలమ్మ యొక్క ఆస్తి. షెడ్యూల్-బి: "శ్రీ కృష్ణ ఎన్‌క్లేవ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్‌నం.1 కలిగి ఉన్న ప్లింత్ ఏరియా 616 చ.అడుగులు., కామన్ ఏరియా 66 చ.అడుగులు., కార్ పార్కింగ్ 100 చ.అడుగులు. షెడ్యూల్-ఎలో ఉన్న ఆస్తి హద్దులు: తూర్పు: బాల్కనీ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.2కి మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం: కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్.	03/11/2022 Rs. 20,58,950.00/-	03/06/ 2022

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 10 జనవరి, 2023,
ప్రదేశం: విజయవాడ మరియు గుంటూరు.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

జోషీమఠ్ పాఠం

హిమాలయ సానువుల్లోని ప్రముఖ యాత్రా ప్రదేశం జోషీ మఠ్ కొత్త సంవత్సరంలో కొత్త ఉపద్రవాన్ని మోసుకొచ్చింది. తమ కాలికింది భూమి కంపించి కుంగడం ఉన్నపళంగా భూగర్భంలో నుంచి నీరు పైకి ఉబికి రావడం ఇళ్లు, భవనాల గోడలు నెర్రెలిచ్చడం పట్టణ ప్రజలను భీతిల్లజేస్తున్నాయి. వందల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితి. జోషీమఠ్ విపత్తుపై యావత్ దేశం ఉలిక్కిపడ్డ దరిమిలా ఎట్టకేలకు ప్రధాని కార్యాలయం, ప్రధాని మోడీ, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి స్పందించాల్సి వచ్చింది. సాయం చేస్తామని మోడీ ప్రకటించారు. పిఎంఒ అత్యవసరంగా సమీక్ష చేసింది. సిఎం పుష్కర్‌సింగ్ ధామీ జోషీమఠ్‌ను సందర్శించారు. ఎన్‌ఆర్‌ఎస్‌సి, ఐఐఆర్‌ఎస్, జిఎస్‌ఐలను సమగ్రంగా అధ్యయనం చేయాలని కోరారు. ఐఐటి రూర్కీ, వాడియా సంస్థలు గతంలో చేసిన పరిశోధనల తాలూకు నివేదికలను సమర్పించాలన్నారు. కాగా విపత్తు నివారణ, సహాయ చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ సుప్రీం, ఢిల్లీ హైకోర్టులలో ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలయ్యాయి.

జోషీమఠ్ వైపరీత్యానికి భౌగోళిక పరిస్థితులు ఒక కారణం అయితే కార్పొరేట్ల లాభాపేక్ష మరో ప్రధాన కారణం. పట్టణం పురాతన శిలలపై నిర్మాణమైందని ఎప్పటికైనా ప్రమాదమని కొన్ని దశాబ్దాల కిందటే మిశ్రా కమిటీ హెచ్చరించింది. సమీపంలోని నదీ ప్రవాహాలు భూమి లోపలి పొరల్లో ఒత్తిడి పెంచుతున్నాయని, లోపలి పెద్ద పెద్ద బండరాళ్లు, గ్నిసిక్ శిలలు అధిక ఉష్ణోగ్రత కలిగి ఉంటాయని వెల్లడించారు. ఈ ప్రాంతం భూకంపాల ప్రమాదం ఎక్కువగా ఉండే సీస్మిక్ జోన్-5లో ఉంది. భౌగోళికంగా అంత సున్నితమైన జోషీమఠ్‌లో కొన్నేళ్లుగా అభివృద్ధి పేర జరుగుతున్న ప్రకృతి విధ్వంసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత. పర్యాటక కార్యకలాపాలు పెరగడంతో జోషీమఠ్‌లో విచ్చలవిడిగా భారీ భవనాలు, హోటళ్లు, రోడ్ల విస్తరణ కోసం నిరంతరం భారీ యంత్రాలను ప్రవేశపెట్టారు. దగ్గరలోనే ఎన్‌టిపిసి భారీ జల విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. అందుకోసం భారీ సొరంగం తవ్వుతోంది. నదీ ప్రవాహాలకు అడ్డంగా ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయి. వాటితోనే భూ ప్రకంపనలొస్తున్నాయని స్థానిక ప్రజలు ఎంతగా మొత్తుకున్నా పట్టించుకునే నాథుడే లేడు. పద్ధతీ పాడూ లేని పట్టణీకరణ, డ్రైనేజి వ్యవస్థ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ప్రకృతి విఘాత చర్యలు కార్పొరేట్ల దోపిడీ కోసమే. నిర్మాణాలకు పర్యావరణ అనుమతులివ్వాల్సింది కేంద్రం, కాగా పర్యవేక్షించాల్సింది రాష్ట్రం. రెండు ప్రభుత్వాలూ కార్పొరేట్ల దోపిడీకి భుజం కాస్తున్నాయి. ప్రభుత్వాలే విపత్తులకు కారణమవుతూ ప్రజలను బలి పెట్టడం పరమ కిరాతకం.

ప్రకృతి విధ్వంసం ఒక్క జోషీమఠ్‌కే పరిమితం కాదు. దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణ పర్యవసానం. నయా-ఉదారవాద విధానాల వలన విధ్వంసం హద్దులు దాటింది. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ మార్పులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నా పర్యావరణంపై బేహారుల దండయాత్రలు ఆగట్లేదు సరికదా ఎక్కువవుతున్నాయి. భూ తాపంతో హిమాలయాలు కరగడం వలన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర నదులు ఏ విధంగా ఉప్పొంగుతున్నాయో చూస్తున్నాం. ముంబయి, కర్ణాటక, కేరళలో భారీ వరదలకు పశ్చిమ కనుమల్లో అడ్డూ అదుపు లేని మైనింగ్, పట్టణీకరణే కారణమని నిపుణులు ఘోషిస్తున్నారు. ఢిల్లీలో గాలి కాలుష్యం, మన రాష్ట్రం సహా పలు చోట్ల అకాల వర్షాలు, కరువులు, డ్రై-స్పెల్స్ వాతావరణ గతి మార్పుల్లో కొన్ని ఉదాహరణలు. ఈ ఉత్పాతాలతో ప్రజలు అపార నష్టాల పాలవుతున్నారు. జోషీమఠ్ ఉదంతం పదేళ్లనాటి ఉత్తరాఖండ్ వరద బీభత్సాన్ని మరోసారి జాతికి జ్ఞప్తికి తెచ్చింది. ఉత్తరాఖండ్ మనుగడకు అక్కడి పవర్ ప్రాజెక్టులను తక్షణం నిలిపేయాలని శాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపినే అధికారంలో ఉంది. డబుల్ ఇంజన్ గ్రోత్ అని ఏకరువు పెట్టే బిజెపి జోషీమఠ్‌ను, ఉత్తరాఖండ్‌ను ఆదుకోవాలి. సహజ వనరులను పరిమితంగా మానవ వికాసానికి వాడుకోవాలి. లాభాల కోసం ప్రకృతిని చెరబడితే జోషీమఠ్ వంటి ఉత్పాతాలను చవిచూడాల్సి వస్తుందని ఏలికలు గుర్తెరగాలి.

మహనీయుల మాట

ప్రతి దాంపత్యంలోను రెండు వైవాహిక జీవితాలు వుంటాయి. ఒకటి ఆమెది. రెండు అతనిది. అతనిది ఎప్పుడూ ఆమె దానికంటే మెరుగ్గా వుంటుంది.

- జెస్సీ బెర్నార్డ్, సామాజికవేత్త.

విదేశీ చెల్లింపుల లోటు - కమ్ముకుంటున్న కారుమేఘాలు

> ఈ విదేశీ వాణిజ్య చెల్లింపుల లోటు పెరగడంతో అది దేశంలో వడ్డీరేట్ల పెరుగుదలకు దారి తీస్తుంది. మన వాణిజ్య చెల్లింపుల లోటును తగ్గించుకోవాలంటే మరింతగా విదేశీ పెట్టుబడులను మన దేశానికి ఆకర్షించాలి. మరోపక్క దేశీయ డిమాండ్ ను పెరగనివ్వకుండా అరికట్టాలి. ఇంకోపక్క పడిపోతున్న రూపాయి మారకపు విలువ ఇక్కడ ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారి తీయకుండా నిరోధించాలి. ఇవన్నీ నెరవేరాలంటే నయా ఉదారవాదం దగ్గర ఒక్కటే మందు ఉంది. మాంద్యాన్ని పెంచడం, నిరుద్యోగాన్ని పెంచడం. దీనినే మరింత ఉధృతంగా ఇక్కడ పాటిస్తారు. దాని ఫలితంగా వృద్ధిరేటు మరింతగా పడిపోతుంది. ఒకపక్క ఆర్థిక వ్యవస్థలో మాంద్యం, మరోపక్క విదేశీ చెల్లింపుల లోటు రెండూ పెరగడం మన ఆర్థిక వ్యవస్థకు మరింత చెడ్డ రోజులు దాపురించనున్నాయని సూచిస్తోంది.

భారత దేశపు విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు 2022 జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి 36.4 బిలియన్ల డాలర్లకు చేరింది. ఇది మన జిడిపిలో 4.4 శాతం. గత తొమ్మిది సంవత్సరాలలో ఇదే అత్యధిక లోటు. 2012 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 32.6 బిలియన్ల లోటు ఉంది. అది అప్పటి మన జిడిపిలో 6.7 శాతం. 2022 ఏప్రిల్-జూన్ కాలానికి 18.2 బిలియన్లు (జిడిపిలో 2.2 శాతం) ఉన్న లోటు ఆ తర్వాత త్రైమాసికానికి రెట్టింపు అయిపోయింది. అదే ఏడాది క్రితం చూస్తే, 2021 జులై-సెప్టెంబర్ కాలంలో 9.7 బిలియన్లు (జిడిపిలో 1.3 శాతం) ఉన్న లోటు ఏడాది తిరిగేసరికి మూడు రెట్లు కన్నా ఎక్కువగా పెరిగింది.

విదేశీ వ్యాపార చెల్లింపులో లోటు పరిమాణం పెరిగిపోవడం ఒక్కటే సమస్య కాదు. ఈ విషయంలో ఆందోళన చెందవలసిన అంశాలు ఇతరత్రా కూడా ఉన్నాయి. గత త్రైమాసికానికన్నా ఈ మూడు నెలల కాలంలో ఒక్కసారి ఏకంగా 18.2 బిలియన్లు పెరిగిపోవడం వెనక ప్రధాన కారణం సరుకుల వ్యాపారంలో పెరిగిపోయిన లోటు. అంటే మనం దిగుమతి చేసుకునే సరుకులకు చెల్లించవలసినదాని కన్నా ఎగుమతుల ద్వారా ఆర్జించినది ఈ మూడు నెలల్లోనే 18.2 బిలియన్ల మేరకు తక్కువగా ఉందన్నమాట. సరుకుల ఎగుమతుల విలువకు, దిగుమతుల విలువకు మధ్య తేడా 63 బిలియన్ల నుండి 83.5 బిలియన్లకు పెరిగింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగిపోయినందు వలన మనం దిగుమతి చేసుకునే ముడి చమురు బిల్లు పెరిగిపోయింది. ఇది మొదటి కారణం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే మందగించినందు వలన మన ఎగుమతులు మరీ చప్పబడిపోయి తగ్గిపోయాయి. దీనివలన ఎగుమతుల ద్వారా రావలసిన ఆదాయం తగ్గింది. ఇది రెండో కారణం.

ప్రభాత్ పట్నాయక్

రూపాయి డాలరుతో పోల్చితే బలహీనపడిపోవడం ముఖ్య కారణం అని కొందరు ఆర్థికరంగ వ్యాఖ్యాతలు అంటున్నారు. ఈ వాదన తప్పు. వాస్తవానికి మన రూపాయి విలువ తగ్గితే దానివలన వాణిజ్య లోటు తగ్గాలి (రూపాయి విలువ పడిపోతే అప్పుడు దిగుమతుల ఖరీదు పెరుగుతుంది. ఆ కారణంగా దిగుమతులు తగ్గిపోతాయి. అప్పుడు వాణిజ్య లోటు తగ్గుతుంది.). ఆ వ్యాఖ్యాతలు మన దేశీయ డిమాండ్ బాగా పెరిగినందువలన దిగుమతులు పెరిగాయని, అందువలన వాణిజ్య లోటు పెరిగిందని రెండో కారణంగా చూపుతున్నారు. కాని అంత స్పష్టంగా మన దేశీయ డిమాండ్ పెరిగిపోయిన దాఖలాలు ఏమీ లేవు. నిజానికి ఈ కాలంలో మన జిడిపి పెరుగుదల బాగా తక్కువగా ఉంది. అందుచేత దేశీయ డిమాండ్ పెరిగిపోయిందని చెప్పడం అవాస్తవమే అవుతుంది.

మన వాణిజ్య లోటు పెరగడానికి ఉక్రెయిన్ యుద్ధాన్ని ఒక కారణంగా రిజర్వు బ్యాంకు చూపుతోంది. ఈ యుద్ధం అంత త్వరగా ముగిసిపోయే వ్యవహారం కాదు. అదేదో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో వచ్చిన వివాదం వంటిది కాదు. సామ్రాజ్యవాదం ప్రపంచం మీద పట్టు బిగించాలన్న ప్రయత్నంలో భాగంగా దీనిని చూడాలి. అందుచేత ఆ యుద్ధాన్ని తొందరగా పరిష్కరించడానికి చేసే ప్రయత్నాలను సామ్రాజ్యవాదం ముందుకు సాగనివ్వదు. ఇక ద్రవ్యోల్బణం పెరగడం అనేది ఈ యుద్ధానికన్నా ముందే మొదలైన ధోరణి. అది సంపన్న పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక వ్యవస్థలమీద తీవ్రంగా ప్రభావం చూపిస్తోంది. దానినుండి బైట పడడానికి ఆ దేశాలు ఆర్థిక మాంద్యాన్ని, నిరుద్యోగాన్ని పెంచడం మార్గంగా ఎంచుకున్నారు. అందుచేత ఈ ద్రవ్యోల్బణం నుండి బైట పడడానికి కూడా ఎక్కువ కాలమే పడుతుంది. అంటే, 2022 జులై-సెప్టెంబర్ లో కనిపించిన ఈ విదేశీ వాణిజ్య చెల్లింపుల లోటు అనేది మరికొంతకాలం పాటు కొనసాగుతుంది.

మన రూపాయి మారకపు విలువ 2022లో చాలా వేగంగా పడిపోయింది. దాదాపు 10 శాతం పడిపోయింది. మామూలుగానైతే ఈ విధంగా రూపాయి మారకపు రేటు పడిపోతే విదేశీ చెల్లింపుల లోటు తగ్గుతుంది. కాని ఆ విధంగా జరగడానికి కొంత కాలం పడుతుంది. అందుచేత ఇప్పుడు ఒకపక్క వాణిజ్య లోటు పెరుగుతూ, మరోవైపు రూపాయి మారకపు రేటు పడిపోతూ వుండడం అనే రెండు ధోరణులు ఏకకాలంలో కొన్నాళ్ళు కొనసాగనున్నాయి. భారీగా విదేశీ చెల్లింపుల లోటు పెరగగానే మార్కెట్‌లో మదుపుదారులు రూపాయి మారకం రేటు త్వరలో తగ్గబోతోందని అంచనాలకు వస్తారు. దాని ఫలితంగా మామూలుగా తగ్గేదానికన్నా ఎక్కువ స్థాయిలో రూపాయి మారకపు రేటు తగ్గిపోవడం మొదలౌతుంది. అందువలన ఇక్కడ ఉన్న ద్రవ్య పెట్టుబడులు బైటకు తరలిపోవడం పెరుగుతుంది. అది లోటును మరింత పెంచుతుంది. ఆ తర్వాత రూపాయి మారకపు రేటు తగ్గిన కారణంగా విదేశీ చెల్లింపుల లోటు తగ్గడం అనేది ఏ మోతాదులో జరిగినప్పటికీ, దాని ప్రభావం లోటును పెద్దగా తగ్గించేదిగా ఉండదు. అటువంటప్పుడు మన రూపాయి మారకపు రేటు నిరంతరాయంగా పడిపోయే దశలోకి మనం అడుగు పెడతాం (ఇప్పటికే ఆసియా దేశాల కరెన్సీలలోకెల్లా అత్యంత బలహీనమైనవాటిలో ఒకటిగా మన రూపాయి ఉంది.). అదే గనుక జరిగితే మనం అదుపు తప్పిన ద్రవ్యోల్బణం చెలరేగే పరిస్థితులను చవిచూడవలసి వస్తుంది.

మన దగ్గర విదేశీ మారకపు నిల్వలు భారీగానే ఉన్నాయి గనుక ఈ పరిస్థితిని ఏదోవిధంగా తట్టుకుని నిలబడగలుగుతాం అని అనుకోడానికి లేదు. రూపాయి మారకపు విలువ పడిపోకుండా నిలబెట్టడానికి రిజర్వుబ్యాంకు తనవద్ద ఉన్న డాలరు నిల్వలను ఇప్పటివరకూ దాదాపు 100 బిలియన్ల మేరకు ఖర్చు చేసింది. అయినా రూపాయి మారకపు రేటు పడిపోవడం ఆగలేదు. 2022 జులై-సెప్టెంబర్ మూడు నెలల కాలంలోనే 25 బిలియన్ల డాలర్ల మేరకు మన విదేశీ నిల్వలు కరిగిపోయాయి. దీనిని బట్టి మన డాలరు నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినంత మాత్రాన రూపాయి మారకపు విలువ పడిపోకుండా ఆపలేము అని స్పష్టం ఔతున్నది. అంతేకాదు. ఇలా అదనంగా విడుదల చేయడం వలన స్పెక్యులేటర్లలో మన రూపాయి మారకపు విలువ మరింత పడిపోనుంది అన్న అంచనాకు బలం పెరుగుతుంది. అందుచేత మనదగ్గర డాలరు నిల్వలు ఎక్కువగా ఉన్నంతమాత్రాన మన విదేశీ చెల్లింపుల లోటును పెరిగిపోకుండా ఆపలేము అని బోధపడుతోంది.

ఇక మూడో అంశం: ఈ లోటు పెరిగిపోవడం అన్నది మన దేశ జిడిపి వృద్ధిరేటు బాగా తక్కువగా ఉన్న సమయంలో సంభవించింది. 2021-22 ఆర్థిక సంవత్సరపు మొదటి మూడు నెలల కాలం నాటి వృద్ధిరేటు తో పోల్చితే 2022-23 ఆర్థిక సంవత్సరపు మొదటి మూడు నెలల కాలంలో వృద్ధిరేటు 13.5 శాతంగా నమోదైంది. కోవిడ్ అనంతర కాలంలో ఆర్థిక కార్యకలాపాలు తిరిగి పుంజుకుంటున్నట్టు ఇది తెలియజేస్తోంది. ఐతే రెండో త్రైమాసిక కాలం (జులై-సెప్టెంబర్) పోల్చి చూస్తే వృద్ధిరేటు కేవలం 6.3 శాతమే ఉంది. ఉత్పత్తిలో వాస్తవ వృద్ధిని సూచించే స్థూల అదనపు సంపద (గ్రాస్ వాల్యూ యాడెడ్) లో వృద్ధి ఇంకా తక్కువగా, 5.6 శాతమే ఉంది. దీనికి కారణం సరుకుల ఉత్పత్తి రంగం (మాన్యుఫాక్చరింగ్)లో వృద్ధి మందగించడమే. ఈ రంగంలో మందగమనం చాలా కాలంగా కొనసాగుతోంది. ఇప్పుడు విదేశీ చెల్లింపుల లోటు పెరగడంతో (ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడంతో) ఈ సరుకుల ఉత్పత్తి రంగంలోని మందగమనం ఇంకా పెరగనుంది. ఒకపక్క వృద్ధిరేటు తగ్గుతున్నా చెల్లింపుల లోటు పెరుగుతూనేవుంది.

ఈ విదేశీ వాణిజ్య చెల్లింపుల లోటు పెరగడంతో అది దేశంలో వడ్డీరేట్ల పెరుగుదలకు దారి తీస్తుంది. మన వాణిజ్య చెల్లింపుల లోటును తగ్గించుకోవాలంటే మరింతగా విదేశీ పెట్టుబడులను మన దేశానికి ఆకర్షించాలి. మరోపక్క దేశీయ డిమాండ్ ను పెరగనివ్వకుండా అరికట్టాలి. ఇంకోపక్క పడిపోతున్న రూపాయి మారకపు విలువ ఇక్కడ ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారి తీయకుండా నిరోధించాలి. ఇవన్నీ నెరవేరాలంటే నయా ఉదారవాదం దగ్గర ఒక్కటే మందు ఉంది. మాంద్యాన్ని పెంచడం, నిరుద్యోగాన్ని పెంచడం. దీనినే మరింత ఉధృతంగా ఇక్కడ పాటిస్తారు. దాని ఫలితంగా వృద్ధిరేటు మరింతగా పడిపోతుంది. ఒకపక్క ఆర్థిక వ్యవస్థలో మాంద్యం, మరోపక్క విదేశీ చెల్లింపుల లోటు రెండూ పెరగడం మన ఆర్థిక వ్యవస్థకు మరింత చెడ్డ రోజులు దాపురించనున్నాయని సూచిస్తోంది.

ఇదేమంత తీవ్రమైన సమస్య కాదని, 2012-13 లో కూడా మన వాణిజ్యలోటు బాగా పెరిగిపోయినప్పటికీ, దాని తాకిడిని జయప్రదంగా తట్టుకుని ముందుకు సాగగలిగామని, ఇప్పుడు కూడా అదే విధంగా జరుగుతుందని కొందరు వాదించవచ్చు.

అప్పటికి, ఇప్పటికి పరిస్థితుల్లో మౌలికమైన తేడా ఉంది. 2012-13 నాటికి లేని తీవ్ర ద్రవ్యోల్బణం నేడు ఉంది. ఇది ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ మొత్తం మీద నెలకొని వుంది. అందుకనే అన్ని దేశాల్లోనూ వడ్డీరేట్లు పెంచివేయడం జరుగుతోంది. దాని ఫలితంగా మొత్తం ప్రపంచం మాంద్యంలోకి కూరుకుపోతోంది. 2012-13లో తక్కిన దేశాల్లో వడ్డీ రేట్లు పెరగలేదు. కాని అప్పుడు మన రిజర్వుబ్యాంకు ఇక్కడ వడ్డీరేట్లను పెంచింది. దాని వలన మన దేశానికి విదేశీ పెట్టుబడులు ఎక్కువగా వచ్చి మనం ఇబ్బందుల నుండి బైటపడగలిగాం. ఇప్పుడు అన్ని దేశాల్లోను వడ్డీ రేట్లు పెంచుతున్నందువలన మన దేశానికి రావడానికి విదేశీ పెట్టుబడులకు ప్రత్యేకమైన ఆకర్షణ ఏమీ లేదు. ఆర్థిక మాంద్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్నందువలన ప్రస్తుతం మనదేశంలో ఏర్పడిన విదేశీ వాణిజ్య చెల్లింపుల లోటు ఎక్కువకాలం ఇలాగే కొనసాగే ప్రమాదం ఉంది. దాని కారణంగా ఇక్కడ ఆర్థిక సంక్షోభం మరింత ముదిరిపోనుంది.

నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానం ఎటువంటి చిక్కుల వలలో ఇరుక్కుపోయి వుందో ప్రస్తుత పరిస్థితి సూచిస్తోంది. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద ఆధిపత్యానికి తీవ్రమైన సవాళ్ళు ఎదురౌతున్నాయి. ఈ నయా ఉదారవాద చట్రం నుండి బైటపడడానికి అవకాశాలు పెరుగుతున్నాయని ఈ పరిస్థితి సూచిస్తోంది. అటువంటి అవకాశం వచ్చినప్పుడే మన దేశం దానిని అందిపుచ్చుకోగలగాలి. కాని మన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నించడం పోయి నయా ఉదారవాద విధానాలనే అంటకాగుతోంది. అప్పులు చేసి మరీ కార్పొరేట్లకు బెయిల్ ఔట్ ప్యాకేజీలు అందిస్తోంది. ఈ వైఖరి కారణంగా మన దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం రానున్న కాలంలో మరింత ముదిరిపోయే ప్రమాదం ఉంది.

(స్వేచ్ఛానువాదం)

ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణకు సిద్ధం చేసిన మోడీ

విశ్లేషణ

> 2015-2016 నుండి 2021-2022 వరకు ఏడు సంవత్సరాల కాలంలో కేంద్ర బడ్జెట్ నుండి బ్యాంకులకు పెట్టిన పెట్టుబడులు ప్రజల డబ్బులే. బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించేది ప్రజల డబ్బులే. ఈ కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణా లాభాలు రూ.14,91,177 కోట్లు...కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన పారు బకాయిల స్థానంలోకి తరలించబడ్డాయి. కేంద్ర బడ్జెట్ నుండి ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చింది రూ.3,91,000 కోట్లు. మొత్తంగా ప్రజల డబ్బులతో కార్పొరేట్లు లాభపడింది రుణాల రద్దు రూపంలో రూ.8,16,421 కోట్లు. పైగా కార్పొరేట్ కంపెనీల రాని బాకీల వలన పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సమకూర్చింది రూ.3,91,000 కోట్లు. మొత్తం కలిపి రూ.12,07,421 కోట్లు అవుతుంది. ఇది ఎవరి ప్రభుత్వమో ఇప్పుడు అర్థమవుతుంది.

ప్రభుత్వ రంగ సంస్థల విధానాన్ని ప్రకటిస్తామని 2020-2021 బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఆ తరువాత కొద్ది కాలానికే సదరు విధానం వచ్చేసింది. వ్యూహాత్మక రంగాలలో మినహా మిగతా రంగాల్లో వున్న ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడం ఆ విధానం లక్ష్యం. అందులో కూడా ఒక్కో రంగంలో కేవలం నాలుగు సంస్థలు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి. కానీ వాటిలో ప్రభుత్వ వాటా 26 శాతానికి పరిమితం చేయబడుతుంది. మెజారిటీ వాటాలు ప్రైవేటు రంగానికి అమ్మి వేయబడతాయి.

బ్యాంకింగ్ రంగం వ్యూహాత్మక రంగం. నాలుగు బ్యాంకులు మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో వుంటాయి. అదీ కేవలం 26 శాతం మైనారిటీ వాటాలతో. మిగతావన్నీ పూర్తి ప్రైవేటీకరణకు గురౌతాయి. పల్లెటూళ్ళలో గేదెలను అమ్మబోయే ముందు వాటిని గట్టిగా మేపుతారు. రోజూ కడుగుతూ నున్నగా తయారుచేస్తారు. ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిలు బాగా తగ్గిపోయాయి. ప్రభుత్వ బ్యాంకులకు వుండీ వుండీ లాభాల వరద వచ్చి పడింది. నష్టాలు ఎగిరిపోయాయి.

అందరికీ అనుమానాలు వచ్చాయి. ఇదెలా సాధ్యమైందని మెదళ్ళు తొలిచివేయబడుతున్నాయి. మోడీ మంత్రాంగం తెలిసిన వారికి అంత ఆశ్చర్యం కలగదు. మనది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలకు చెందిన ప్రభుత్వం నడుస్తుంది. మరలా ఎన్నికలు వచ్చేంతవరకు ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకూడదు. ఎవరైనా ఈ ప్రభుత్వంతో తేల్చుకోదల్చుకుంటే ఎన్నికలలో తప్ప మరెక్కడా మాట్లాడకూడదని పాలకులు నూరిపోస్తున్నారు.



పి. అజయ కుమార్

నిబంధనల ప్రకారం వసూలు కని బాకీల మేరకు బ్యాంకులు తమ నిర్వహణ లాభాలను బదిలీ చేయాలి. 2021 డిసెంబర్ 31 నాటికి 43 బడా కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ బ్యాంకులకు రూ. 5,44,000 కోట్లు బకాయి పడ్డాయి. వీటిలో బడా రుణ గ్రహీతల వాటా 2020-21 లో 66.4 శాతం. ఈ బాకీల మేరకు నిర్వహణా లాభాలను భవిష్యత్ అవసరాల ఖాతాకు బదిలీ చేయాలి (దీనినే ప్రొవిజనింగ్ అంటారు). అటువంటి బాకీలను కనుక 4 సంవత్సరాలలో తిరిగి రాబట్టుకోలేకపోతే వాటిని రద్దుచేస్తారు.

2016-2017 నుంచి 2021-22 వరకు 6 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ బ్యాంకులు రూ.8,16,421 కోట్ల పారు బకాయిలను రద్దుచేశాయి. బ్యాంకులు తమ ఖాతాలలో ఈ మేరకు భవిష్యత్ అవసరాల ఖాతాకు ఖర్చు రాసుకొని వాటిని బడా కార్పొరేట్ కంపెనీల పారుబకాయిలకు జమచేస్తాయి. 2017-18, 2018-2019 రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో తమ నిర్వహణా లాభాలనే కాకుండా, పెట్టుబడుల నుండి కూడా రూ.లక్ష కోట్లను భవిష్యత్ అవసరాల ఖాతా (ప్రొవిజినింగ్)కు బదిలీ చేశాయి. అంటే మరో కోణంలో చూస్తే బ్యాంకులు రెండు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయల నికర నష్టాలను చవిచూశాయి. ఆ తరువాత మూడు సంవత్సరాలలో 2019-2020 నుండి 2021-2022 వరకు బ్యాంకులకు రూ. 1,24,373 కోట్ల నికర లాభాలు వచ్చిపడ్డాయి. ఇదెలా సాధ్యమైంది? రాని బాకీలు రద్దు చేయబడుతున్నాయి. కాబట్టి నిర్వహణా లాభాలను భవిష్యత్ అవసరాలకు బదిలీ చేయటం బాగా తగ్గింది. నికర లాభాలు బాగా పెరుగుతున్నాయి.

కథ ఇంతటితో ముగిసిపోదు. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం రిస్కుతో కూడుకున్న రుణాలలో 12 శాతం మేరకు బ్యాంకులు తమ పెట్టుబడులను పెంచుకోవాలి. ఈ బడా కార్పొరేట్ కంపెనీలు ఎగ్గొట్టిన పారు బకాయిల స్థానంలో నిర్వహణా లాభాలను బదిలీ చేయటం వలన, వాటిని రద్దు చేయడం వలన ప్రభుత్వ బ్యాంకులు నష్టాలను చవిచూశాయి. వాటి పెట్టుబడులు కరిగిపోతున్నాయి. నిబంధనల మేర పెట్టుబడులను పెంచుకోవాలి.

ప్రభుత్వ బ్యాంకుల ఖాతాల దుమ్ము దులిపి శుభ్రం చేయటానికి మోడీ ప్రభుత్వం రెండు మార్గాలను అనుసరించింది. ప్రభుత్వ బ్యాంకులను బలోపేతం చేయకపోతే ఎవరూ కొనరు. మొదటి పద్ధతి బ్యాంకుల విలీనం. ఒకప్పుడు 27 ఉండే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పుడు 12కు తగ్గాయి. ఒక గట్టి బ్యాంకుతో రెండో, మూడో ఓడు బ్యాంకులను విలీనం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజయా బ్యాంక్, దేనా బ్యాంకులను కలిపిన తరువాత రూ.8,339 కోట్లు వున్న నష్టం, రెండు సంవత్సరాలు తిరిగే సరికి రూ.828 కోట్ల లాభాలలోకి వచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియెంటల్ బ్యాంకు, యునైటెడ్ బ్యాంకులు విలీనం చేసిన తరువాత ఒక్క సంవత్సరంలోనే రూ.8310 కోట్ల నికర నష్టం రూ.2026 కోట్ల నికర లాభంగా మారింది. విలీనాల వలన బ్యాంకుల సంఖ్య, శాఖల సంఖ్య తగ్గుతోంది. ప్రజల సేవలు తగ్గుతాయి.

రెండో పద్ధతి ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకుల పెట్టుబడుల శాతాన్ని తగినంతగా పెంచడానికి, నష్టాలను పూడ్చడానికి 2010-2011 నుండి 2017-18 ఆర్థిక సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి రూ. 1,12,000 కోట్లను బదిలీ చేసింది. ఆ తరువాత బడ్జెట్ నుండి బదిలీ చెయ్యటం ఆపేసి, ప్రభుత్వ బ్యాంకులకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చడానికి బాండ్లు జారీ చేయడం మొదలుపెట్టింది. ఏప్రిల్ 2022 వరకు రూ. 2,79,000 కోట్ల బాండ్లను జారీచేసింది. అంటే ఆ మేర పెట్టుబడులను సమకూర్చింది.

కేంద్ర ప్రభుత్వం బాండ్లు (అప్పుపత్రాలు) జారీ చేస్తుంది. ప్రభుత్వ బ్యాంకులు తమ వద్ద ఉన్న ప్రజల డిపాజిట్లతో వాటిని కొంటాయి. ఆ బాండ్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. పరోక్షంగా చూస్తే ప్రజల డిపాజిట్లు బ్యాంకు పెట్టుబడులుగా మారతాయి. ఆ బాండ్ల మీద బ్యాంకులకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఏప్రిల్ 2022 వరకు ప్రభుత్వం బాండ్ల రూపంలో బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు రూ. 2,79,000 కోట్లను 2028 నుండి 2031 మధ్య కాలంలో చెల్లించాలి. ఏ సంవత్సరంలో ఎంత అప్పు తిరిగి చెల్లించాల్సి ఉంటుందో, ఆ అప్పు ఆ సంవత్సరపు బడ్జెట్ నుండి చెల్లించాలి.

2015-2016 నుండి 2021-2022 వరకు ఏడు సంవత్సరాల కాలంలో కేంద్ర బడ్జెట్ నుండి బ్యాంకులకు పెట్టిన పెట్టుబడులు ప్రజల డబ్బులే. బ్యాంకుల నుండి తీసుకున్న అప్పు తిరిగి చెల్లించేది ప్రజల డబ్బులే.

ఈ కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణా లాభాలు రూ. 14,91,177 కోట్లు...కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన పారు బకాయిల స్థానంలోకి తరలించబడ్డాయి. కేంద్ర బడ్జెట్ నుండి ప్రభుత్వం బ్యాంకులకు ఇచ్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తంగా ప్రజల డబ్బులతో కార్పొరేట్లు లాభపడింది రుణాల రద్దు రూపంలో రూ. 8,16,421 కోట్లు. పైగా కార్పొరేట్ కంపెనీల రాని బాకీల వలన పెట్టుబడుల రూపంలో ప్రభుత్వం సమకూర్చింది రూ. 3,91,000 కోట్లు. మొత్తం కలిపి రూ. 12,07,421 కోట్లు అవుతుంది. ఇది ఎవరి ప్రభుత్వమో ఇప్పుడు అర్థమవుతుంది.

బేతాళుడి కథ అంత తొందరగా ముగియదు. బేతాళుడి ప్రశ్నలకు విక్రమార్కుడు సరైన జవాబులు చెప్పేంత వరకు చందమామ సీరియల్ కొనసాగుతుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించిన ఒక అంకం ముగిసింది. మరో అంకం మొదలవుతుంది. అది మొదలైతే ప్రభుత్వ బ్యాంకుల కథ సమాప్తమవుతుంది. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు అంతా సిద్ధమైంది. ఇక వాటిని ప్రైవేటీకరించడమే తరువాయి.

మోడీ ప్రభుత్వం బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లును సిద్ధం చేసింది. 2020-2021 బడ్జెట్ ఉపన్యాసంలో రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను పూర్తిగా ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. అవి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులని వార్తల్లో వచ్చాయి. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లులో ప్రభుత్వ బ్యాంకులలో ప్రభుత్వ వాటా 26 శాతానికి కుదించబడింది.

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటాలను 33 శాతానికి తగ్గించాలని 1998లో రెండో నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి 4, 5 బ్యాంకులుగా మార్చాలని 1991లో మొదటి నరసింహం కమిటీ సిఫార్సు చేసింది. ఈ రెంటినీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అమలు చేస్తున్నది. ప్రభుత్వ బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి ప్రభుత్వ రంగ బ్యాంకులు పోతాయి. ప్రజల దోపిడీ మరింత తీవ్రమవుతుంది.

(వ్యాసకర్త : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు)

జనవాక్యం

మూఢనమ్మకాలకు పరాకాష్ట

నిన్న ఉత్తరప్రదేశ్ సుల్తాన్ పూర్ జిల్లాలో మంజూదేవి అనే మహిళ తన నాలుగు సంవత్సరాల కొడుకును కాళికాదేవికి బలి ఇచ్చింది. ఇది కథ కాదు. నిజంగా జరిగిన ఆటవికమైన, అనాగరికమైన ఘటన. ఈ మధ్య బిజెపి నాయకులు ప్రజలను ఎక్కడకు తీసుకుపోవాలని భావిస్తున్నారో, ఖచ్చితంగా ఈ సంఘటన అందుకు నిదర్శనంగా భావించవచ్చు. ప్రజలను భక్తి ఉన్మాదంలోకి దింపి, తద్వారా వచ్చే ఫలితాలద్వారా ప్రజలను ఏరకంగా వెనక్కు తీసుకుపోవలనుకుంటున్నారో, ఈ సంఘటన నూటికి నూరుపాళ్లు సరిపోతుంది. ప్రజలను ఆలోచించకుండా చెయ్యటమే వీరి పని. ఈరకమైన సంఘటనలు ఈ మధ్య తరచూ జరుగుతున్నాయి. ఆమధ్య తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురు మహిళలు ఏసుప్రభు పిలుస్తున్నాడంటూ ఉరి వేసుకొని చనిపోయారు. అపుడే ఢిల్లీలో ఒకే కుటుంబానికి చెందిన పదకొండు మంది మోక్షం కోసం ఆత్మహత్య చేసుకున్నారు. ఈరకంగా ప్రతిరోజు దేశంలో ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఎవరు ఇలాంటి అనాగరికమైన చేష్టలను ప్రోత్సహిస్తున్నారు? వీటన్నిటి వెనుక ఎవరున్నారు? వాటిని తెలుసుకొని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానిది. నేరస్తులను శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. రాజ్యాంగంలో ఆర్టికల్ 51(ఎ)లో ప్రశ్నించేతత్వము, శాస్త్రీయ ఆలోచన, మానవ వాదము పెంచటం ప్రతి పౌరుని బాధ్యత అని రాసుకున్నాము. మరి ఇవన్నీ ఏమైపోతున్నాయి? నాయకులు ఏం చేస్తున్నారు? అధికారంలో ఉన్నవారు తమ సొంత మత భావాలను ప్రచారం చేసుకుంటున్నారు. దానికి తగ్గట్టుగానే ప్రజలు కొట్టుకుపోతున్నారు.

- నార్నె వెంకట సుబ్బయ్య

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — Andhra — Corporation

కాజా బ్రాంచి (09651). డి.నెం. 2-181, ఎన్‌హెచ్ 5, కాజా గ్రామం, మంగళగిరి (మం) గుంటూరు జిల్లా - 522503

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము పూర్వం ఆంధ్రాబ్యాంక్ ఇప్పుడు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాజా బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీ / మెస్సర్స్ : శీలం ఏడు కొండలు,** తండ్రి : శీలం శాయన్న, **శ్రీ శీలం సాయి శ్రీనివాస్,** తండ్రి : శ్రీ శీలం ఏడు కొండలు, **శ్రీ శీలం రాంబాబు,** తండ్రి : శ్రీ శీలం ఏడుకొండలు, **శ్రీ శీలం హనుమాన్,** తండ్రి : శ్రీ శీలం ఏడు కొండలు, **శ్రీమతి ఎస్‌విఆర్ జ్యోతి వానపల్లి,** భర్త : డా॥ శీలం హనుమాన్, **శ్రీ ఇంజమూరి శ్రీనివాసరావు,** తండ్రి : శ్రీ భాస్కరరావు, **శ్రీమతి కట్టా అరవింద,** భర్త : శ్రీ శ్రీనివాసరావు, **శ్రీమతి శీలం మల్లేశ్వరి,** భర్త : శ్రీ శీలం ఏడు కొండలు వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,15,11,505.21/- (అక్షరాలా రెండు కోట్ల పదిహేను లక్షల పదకొండు వేల ఐదు వందల ఐదు రూపాయల ఇరవై ఒక్క పైసా మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 24-06-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 04-01-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ది. 24-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,15,11,505.21/- (అక్షరాలా రెండు కోట్ల పదిహేను లక్షల పదకొండు వేల ఐదు వందల ఐదు రూపాయల ఇరవై ఒక్క పైసా మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 : శ్రీ/మెస్సర్స్ శీలం ఏడుకొండలు, తండ్రి : శాయన్న గారి పేరిట గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, రఘురామ్ నగర్, దగ్గరి డి.నెం. 11-6-21 & 11-6-23/28, వడ్డవల్లి డి.నెం. 12 వద్ద "శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ" అర్బన్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తులో 1805 చ॥అ॥ (ప్లింత్ ఏరియా 1185 చ॥అ॥ మరియు కార్పెట్ ఏరియా 948 చ॥అ॥) విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం. 404. **హద్దులు : ఉత్తరం :** టాట్ టాట్, **దక్షిణం :** శూన్యాకాశము, **తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము & కామన్ కారిడార్.

తేది : 04-01-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : కాజా — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — Andhra — Corporation

రామవరప్పాడు బ్రాంచి (11921): హెూటల్ ఇన్నోటెల్ ఎదురుగా, రామవరప్పాడు సర్కిల్, విజయవాడ-520002, ఎపి.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామవరప్పాడు సర్కిల్ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది. 29-12-2022 వరకు రావలసిన **బకాయి మొత్తము రూ. 38,07,109/- (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల ఏడు వేల నూట తొమ్మిది రూపాయలు మాత్రమే)** వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామవరప్పాడు సర్కిల్ బ్రాంచి** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 25-01-2023**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.
బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు : 1) శ్రీ సింగరెడ్డి రమణారెడ్డి, తండ్రి : ఎస్. సుబ్బారెడ్డి, ఎస్ఎఫ్-7, శివదుర్గా ఎన్‌క్లేవ్, విద్యాధరపురం, విజయవాడ. **2) శ్రీమతి సింగరెడ్డి ఉషారాణి,** భర్త: సింగరెడ్డి రమణారెడ్డి, ఎస్ఎఫ్-7, శివదుర్గా ఎన్‌క్లేవ్, విద్యాధరపురం, విజయవాడ.

ఆస్తి వివరములు :

ఎ-షెడ్యూలు : కృష్ణా జిల్లా, విజయవాడ, విద్యాధరపురం, దగ్గరి డి.నెం. 4-4-1, విఎల్‌టి అసిస్‌మెంట్ నెం. 4002ఎన్/407 విఎల్‌టి & 4002ఎన్/408 విఎల్‌టి, ఆర్.ఎస్.నెం. 61/1, 61/2, 61/3, 61/4, 61/5 వద్ద 834.34 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** వెలగపూడి వెంకటరమణారావు & ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** బి.శివప్రసాద్ గారి మిలిగిన ఆస్తి, **పై నాలుగు సరిహద్దుల మధ్య 834.34 చ॥గ॥ల స్థలము అందలి అవిభక్త మరియు పేర్కొనబడని జాయింట్ షేర్ 41.0 చ॥గ॥ల ఆస్తి.**

బి-షెడ్యూలు : ఎ-షెడ్యూలు ఆస్తిలో గల సి.యం.ఆర్. వేణుగానం (బ్లాక్-1) రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందు 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 504. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 503 కి చెందిన జాయింట్ గోడ, **దక్షిణం :** శూన్యాకాశము. **పై నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం ప్లింత్ ఏరియా 903.67 చ॥అ॥లు, కామన్ ఏరియా 214 చ॥అ॥లు, ఒక కారు పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥ మొత్తం 1217.67చ॥అ॥ల మాత్రమే.**

రిజర్వు ధర : రూ. 23,40,000/- ధరావత్తు : రూ. 2,34,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.com** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అధీకృత అధికారి / **చీఫ్ మేనేజర్ శ్రీ జి. సోని ప్రశాంత్ కుమార్ మొబైల్ నెం. 8639527369, & Tel No. 0866 2452069,** బ్రాంచి **Mail ID: ubin0811921@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 30-12-2022 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
ప్రదేశం : రామవరప్పాడు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెజ్ భూములను తవ్వేస్తున్నారు..!

ప్రజాశక్తి-చిలమత్తూరు

సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు రెవెన్యూ పొలంలో కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. కోడూరు నుంచి సుబ్బరావుపేటకు వెళ్లే దారి పక్కన ఎపిఐఐసి ద్వారా బేపార్క్ నాలెడ్జ్ హబ్ పేరుతో ఎస్ఇజెడ్‌కు గతంలో భూములు తీసుకున్నారు. ఈ భూముల్లో సోమవారం నాడు కొందరు అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. జెసిబితో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నిండుకుండలా మారాయి. దీంతో మట్టి ఎక్కడా లభించకపోవడంతో గిరాకీ పెరిగింది. దూరాన్ని బట్టి ఒక్కో ట్రాక్టర్ మట్టిని రూ.400 నుంచి రూ.800 వరకు అమ్ముతున్నారు. ఒక్కో టిప్పర్ రూ.2500 నుంచి రూ.3500 వరకు ధర పలుకుతోంది. ఇళ్ల నిర్మాణాలు, ఇతర అవసరాలకు మట్టికి గిరాకీ బాగా పెరిగింది. దీనిని అదునుగా చేసుకుని కొంత మంది గుత్తేదారులు సిండికేట్‌గా మారి స్థానికంగా ఓ ప్రజా ప్రతినిధి అండదండలతో సెజ్ భూముల్లో అక్రమ తవ్వకాలకు తెరలేపారు. ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వి, ప్రజలకు మాత్రం వేరే రూపాయలకు విక్రయిస్తున్నారు. కోడూరు రెవెన్యూ పొలం మొరంపల్లి సమీపంలోని హబ్ భూముల్లో తవ్వకాలు చేపట్టి టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని వందలాది లోడ్లు గ్రానైట్ పరిశ్రమల వద్ద కుప్పలుగా పోస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ అక్రమ తరలింపులో వారికి వాటాలున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, ఎపిఐఐసి, విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన సిఎందే

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి, బాపూజీ కలలను సాకారం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రకు జనవరి 9వ తేదీ నాటికి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల కష్టాలను ప్రజాసంకల్పయాత్ర ద్వారా చూసి నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ ప్రజలకు భరోసా, ధైర్యాన్ని కల్పించింది జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేని విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో మూడు రాజధానుల అంశాన్ని, జిల్లాల ఏర్పాటు చేసిన సభలో జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. విజయనగరంలో జనరల్ ఆసుపత్రిలో కళాశాల, డిగ్రీ కళాశాల కూడా తీసుకొచ్చిన ఘనత వైసిపిదేనని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు సుమారు 7500 కోట్ల రూపాయలతో టెండర్ల ప్రక్రియ పూర్తయి, వివిధ పనుల దశలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నాలుగు లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారన్నారు. ఒంటరిగా పోటీ చేసి గెలిచే పరిస్థితి లేకపోవడంతో ప్రతిపక్షాలన్ని ఏకమై పొత్తులు పెట్టుకుని పోటీ చేసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. విలేకరుల సమావేశంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, జోనల్ ఇన్చార్జిలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు వద్దు

● కలెక్టర్‌కు బాధిత గ్రామ ప్రజల వేడుకోలు

ప్రజాశక్తి-రాయచోటి

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మాండవ్య నది పరీవాహక ప్రాంతమైన కల్లివారిపల్లె వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టు చేపట్టవద్దంటూ కల్లివారిపల్లె, గడికోట, దిగువరాచపల్లి, వంగిమల్ల ప్రజలు సోమవారం కలెక్టర్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి గ్రామంలోని కల్లివారిపల్లె వద్ద మాండవ్య నదిలో 1.17 టిఎంసిల నీటితో లోయర్ రిజర్వాయర్ నిర్మించి హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనివలన మాండవ్య నది పరీవాహక ప్రాంతమైన రాయచోటి నుండి గడిగోట వరకు 30 కిలోమీటర్ల పొడవునా వ్యవసాయ భూములకు నీటి కొరతతో పాటు తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టును మాండవ్య నదిలో కల్లివారిపల్లె వద్ద ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా ఈ సారవంతమైన భూములపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న భూములను హైడ్రో పవర్ ప్రాజెక్టుకు తీసుకోవడం వలన రైతులే కాకుండా రైతు కూలీలు, ఉపాధి కూలీలు కూడా శాశ్వతంగా ఉపాధిని కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు తలెత్తి ప్రాజెక్టు చుట్టూ పది కిలోమీటర్లు ఉన్న గ్రామాలన్నీ కూడా ఖాళీ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

క్యాన్సర్ బాధితుడికి జెడ్‌పి ఛైర్మన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)

సతివాడకు చెందిన క్యాన్సర్ బాధితుడు లెంక హరినాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందించారు. సోమవారం తన చాంబర్‌లో కలిసిన ఆ గ్రామ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులకు ఛైర్మన్ రూ. 25వేలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపిటిసి రెడ్డి సత్యన్నారాయణ, హరినాయుడు తండ్రి లెంక ఆదినారాయణ పాల్గొన్నారు.

సెంచూరియన్‌ను సందర్శించిన ఎయు డైరెక్టర్

ప్రజాశక్తి - నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)

ఆంధ్ర విశ్వవిద్యాలయం గాంధియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలో ఎఆర్‌విఆర్, ఆనాటమి, రేడియోలజీ తదితర ప్రయోగశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఉన్నత విద్యా రంగానికి చేస్తోన్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్లు ఎంఎల్ఎన్ ఆచార్యులు, సన్నీ డియోల్, ప్రొఫెసర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రక్ష డిఫెన్స్ అకాడమీపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-విజయనగరం

ఆర్మీలో యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ యువతను మోసగించిన రక్ష డిఫెన్సు అకాడమీ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ హరీష్, రుద్రప్రసాద్ స్పందన లో జిల్లా కలెక్టర్ సూర్యకుమారికి ఫిర్యాదు చేశారు.

వేశాల కుమార స్వామి అనే వ్యక్తి రక్ష డిఫెన్స్ అకాడమీ అనే సంస్థ 160 మందితో ర్యాలీ నిర్వహించి, ర్యాలీలో ఎంపికైన వారికి ఉచిత కోచింగ్ అని చెప్పి ఒక్కొక్కరి నుండి లక్ష నుండి 3 లక్షల వరకు వసూలుచేసి పరారయ్యాడని తెలిపారు. ఉద్యోగం ఇస్తానని అగ్రిమెంట్ కూడా ఇచ్చారని, ఉద్యోగం రానియెడల డబ్బు తిరిగి చెల్లిస్తామని రాసి ఇచ్చాడని, డబ్బు తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే కోర్టులో కేసు వేశాడని కలెక్టర్‌కు వివరించారు. కుమార స్వామిపై క్రిమినల్ కేస్ పెట్టించి, బాధితులకు డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. వినతినిచ్చి వారిలో రక్ష డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు వెంకటేష్, సాయి, బాలాజీ,తేజ,బి. సాయి పాల్గొన్నారు.

ఎండింగ్ లేకుండా పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 151 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 77 ఉన్నాయి. డిఆర్‌డిఎ కు 28, హౌసింగ్ కు 8, మున్సిపల్ శాఖకు 7, వైద్య శాఖ కు 13, మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు ఉన్నాయి. పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. కలెక్టర్ ఎ. సూర్యకుమారి, డిఆర్‌ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినతులను పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు.

డ్రైవింగ్ పరీక్ష తికమక

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం రవాణా శాఖలో కొత్తగా రూపొందించిన సైంటిఫిక్ టెస్టు డ్రైవింగ్ ట్రాక్‌లో తికమక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ డ్రైవింగ్ పరీక్షకు హాజరయ్యే వారిలో ఫెయిల్ అయ్యేవారే అధికంగా ఉంటున్నారు. కొన్ని అవగాహన లోపాలు, కొంత సాంకేతిక సమస్యలు కలిపి డ్రైవింగ్ పరీక్ష ఒక పెద్ద సవాల్‌గా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్తగా డ్రైవింగ్ టెస్టు ట్రాక్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొట్టమొదటిసారి అనంతపురం నగరంలోని రవాణా శాఖ కేంద్రంలో ఏర్పాటైన ఈ ట్రాక్‌ను డిసెంబరు 19వ తేదీ నుంచి ప్రారంభించారు. అప్పటి నుంచి 31వ తేదీ వరకు జరిగిన డ్రైవింగ్ టెస్టులు, అందులో ఉత్తీర్ణులైన శాతం చూస్తే ఎక్కువ మంది ఫెయిల్ అయిన వారే ఉండటం గమనార్హం.

ఎల్ఎంవిలో 23 శాతమే ఉత్తీర్ణత

ఆధునీక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన టెస్టు ట్రాక్‌లో మలుపుల్లో సెన్సార్లు, వీడియో రికార్డింగ్ అన్నీ ఉంటాయి. ఎక్కడ తప్పు చేసినా సెన్సార్లు వెంటనే గుర్తిస్తాయి. అంతా ఆటోమెటిక్‌గా డ్రైవింగ్ టెస్టు జరుగుతుంది. గతంలో లాగా మోటర్ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టరు పరీక్షించి ఆయన సంతృప్తి చెందితే పాసు చేసేవారు. పూర్తిగా వారి చేతుల్లో ఉండేది. కాని ఇప్పుడు ఆటోమెటిక్ టెస్టు ట్రాక్‌లో డ్రైవింగ్ చేసే వారు ఎక్కడ తప్పు చేసారన్నది అదే గుర్తించి, ఆయన బాగా చేసుకుంటే పాసు లేకపోతే ఫెయిల్ అని కంప్యూటర్ ద్వారానే చేస్తుంది. ఈ రకంగా చూస్తే ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే వారి కంటే ఫెయిల్ అయిన వారే ఎక్కువగా ఉంటున్నారు. డిసెంబరు 19 నుంచి డిసెంబరు 31 వరకు జరిగిన డ్రైవింగ్ పరీక్షల వివరాలు చూస్తే ద్విచక్ర వాహనానికి లెసెన్స్ కోసం డ్రైవింగ్ పరీక్షకు హాజరైన వారు 196 మంది అయితే పాస్ అయిన వారు 147 మంది, ఫెయిల్ అయిన వారు 49 మంది. మొత్తంగా చూస్తే 75 శాతం పాస్ అయ్యారు. ఇక ఎల్ఎంవి (లైట్ మోటార్ వెహికల్) లైసెన్స్ కోసం 168 హాజరయితే మొత్తం 129 ఫెయిల్ అయ్యారు. కేవలం 39 మంది మాత్రమే పాస్ అయ్యారు. అంటే మొత్తంగా 23 శాతం మాత్రమే డ్రైవింగ్ పరీక్షల్లో పాసయ్యారు. ఇక హెవి లైసెన్సు కోసం 24 హాజరయితే తొమ్మిది మంది పాస్ అవగా 15 మంది ఫెయిల్ అయ్యారు. హెవీలో 37.5 శాతం పాస్ అయ్యారు. ఈ రకంగా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై డ్రైవింగ్ లెసెన్సు పొందటం పెద్ద సవాల్‌గా మారింది.

కొంత గందరగోళం ... కొంత సాంకేతిక సమస్యలు

కొత్త విధానం కావడంతో కొత్తగా డ్రైవింగ్ నేర్చుకున్న వారు టెస్టు ట్రాక్ మీద డ్రైవింగ్ చేసే సమయంలో కొంత వరకు గందరగోళ పడుతున్నారు. దీంతో ఎక్కడ ఏ చిన్న తప్పు చేసినా పరీక్షలో పాస్ కావడం కష్టమైపోతోంది. మరో సమస్య కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో సాంకేతిక సమస్యలు సైతం వెంటాడుతున్నాయి. కొన్ని చోట్ల సిగ్నల్స్ వద్ద జంపింగ్ అని వస్తోంది. సెన్సార్లలో కొన్ని చోట్ల సమస్యలుండటంతో ఆ తప్పులు డ్రైవింగ్‌లో పాల్గొనే వారిపైనే పడుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ముందుగా ఈ సాంకేతిక పరిజ్ఞానం ప్రారంభించే సమయంలో చెప్పినట్టు రికార్డు వీడియోల్లో ఎక్కడ తప్పు చేయడం వలన ఫెయిల్ అయ్యారన్న వివరాలు ఏవీ వాట్సప్ మెసేజ్‌కు రావడం లేదు. అది వస్తే మొదట తప్పు చేసిన వారు తరువాత దాన్ని అధిగమించేందుకు వీలుంటుంది. ఇది లేకపోవడంతో తప్పు ఎక్కడ చేసామన్నది డ్రైవింగ్‌లో ఫెయిల్ అయిన వారికి తెలియడం లేదు. ఈ సమస్యలను పరిష్కరించి, డ్రైవింగ్ లైసెన్సులు తీసుకునే విధానాన్ని సులభతరం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

126 కోడి కత్తుల స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు రూరల్ సిఐ రమణ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ జన సతీష్ తన సిబ్బందితో కలిసి తోగుమ్మిలో కోడికత్తుల తయారీదారుల ఇళ్లపై దాడులు చేసి 126 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామని డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప్పులూరి భాస్కరరావు నుంచి 106 కత్తులు, చదలవాడ వంశీ నుంచి 20 కత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. సంక్రాంతి పండుగను సంప్రదాయ పద్ధతుల్లో ఆహ్లాదంగా జరుపుకోవాలన్నారు. కోడిపందేలు, జూదాలు నిర్వహించరాదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

పోటీని తట్టుకునేలా విద్యాబోధన

● వైవియు నూతన వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య జింక రంగజనార్ధన

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ పోటీని తట్టుకుని నిలబడేలా విశ్వవిద్యాలయాలయంలో చదివే విద్యార్థులు, బోధించే అధ్యాపకులు నిలవాల్సి ఉందని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జింక రంగ జనార్దన్ ఉద్ఘాటించారు. సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయం విసిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. రిజిస్టర్ ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు వైవియు వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, పాలక మండలి సభ్యులు ఆచార్య పద్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

స్వాధీనతా ప్రకటన

ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

సిఐఎన్: యు67100ఎంహెచ్2007పిఎల్‌సి174759

రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీసు: ఎడెల్‌వీస్ హౌస్, సి.ఎస్.టి.రోడ్ ఆఫీస్, కలీన, ముంబయి-400 098

ఏదైతే, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (యాక్ట్), 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **డిమాండ్ నోటీసు** జారీచేసి, ఇందు దిగువ పేర్కొన్న **రుణగ్రహీతలను** సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొనబడిన **రుణ మొత్తాలను** తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

ఆ తరువాత, ఇందు పేర్కొన్న అసైనర్, తమ ఆర్థిక ఆస్తులను **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కు అసైన్‌చేశారు మరియు **ఇందు దిగువ పేర్కొన్న వివిధ ట్రస్టుల** ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు స్వంతంగా వ్యవహరిస్తుంది (ఇందు తదుపరి **"ఇఎఆర్‌సి"**గా పిలువబడును). సార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద అసైన్‌మెంట్ అగ్రిమెంట్ అనుసరించి, **ఇఎఆర్‌సి** సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దాని అన్ని హక్కులు వినియోగించి, రుణగ్రహీత మరియు **ఇఎఆర్‌సి** చేత అందుబాటులోని ఆర్థిక సహాయంకు సంబంధించి, ఇఎఆర్‌సి లో దిగువ సెక్యూరిటీ ఇంటెరెస్ట్, హామీదారులు, ప్లెడ్జెస్‌తోసహా ఆర్థిక ఆస్తులకు సంబంధించి అసైనర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్స్ మరియు ఇంటెరెస్ట్ మరియు అసైనర్ ఆదీనంలోకి ప్రవేశించినవి.

మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు, **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనంచేసుకొన్నారు.**

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు రుణమొత్తాలను** సదరు తేదీ నుండి దానిపై తదుపరి వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు	డిమాండ్ నోటీసు మొత్తాలు & తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా స్థితి
1	హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్	EARC TRUST SC 449	7986361	1) మెసర్స్ సీతా మహా లక్ష్మి హ్యాండ్లూమ్స్ ("రుణగ్రహీత"), 2) శ్రీమతి సీతా మహాలక్ష్మి పొట్లబాతుని ("సహ-రుణగ్రహీత"), 3) మెసర్స్ సాయి లక్ష్మి హ్యాండ్లూమ్స్ ("సహ-రుణగ్రహీత"), 4) శ్రీ శివ శంకర పొట్లబాతుని ("సహ-రుణగ్రహీత"), 5) శ్రీ పొట్లబాతుని ప్రకాష్ ("సహ-రుణగ్రహీత")	20.10.2022 and Rs.63,03,702,18	06.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి ఉప జిల్లా, మంగళగిరి మున్సిపాలిటీ, పాత మంగళగిరి పరిధిలోని 11వ వార్డు, సర్వే నం.130/ఎ1, సర్వే నం.119లో డోర్ నం.11-285/13/ఎ, అసెస్మెంట్ నం.1023016888, విస్తీర్ణం 145.2చ.గ.ల సైటు మరియు ఆర్.సి.సి.భవనముగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** రైస్ మిల్ యొక్క యజమానుల ఆస్తి, **దక్షిణం:** కవిత ఆస్తి, **ఉత్తరం:** పంచాల శివ మోహన్ రావు ఆస్తి, **పడమర:** జాయింట్ బజార్. గుంటూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలోని ఆర్‌సిసి భవనములో సైటు విస్తీర్ణం 145.2చ.గ.లు లేదా 121.986చ.మీ.ల సరిహద్దుల్లో మరియు ఎలక్ట్రిసిటీ కంజ్యూమర్ కనెక్షన్ మొ॥నవి.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు	డిమాండ్ నోటీసు మొత్తాలు & తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా స్థితి
3	ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	EARC TRUST SC 449	LVI-JSTH0000074566	1) శ్రీ మహ్మద్ రియాజ్ ("రుణగ్రహీత"), 2) శ్రీ మహ్మద్ సమీనా ("సహ-రుణగ్రహీత")	19.10.2022 and Rs.20,65,855,06	06.01.2023	భౌతిక స్వాధీనం

ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూర్ గ్రామం వద్దగల ఎస్ఆర్ఓ మంగళగిరి మరియు సర్వే నం.169/1, 169/1ఎ లో 209చ.గ.ల విస్తీర్ణంలో 34.83చ.గ.ల విడదీయలేని భాగం. **సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ముసనం నిర్మల కుమారి ఆస్తి, **పడమర:** తాడిబోయిన వేంకటేశ్వర రావు ఆస్తి, **ఉత్తరం:** బాతుల కనకదుర్గ ఆస్తి. పై పేర్కొన్నట్లుగా సైటు నిర్మాణము మరియు 925చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100చ.అ.ల పార్కింగు ఏరియాతోగల ప్లింతు ఏరియాతోసహా శ్రీ పద్మావతి రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాటు నం.301 మరియు **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడారు మెట్లు, లిఫ్టు, **దక్షిణం:** ఒపెను టు స్కై, **పడమర:** ఒపెను టు స్కై, **ఉత్తరం:** ఒపెను టు స్కై.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు	డిమాండ్ నోటీసు మొత్తాలు & తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా స్థితి
4	బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	EARC TRUST SC 449	H443HHL0174229, H443HLT0183034 H443VPL0183728	1) శ్రీ గంట కేశవ రావు ("రుణగ్రహీత"), 2) శ్రీమతి గంట దుర్గ ("సహ-రుణగ్రహీత")	12.10.2022 and Rs.27,12,438,67	06.01.2023	భౌతిక స్వాధీనం

ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూర్ గ్రామం వద్దగల ఎస్ఆర్ఓ మంగళగిరి మరియు సర్వే నం.169/1, 169/1ఎ లో 209చ.గ.ల విస్తీర్ణంలో 34.83చ.గ.ల విడదీయలేని భాగం. **సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ముసనం నిర్మల కుమారి ఆస్తి, **పడమర:** తాడిబోయిన వేంకటేశ్వర రావు ఆస్తి, **ఉత్తరం:** బాతుల కనకదుర్గ ఆస్తి. పై పేర్కొన్నట్లుగా సైటు నిర్మాణము మరియు 925చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100చ.అ.ల పార్కింగు ఏరియాతోగల ప్లింతు ఏరియాతోసహా శ్రీ పద్మావతి రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాటు నం.301 మరియు **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడారు మెట్లు, లిఫ్టు, **దక్షిణం:** ఒపెను టు స్కై, **పడమర:** ఒపెను టు స్కై, **ఉత్తరం:** ఒపెను టు స్కై.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు	డిమాండ్ నోటీసు మొత్తాలు & తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా స్థితి
6	ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ	EARC TRUST SC 449	LVIJSTH0000039862	1) శ్రీ సయ్యద్ ఉమర్ బాష ("రుణగ్రహీత"), 2) శ్రీమతి కూనపరెడ్డి మీనాక్షి సరోజా మౌనిక ("సహ-రుణగ్రహీత")	13.10.2022 and Rs.36,01,639,94	06.01.2023	లాంఛనప్రాయ స్వాధీనం

ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, పటమట సబ్-రిజిస్ట్రార్ ఏరియా, కానూరు గ్రామపంచాయతి, ఆర్ఎస్ నం.2/11, విస్తీర్ణం 271.7చ.గ.లు లేదా 227.16చ.మీ.లు, **ఆస్తికి సరిహద్దులు: తూర్పు:** 15అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వల్లూరు దానయ్య ఆస్తి, **పడమర:** సాలాపు రమేష్‌చే విక్రయించబడిన ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** కొలవెన్ను యేడుకొండలు ఆస్తి, పవన్ సాయి హైట్స్ అపార్టుమెంట్స్ లో డోర్ నం.18-131, మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3గల అసంపూర్తి ఫ్లాటు. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, పై సరిహద్దుల్లో అన్ని ఈసిమెంట్ మరియు అనుబంధ ఫిక్చర్స్‌తో 100చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 120చ.అ.ల ఉమ్మడి ఏరియాతో మొదటి అంతస్తులో 730చ.అ.ల విస్తీర్ణంల ప్లింత్ ఏరియా.

క్ర. సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	రుణ ఖాతా నంబరు	రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు	డిమాండ్ నోటీసు మొత్తాలు & తేది	స్వాధీనతా తేది	స్వాధీనతా స్థితి
8	ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్	EARC TRUST SC 449	LVI-JSTH0000045390	1) శ్రీ బలుసు సత్యనారాయణ ("రుణగ్రహీత"), 2. శ్రీమతి బలుసు దుర్గ ("సహ-రుణగ్రహీత")	13.10.2022 and Rs.32,28,093,47	06.01.2023	భౌతిక స్వాధీనం

ఆస్తి వివరణ: 150చ.గ.లు లేదా 125.42చ.మీ.ల విస్తీర్ణంతో పటమట సబ్-రిజిస్ట్రార్ పరిధిలో కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతి యొక్క విజిటిఎం యుడిఎ ఆర్ఎల్‌పి నం.249/01/జెఎ, ఫ్లాట్ నం.4&4ఎ, డోర్ నం.18-738, కానూరు గ్రామం& గ్రామపంచాయతి యొక్క ఆర్ఎస్ నం.187లోని ఆస్తి మొత్తం. **ఉత్తరం:** శృంగవరపు ఉమా ప్రవీణ్ ఆస్తి, **దక్షిణం:** తుమ్మల వంశికృష్ణ ఆస్తి, **తూర్పు:** 33అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** సాముదాయకాపు ల్యాండ్ ఆస్తి. అన్ని ఈసిమెంట్ హక్కులతో అసంపూర్తి స్థితిలో 30చ.అ.ల టూవీలర్ పార్కింగ్ ఏరియాతోసహా 579.50చ.అ.లు 130 ఉమ్మడి ఏరియా ప్లింత్ ఏరియాతో 18.75చ.గ.ల విస్తీర్ణంతో పటమట సబ్-రిజిస్ట్రార్ పరిధిలో కానూరు గ్రామం& గ్రామపంచాయతి వద్ద శిర్డి ఎంక్లేవ్ యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.బి. **సరిహద్దులు: ఉత్తరం:** ఒపెన్ టు స్కైవైపు బాల్కనీ, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** మెట్లు & ఉమ్మడి కారిడార్.

తేది: 09.01.2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆం.ప్ర. & తెలంగాణ — ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Ideas create, values protect | ASSET RECONSTRUCTION

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు ప్రకారం **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / కో-ఆబ్లిగెంట్స్** వారిని నోటీసులో తెలిపిన దిగువ పేర్కొనబడిన ఋణబకాయి మొత్తములను మరియు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

1.ఋణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు: (1) మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ భాగస్వామ్య సంస్థ, తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్: ఎ) శ్రీ కిరణ్‌కుమార్ నల్లక మరియు బి) శ్రీ అనిల్ కుమార్ పసుపులేటి, చిరునామా: C/o. శివరామ జిన్నింగ్ మిల్, డి.నెం. 8-211, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు, గుంటూరు-522003, **(2) శ్రీ కిరణ్‌కుమార్ నల్లక, తండ్రి: శ్రీ శివనాగేశ్వరరావు నల్లక, పార్టనర్: మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్,** హౌస్ నెం.5-58, నల్లకవారివీధి, ఏటుకూరు, గుంటూరు-522017, **(3) శ్రీ అనిల్ కుమార్ పసుపులేటి, తండ్రి: శ్రీ నరసింహారావు, పార్టనర్: మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్,** హౌస్ నెం.4-81, ఏటుకూరు, గుంటూరు-522017, **(4) శ్రీమతి జిడుగు శివజోత్స్న, భర్త: శ్రీ మార్కండేయులు జిడుగు,** హెచ్.నెం. 1-188, ఏటుకూరు, గుంటూరు-522001, **(5) శ్రీ శివనాగేశ్వరరావు నల్లక, తండ్రి: శ్రీ మస్తాన్‌రావు,** హౌస్ నెం.5-58, నల్లకవారివీధి, ఏటుకూరు, గుంటూరు-522003.

బ్రాంచి పేరు: గుంటూరు. డిమాండ్ నోటీసు తేది: 09-05-2022

బకాయిమొత్తం: రూ.1,84,88,421.51/- (అక్షరాల ఒక కోటి ఎనభై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై ఒకటి రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు) ఈ క్రింది విధముగా తెలుపబడిన వివరముల

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము (రూ.)	వడ్డీ రేటు (కాంపౌండెడ్ మంత్లీ)	వడ్డీ తేదీ నుండి
PSOD A/C No. 2557000600472401	రూ. 1,55,96,552.00	9.63%	01.05.2022
PSTL A/C No. 2557001801152901	రూ. 28,91,869.51	9.54%	01.05.2022
మొత్తం	రూ. 1,84,88,421.51		

స్వాధీనం తీసుకున్న తేది: 6 జనవరి 2023

స్వాధీనం తేదీనాటికి బకాయిమొత్తం: రూ.2,06,55,055.51/- (అక్షరాల రెండు కోట్ల ఆరు లక్షల యాభై ఐదు వేల యాభై ఐదు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు) ఈ క్రింది విధముగా తెలుపబడిన వివరములు.

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము (రూ.)	వడ్డీ తేదీ నుండి
PSOD A/C No. 2557000600472401	రూ. 1,75,35,079.00	01.01.2023
PSTL A/C No. 2557001801152901	రూ. 31,19,976.51	01.01.2023
మొత్తం బకాయి	రూ. 2,06,55,055.51	

+ వ్యయాలు.

స్థిరాస్తి యొక్క వివరణ: ఐటమ్ నెం.1) గుంటూరు, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, చర్చి దగ్గర, ఏటుకూరు గ్రామము, డి.నెం.106/6 నందు **శ్రీ శివ నాగేశ్వరరావు పేరునగల** 599.50 (318+281) చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఎ) విస్తీర్ణం: 318.00 చ॥గ॥ స్థలము (దస్తావేజు నెం.4584/2013): తూర్పు:** యన్.వెంకటరావు మరియు డి.శివన్నారాయణ యొక్క ఆస్తి; **దక్షిణం:** సొంత ఆస్తి; **పడమర:** యన్.శంకరరావు మరియు యన్.శివనాగేశ్వరరావు యొక్క ఆస్తి; **ఉత్తరం:** వాగు. **బి) విస్తీర్ణం: 281.00 చ॥గ॥ స్థలము (దస్తావేజు నెం. 317/2008): తూర్పు:** డి.శివన్నారాయణ, వై.రాములు మరియు ఐ పెద్దన్న యొక్క ఆస్తి; **దక్షిణం:** పంచాయతీ రోడ్డు; **పడమర:** ఇతరుల ఆస్తి; **అగ్ని పడమర:** యన్.శంకరరావు మరియు యన్.రామ కోటేశ్వరరావు యొక్క ఆస్తి; **అగ్ని ఉత్తరం:** యన్.మార్కండేయులు యొక్క ఆస్తి.

ఐటమ్ నెం.2) గుంటూరు, అనంతవరప్పాడు రోడ్డు, జిన్నింగ్ మిల్ దగ్గర, ఏటుకూరు, డి.నెం. 266 & 269 నందు **శ్రీ కిరణ్‌కుమార్ నల్లక పేరునగల** య॥ 049 సెంట్లు విస్తీర్ణము గల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** జిడుగు హరినాథ్‌బాబు యొక్క స్థలము; **దక్షిణం:** పసుపులేటి పాండురంగారావు చేత ఇమడాబత్తుని కృష్ణమూర్తికి అమ్మిన స్థలము; **తూర్పు:** పసుపులేటి నాగేశ్వరరావు యొక్క స్థలము; **పడమర:** రోడ్డు.

ఐటమ్ నెం.3) గుంటూరు, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు గ్రామము, డి.నెం. 266 నందు **శ్రీ కిరణ్‌కుమార్ నల్లక పేరునగల** 500 చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.ఎ1 ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** జిడుగు లలితాదేవి మరియు పద్మావతికి చెందిన స్థలము 104'-6"; **దక్షిణం:** మేడూరి మదన్‌మోహన్‌రావు మరియు కనకం నరసింహారావుకు చెందిన ఫ్లాట్ నెం.1బి, 104'-6"; **తూర్పు:** అమ్మకందారులచే వదిలివేయబడిన 25' వెడల్పుగల రోడ్డు 43'-3"; **పడమర:** ఇతరుల నుండి చలంచ్యాల శ్రీవీణకు అమ్మిన స్థలము.

ఐటమ్ నెం.4) గుంటూరు, ఏటుకూరు, బొద్దురాయి సెంటర్ దగ్గర, డోర్ నెం.4-69, డి.నెం. 130 నందు **శ్రీ కిరణ్‌కుమార్ నల్లక పేరునగల** 54.50 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** పసుపులేటి వెంకటజ్యోతి యొక్క స్థలము-42.6 అ॥; **దక్షిణం:** సుంకర వెంకటరావు యొక్క ఆస్తి-42.6 అ॥; **తూర్పు:** పసుపులేటి వీరయ్య యొక్క ఆస్తి 11.6 అ॥; **పడమర:** రోడ్డు-11.6 అ॥.

ఐటమ్ నెం.5) గుంటూరు జిల్లా, న్యూ గుంటూరు మునిసిపల్ లిమిట్స్, ఏటుకూరు గ్రామము, డి.నెం.119/1ఎ నందు **శ్రీమతి జిడుగు శివ జోత్స్న పేరునగల** 111.67 చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.17 స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.12, 35'-3"; **దక్షిణం:** ఫ్లాట్ నెం.18, 31'-9"; **తూర్పు:** తన్నీరు మల్లిఖార్జునరావు చేత ఇతరులకు అమ్మిన స్థలము 30'-3"; **పడమర:** 18' వెడల్పుగల రోడ్డు 30'.

నోట్: శ్రీ కిరణ్‌కుమార్ నల్లక టర్మ్‌లోన్ (పిఎస్‌టిఎల్/11486) క్రింద బ్యాంకుకు బకాయి చెల్లించాల్సి ఉంది. పేర్కొన్న ఖాతా కూడా NPA. బకాయి చెల్లించడంలో విఫలమైతే పేర్కొన్న ఖాతాలో రికవరీ కోసం కొనసాగే హక్కు బ్యాంకుకు కలదు.

2.ఋణగ్రహీతలు/తనఖాదారులు/కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు: (1) మెస్సర్స్ విజయ చంద్రాన్ సీడ్స్, తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: శ్రీమతి యన్‌బి రాణి ప్రభాకర్, చిరునామా: నెం. 5-87-47/4, 6వ లైను, చంద్రమౌళినగర్, గుంటూరు-522003. **(2) శ్రీమతి యన్‌బి రాణి ప్రభాకర్, భర్త: శ్రీ ప్రభాకర్‌రావు యన్‌యల్, (3) శ్రీ ప్రభాకర్ రావు యన్ యల్, తండ్రి: శ్రీ యన్.గోపాలరావు,** నెం. 2 మరియు 3 చిరునామా: డి.నెం.1-9-4/A, ఫణీంద్ర గ్రాండ్ అపార్ట్‌మెంట్, యస్‌వియన్ కాలనీ, గుజ్జనగుండ్ల, గుంటూరు-522003. **(4) శ్రీమతి పుష్పవతి యన్, భర్త: శ్రీ యన్.గోపాలరావు,** చిరునామా: ముత్తూరు గ్రామము, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522003. **(5) శ్రీ దుర్గా భవాని సూదిరెడ్డి, తండ్రి: శ్రీ ప్రభాకర్‌రావు యన్ యల్,** చిరునామా: డి.నెం.50-90-64/2, చంద్రమౌళినగర్, గుంటూరు-522003.

బ్రాంచి పేరు: గుంటూరు. డిమాండ్ నోటీసు తేది: 11-10-2021

బకాయిమొత్తం: రూ.2,99,11,886.11/- (అక్షరాల రెండు కోట్ల తొంభైతొమ్మిది లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయలు మరియు పదకొండు పైసలు) ఈ క్రింది విధముగా తెలుపబడిన వివరముల

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము (రూ.)	వడ్డీ రేటు (కాంపౌండెడ్ మంత్లీ)	వడ్డీ తేదీ నుండి
PS(SSI)ODA/C No. 2557000700085301	రూ. 2,81,16,055.11	13.08%	01.10.2021
PSTL A/C No. 2557001400058301	రూ. 17,95,831.00	13.04%	29.09.2021
మొత్తం	రూ. 2,99,11,886.11		

స్వాధీనం తీసుకున్న తేది: 5 జనవరి 2023

స్వాధీనం తేదీనాటికి బకాయిమొత్తం: రూ.3,77,14,708.11/- (అక్షరాల మూడు కోట్ల డెబ్బైఏడు లక్షల పద్నాలుగు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు పదకొండు పైసలు) ఈ క్రింది విధముగా తెలుపబడిన వివరములు.

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము (రూ.)	వడ్డీ తేదీ నుండి
PS(SSI)ODA/C No. 2557000700085301	రూ. 3,54,46,314.11	01.01.2023
PSTL A/C No. 2557001400058301	రూ. 22,68,394.00	29.12.2022
మొత్తం బకాయి	రూ. 3,77,14,708.11	

+ వ్యయాలు.

సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి యొక్క వివరణ: ఐటమ్ నెం.3) గుంటూరు, రామచంద్రాపుర అగ్రహారం, బ్లాక్ నెం.27, పట్టా నెం.1053, డి.నెం.51/2ఎ నందు **శ్రీమతి యన్‌బి రాణి ప్రభాకర్ పేరునగల** 401.3/9 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము ఫ్లాట్ నెం. 14 & 15 నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** కొత్తమాసు వెంకటేశ్వర్లు యొక్క ఫ్లాట్ నెం.16 - 45అ॥; **దక్షిణం:** బొద్దులూరి అప్పయ్య యొక్క ఫ్లాట్ నెం.23 - 80అ॥; **పడమర:** తిరివీధి వెంకటరత్నం యొక్క ఫ్లాట్ నెం.13 - 45అ॥; **ఉత్తరం:** 20 అ॥ వెడల్పుగల రోడ్డు - 80అ॥.

ఐటమ్ నెం.4) గుంటూరు, తురకపాలెం రోడ్డు దగ్గర, నల్లపాడు, డి.నెం.319 నందు **శ్రీమతి యన్‌బి రాణి ప్రభాకర్ పేరునగల** 200.00 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము ఫ్లాట్ నెం.364 నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.363 - 53అ॥; **దక్షిణం:** ఫ్లాట్ నెం.365 - 53అ॥; **తూర్పు:** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 34'; **పడమర:** ఫ్లాట్ నెం.353 - 34'.

ఐటమ్ నెం.5) గుంటూరు, ప్రస్తుతము న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, గోరంట్ల, డి.నెం.257/1E, సాయి అర్జున్ II ఫేజ్, జనచైతన్య లేఅవుట్ ఫ్లాట్స్ నందు **శ్రీ దుర్గా భవాని సూదిరెడ్డి పేరునగల** 480.00 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీస్థలము ఫ్లాట్ నెం.679 నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.691 - 54అ॥; **దక్షిణం:** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 54'; **తూర్పు:** ఫ్లాట్ నెం.680 - 80'; **పడమర:** ఫ్లాట్ నెం.678 - 80'.

ఐటమ్ నెం.6) గుంటూరు, రామచంద్రాపురం అగ్రహారం, ఆర్.యస్.డి.నెం.51/2ఎ, పాత డి.నెం.9/2, సమీప డోర్ నెం.25-18-115 నందు **శ్రీ దుర్గా భవాని సూదిరెడ్డి పేరునగల** 276.22 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీస్థలము ఫ్లాట్ నెం.5 నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** పొనుగంటి గోపాల స్వామి యొక్క ఫ్లాట్ నెం.6 - 65'; **దక్షిణం:** రోడ్డు 38'3"; **పడమర:** ఉల్లి సాంబ్రాజ్యం యొక్క ఫ్లాట్ నెం.4 - 65'; **ఉత్తరం:** చిమటా వీరభద్రరావు మరియు శనక్కాయల రామానుజమ్మ నుండి ఇతరులకు అమ్మిన ఫ్లాట్ 38'3".

ఐటమ్ నెం.7) గుంటూరు, గోరంట్ల చెరువు దగ్గర, డి.నెం.183 నందు **శ్రీ దుర్గా భవాని సూదిరెడ్డి పేరునగల** 240 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము ఫ్లాట్ నెం.1697 నకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.1690 - 36'; **దక్షిణం:** ఫ్లాట్ నెం.1698 - 60'; **పడమర:** 33' వెడల్పుగల రోడ్డు - 36'; **ఉత్తరం:** ఫ్లాట్ నెం.1696 - 60'.

కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్-8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తులను పైన పేర్కొనబడిన **తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని** రుణగ్రహీతకు, తనఖాదారుకు, కో-ఆబ్లిగెంట్స్‌కు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను, తనఖాదారులను మరియు కో-ఆబ్లిగెంట్స్‌ను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన పైన పేర్కొనబడిన బకాయి మొత్తం బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. **(సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము).**

ప్రదేశము : గుంటూరు — సం/- చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

బాధ్యతలను స్వీకరిస్తున్న ప్రసాదరాజు

'నన్నయ' ఇన్‌ఛార్జి విసిగా ప్రసాదరాజు

ప్రజాశక్తి - రాజానగరం(తూర్పుగోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో ఉన్న ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి విసిగా డాక్టర్ జివిఆర్ ప్రసాదరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ విసిగా ఉన్న మొక్కా జగన్నాథరావు ఈ నెల ఏడున ఉద్యోగ విరమణ పొందారు. దీంతో కాకినాడ జెఎన్‌టియు ఉపకులపతిగా ఉన్న జివిఆర్ ప్రసాదరాజుకు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన సోమవారం యూనివర్సిటీలో బాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ అందరి సమన్వయంతో విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

హక్కులను కాలరాస్తున్న వైసిపి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-విజయనగరం కోట

ప్రతిపక్షాల, ప్రజాసంఘాల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. జిఒ ఒకటిపై ప్రతిపక్షాలన్నీ కలిసి పోరాటం చేస్తాయని తెలిపారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతి రాజును సోమవారం ఆయన బంగ్లాలో రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై ఇద్దరూ చర్చించారు. అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. అశోక్‌తో తనకు ఎప్పటి నుంచో మంచి అనుబంధం ఉందని, అందువల్లే ఆయనను కలుసుకున్నానని తెలిపారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారని, మంత్రులు సైతం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జిఒ నంబరు ఒకటితో రాష్ట్రంలో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలకు జిఒ ఒకటి గురించి అర్థం కావడం లేదంటూ బొత్స సత్యనారాయణ మాట్లాడుతున్నారని, తమకు క్లాసుపెట్టి మంత్రి వివరిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. బొత్సకు ఏ విషయంలోనూ సరిగా మాట్లాడడం చేతకాదని విమర్శించారు. వైసిపి దుర్మార్గాలపై పోరాటం ఆగదని తెలిపారు.

ముస్లిముల సంక్షేమం పట్టని ప్రభుత్వాలు

- అవాజ్ రాష్ట్ర మహాసభలో వక్తలు
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సుభాన్, చిష్టీ

మాట్లాడుతున్న ఎం.ఎ.గపూర్

ప్రజాశక్తి- గుంటూరు

అవాజ్ రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.ఎ.సుభాన్, ఎం.ఎ.చిష్టీ ఎన్నికయ్యారు. గుంటూరులోని లాల్‌జాన్ బాషా షాధీఖానాలో రెండు రోజులపాటు జరిగిన ఆవాజ్ రాష్ట్ర రెండో మహాసభ సోమవారం ముగిసింది. ఎండి.ముర్తుజా ప్రాంగణంలో జరిగిన ఈ మహాసభలో మొత్తం 30 మందితో రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటైంది. ఉపాధ్యక్షులుగా ఎస్ఎకె జిలానీ, షేక్ అబుబకర్, సహాయ కార్యదర్శులుగా షేక్ యాజ్‌దాని, కోశాధికారిగా ఎం.ఎ.ఎ.అష్రఫ్ ఎన్నికయ్యారు. ఎస్.ఎ.సుభాన్, ఎస్.కె జిలానీ, అష్రాఫ్, రషీద్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన మహాసభలో ఆవాజ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నవరత్నాల్లో మైనార్టీలకు ఒక్క పథకమూ లేదని, పాత పథకాలన్నీ రద్దు చేసిందని విమర్శించారు. సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. డైట్ కాలేజీల్లో ఉర్దూ బోధనకు అధ్యాపకులు లేరని, ఉర్దూ విద్యకు జూనియర్ కాలేజీలు లేవని తెలిపారు. ముస్లిములకు కొన్ని పదవులిచ్చినంత మాత్రాన సామాజిక న్యాయం రాదని, వారి ఆర్థిక, సాంఘిక జీవనంలో మార్పులు వచ్చే చర్యలు చేపట్టాలని అన్నారు. ఉర్దూ అకాడమీకి, వక్ఫ్ బోర్డుకు ఛైర్మన్లను నియమించాలని, మైనార్టీ ఫైనాన్స్ కమిషన్‌కు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి ఇద్దరూ ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదన్నారు. రాబోయే కాలంలో ముస్లిముల సంక్షేమం, భద్రత కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ ముస్లిం మైనార్టీలు వెనుకబడి ఉన్నారన్నారు. ఇప్పటికీ 22 శాతం ముస్లిం పిల్లలు విద్యకు దూరంగా ఉన్నారని, బాల కార్మికుల్లో వారే అధికమని తెలిపారు. ముఖ్యంగా ముస్లిం మహిళల్లో విద్య అతి తక్కువగా ఉందన్నారు. ఉపాధి రంగంలో 98 శాతం మంది కనీస వేతనాలులేని అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని, 63 శాతం మందికి సొంత భూమిలేదని, 45 శాతం మంది అద్దె ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. ముస్లిముల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించట్లేదన్నారు.

కేంద్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రద్దు చేయడం దుర్మార్గమని తెలిపారు. దీనివల్ల మైనార్టీలు విద్యకు పూర్తిగా దూరమవుతారన్నారు. దేశంలో ముస్లిముల సాంస్కృతిక అంశాలపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హిజాబ్ వివాదం వల్ల కర్ణాటకలో 40 వేల మంది బాలికలు విద్యకు దూరమయ్యారని తెలిపారు.

పలు తీర్మానాలు ఆమోదం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలపై భౌతిక, సాంస్కృతిక దాడులు ఆపాలని, రాష్ట్ర ప్రభుత్వం ముస్లిములకు సబ్సిడీ రుణాలు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య వంటి పథకాలను పునరుద్ధరించాలని మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాలను ఆమోదించింది. ఉర్దూ భాషను రాష్ట్రంలో రెండో అధికార భాషగా అభివృద్ధి చేస్తామని 2019లో ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు రద్దు చేసిన స్కాలర్‌షిప్‌లను, ఫెలోషిప్‌లను తిరిగి పునరుద్ధరించాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ఉపా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, మైనార్టీల సంక్షేమానికి సబ్‌ప్లాన్ చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలని, వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని పేద ముస్లిముల కోసం వినియోగించాలని తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది. బడ్జెట్ కేటాయించి కర్నూలులోని ఉర్దూ యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని, శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసింది.

త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రజని

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తున్నామని, త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను ప్రారంభించనున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. విశాఖలోని వియంఆర్‌డిఎ ఎరీనాలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబుతో కలిసి సోమవారం ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, విలేజ్ హెల్త్ క్లినిక్స్, అర్బన్ హెల్త్ క్లినిక్స్, వెక్టర్ కంట్రోల్ హైజీన్ మెజర్స్, ఎపిడమిక్ డిసీజ్ సర్వేలన్స్, ఎన్‌సిడి సర్వే, ముఖ హాజరు విధానం, హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ ట్రాన్స్‌పోర్టేషన్, డ్రగ్స్, సర్జికల్ బడ్జెట్ కేటాయింపు, ఎన్‌యుహెచ్‌ఎం, ఆర్‌సిహెచ్ నమోదు, ప్రసవాలు, జెఎస్‌వై చెల్లింపులు, రక్తహీనత తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రి రజని మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి వైద్య శాఖలో వంద శాతం వైద్య సిబ్బందిని నియామకాలు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో 47 వేల మంది సిబ్బందిని భర్తీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా మందుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా రాష్ట్ర ప్రజలకు సంతృప్తికర స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు.

ఉపకారవేతనాలు పొందిన విద్యార్థులతో గవర్నర్ విశ్వభూషన్

విద్యతోనే ఆర్థిక, సాంఘిక అభివృద్ధి

- రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్
- కౌండిన్య ట్రస్టు ద్వారా స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్య ద్వారానే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందుతారని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కౌండిన్య ఐఎఎస్ అకాడమీని సోమవారం గవర్నర్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన అర్హులైన పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఒక వ్యక్తి మంచి విద్యాధికునిగా మారినప్పుడు గణనీయమైన ఆదాయార్జనతో పేదరికం నుండి బయటపడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. నూతన విద్యావిధానం ద్వారా రాబోయే దశాబ్దాల్లో భారతదేశాన్ని విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చగలదని పేర్కొన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కొన్నేళ్లుగా సుమారు 4,500 మంది పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.96 లక్షల ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో అర్హులైన బలహీన వర్గాల విద్యార్థులకు శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన కౌండిన్య ఐఎఎస్ అకాడమీ ఔత్సాహిక విద్యార్థులకు మేలు చేకూర్చుతుందన్నారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన పేద గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, యాత, శ్రీశైన ఇతర నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి 450 మంది విద్యార్థులకు రూ. 18 లక్షలను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ,ట్రస్టు వ్యవస్థాపకులు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఇవి నారాయణ, వాణిజ్య పన్నుల శాఖ మాజీ అదనపు కమిషనర్ వై సత్యనారాయణ, ఆర్‌డిఒ ప్రభాకర్ రెడ్డి, పెదకాకాని తహశీల్దారు రత్నం, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత సామాజిక తరగతికే సిఎం పెద్దపీట

- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలపై వైసిపి చూపుతోన్న ప్రేమ పెద్ద బూటకమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాల్లో రెడ్డి సామాజిక తరగతికి చెందిన వారికి వైస్ ఛాన్సలర్ పదవులు ఇవ్వడం ద్వారా జగన్ తన అగ్రకుల ఆధిపత్యాన్ని చాటుకున్నారని విమర్శించారు. మాటల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పడం, చేతల్లో మాత్రం తన సామాజిక తరగతికి పెద్దపీట వేయడం పరిపాటిగా మారిందని, ఇతర పదవుల్లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలందరినీ డమ్మీలా మార్చి కేవలం తన సామాజిక తరగతి నాయకులతోనే వీరందరిపై పెత్తనం చేయిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా బడుగులు, బలహీనులు, మైనారిటీలు, సామాన్యులపై దాడులు పెరిగాయన్నారు. వీరి ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. బ్రిటిష్ పాలనను గుర్తు చేస్తూ సిఎం జగన్ పాలన చేస్తున్నారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, తదితరలు పాల్గొన్నారు.

నాయకులను ఈడ్చుకెళ్తున్న పోలీసులు

మహిళా కార్మికులను అరెస్టు చేసి వ్యాన్ ఎక్కిస్తున్న పోలీసులు

సమస్యలపై జివిఎంసి కార్మికుల ధర్నా

243 మంది అరెస్టు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

జివిఎంసిలో 482 పోస్టుల్లో మున్సిపల్ కార్మికుల వారసులను నియమించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి కార్మికులు సోమవారం ఒక్కరోజు టోకెన్ సమ్మె నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించేందుకు కార్మికులు భారీగా తరలిరాగా పోలీసులు 243 మందిని అరెస్టు చేసి పలు పోలీసు స్టేషన్లకు తరలించారు. దీంతో కెజిహెచ్ వద్ద, కలెక్టరేట్ ఆవరణలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పలు మార్గాల గుండా వస్తున్న కార్మికులను పోలీసులు ఎక్కడికక్కడ బలవంతంగా ఈడ్చుకువెళ్లి వ్యాన్లలో ఎక్కించారు. ఈ క్రమంలో పలువురు గాయపడ్డారు. అరెస్టయిన వారిలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు జి సుబ్బారావు, అధ్యక్షులు టి నూకరాజు, కార్యదర్శి ఉరుకూటి రాజు తదితులు ఉన్నారు. ఈ సందర్భంగా కుమార్, వెంకట రెడ్డి మాట్లాడుతూ ఖాళీ పోస్టులను కార్మికుల వారసులకే కేటాయించకపోతే నిరవధిక సమ్మెకైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఉద్యమాలను నిర్బంధాలతో ఆపలేరన్నారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇచ్చిన టోకెన్ సమ్మె పిలుపులో పారిశుధ్య కార్మికులు, యుజిడి, పార్కుల కార్మికులు, క్లాప్ వాహన డ్రైవర్లు, వెటర్నరీ, నీటి సరఫరా కార్మికులు పాల్గొని విజయవంతం చేసినట్టు వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాకు అనుమతి ఇచ్చి తీరా వచ్చిన వారిని పోలీసులు అరెస్టులు చేసి నిర్బంధించడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు ఓ ప్రకటనలో ఖండించారు.

పాదయాత్రకు బయలుదేరిన శ్రీనివాసులను అడ్డుకుంటున్న పోలీసులు

రాయదుర్గంలో 'కాలవ' పాదయాత్ర భగ్నం

ప్రజాశక్తి- రాయదుర్గం

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు చేస్తోన్న ఇసుక, సహజ సంపద దోపిడీ అరికట్టాలని కోరుతూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం తలపెట్టిన పాదయాత్రను పోలీసులు భగ్నం చేశారు. బొమ్మనహాళ్ మండలం ఉద్దేహల్ నుంచి తిమ్మాపురం హగరి నది వరకు నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టనున్నట్లు కాలవ శ్రీనివాసులు శనివారం ప్రకటించారు. శాంతిభద్రతల నేపథ్యంలో పాదయాత్రకు అనుమతి లేదంటూ కళ్యాణదుర్గం డిఎస్‌పి బి.శ్రీనివాసులు తెలియజేశారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను పాదయాత్ర చేసి తీరుతానంటూ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం రాయదుర్గంలోని తన ఇంటి నుంచి పాదయాత్రకు సిద్ధమయ్యారు. అప్పటికే ఆయన నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టారు. పాదయాత్రకు అనుమతి లేదని కాలవ శ్రీనివాసులను గృహ నిర్బంధం చేశారు. దీంతో ప్రహరీ దూకి వెళ్లేందుకు ఆయన ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని శ్రీనివాసులును అడ్డుకున్నారు. బలవంతంగా ఆయన్ను ఇంట్లోకి తీసుకెళ్లారు. ఈ సమయంలో పోలీసులు, టిడిపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. ప్రజల హక్కులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం యథేచ్ఛగా హరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం నియోజక వర్గంలో వైసిపి నాయకులు ఇసుక దోపిడీకి పాల్పడుతూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారన్నారు. ఇది ప్రజలకు తెలియజేసేందుకు తాను పాదయాత్ర చేపడితే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఇలాంటి నియంతృత్వ, దోపిడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

గోల్డ్‌మాన్ సాచ్స్‌లో 3200 ఉద్యోగాలకు కోత

వాషింగ్టన్ : అమెరికన్ కంపెనీల్లోని ఉద్యోగాలు గాల్లో దీపంలా మారాయి. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో గతేడాది నుంచి ఉద్వాసనాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా న్యూయార్క్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ ఈ వారంలో దాదాపు 3,200 ఉద్యోగులకు ఉద్వాసన పలికనుందని బ్లూమ్‌బర్గ్ రిపోర్టు చేసింది. గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో అస్థిరత ఫలితంగా కార్పొరేట్ ఒప్పందాల్లో భారీ మందగమనం ఏర్పడింది. ఫలితంగా ఖర్చుల్ని తగ్గించుకునే పేరుతో ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీ చేసినట్లు సమాచారం. తొలగింపులు ఉంటాయని ఆ కంపెనీ ప్రకటిస్తున్నప్పటికీ.. సంఖ్య చెప్పడంలో, స్పష్టత నివ్వడానికి నిరాకరించింది. సంస్థలోని కోర్ ట్రేడింగ్, బ్యాంకింగ్ యూనిట్ల నుంచి ఉద్యోగులను తొలగించనున్నట్లు గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ పేర్కొంది. ప్రస్తుత సిఇఒ డేవిడ్ సోలోమన్ నేతృత్వంలో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2018 నుంచి 34 శాతం పెరిగింది. 2022 సెప్టెంబరు 30 నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 49,000కు చేరింది. కంపెనీ నిర్వహిస్తున్న వివిధ వ్యాపారాల్లో ఆదాయాలు పడిపోవడం, బ్యాంకింగ్ రంగంలోకి ప్రవేశించేందుకు అధికంగా ఖర్చు చేయడం సహా ఆర్థిక అస్థిర పరిస్థితుల కారణంగా వ్యయాల్ని నియంత్రించుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని కంపెనీ ఇటీవల పేర్కొంది. ఈ పరిణామాల కారణంగా కంపెనీ లాభాలు 46 శాతం పడిపోయిందని సమాచారం. ఈ క్రమంలోనే వేలాది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతుందని తెలుస్తోంది.

కొచ్చర్ దంపతులకు బెయిల్



ముంబయి : వీడియోకాన్ గ్రూపు ఛైర్మన్‌తో కుమ్మక్కై, నిబంధనలకు విరుద్ధంగా ఆ సంస్థకు భారీగా రుణాలిచ్చిన క్విడ్‌ప్రోకో కేసులో అరెస్ట్ అయినా ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు బెయిల్ లభించింది. బాంబే హైకోర్టు సోమవారం కొచ్చర్ దంపతులకు బెయిల్‌ను మంజూరు చేసింది. వారిని జైలు నుంచి విడుదల చేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. చట్టానికి అనుగుణంగా కొచ్చర్ దంపతుల అరెస్టు జరగలేదని కోర్టు అభిప్రాయపడింది. 2022 డిసెంబరు 23న కొచ్చర్ దంపతులను సిబిఐ అరెస్ట్ చేయగా.. సిబిఐ న్యాయస్థానం జ్యుడిషియల్ కస్టడీ విధించింది. కాగా.. తమను అక్రమంగా అరెస్టు చేశారని.. బెయిల్ మంజూరు చేయాలని బాంబే హైకోర్టును ఆశ్రయించడంతో వారికి తాజాగా ఉపశమనం లభించింది.

మెటా ఇండియాలో చేరిన వికాస్ పురోహిత్

న్యూఢిల్లీ : ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృసంస్థ మెటా ఇండియాలోని ఓ విభాగానికి హెడ్‌గా వికాస్ పురోహిత్‌ను నియమించింది. మెటా ఇండియా గ్లోబల్ బిజినెస్ గ్రూపు డైరెక్టర్‌గా వికాస్‌ను ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఆయన స్ట్రాటజీ డెలివరీ విభాగాలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. మెటాలో చేరకముందు టాటా క్లిక్ సిఇఒగా వికాస్ సేవలందించారు. టాటా క్లిక్, అమెజాన్, రిలయన్స్ బ్రాండ్స్, ఆధిత్య బిర్లా గ్రూపు, టమ్మీ హిల్ ఫైగర్ వంటి సంస్థల్లో 20ఏళ్లకు పైగా సీనియర్ బిజినెస్, సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో కీలకంగా వ్యవహరించిన అనుభవం ఆయనకు ఉంది.

అమూల్ ఎండి ఆర్ఎస్ సోదికి ఉద్వాసన

న్యూఢిల్లీ : పాలు, పాల పదార్థాలను విక్రయించే అమూల్‌కు చెందిన మాతృసంస్థ గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జిసిఎంఎంఎఫ్) ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ఎస్ సోదిని అనుహ్యంగా తొలగించింది. తక్షణమే సోదిని ఆ హోదా నుంచి తప్పిస్తూ జిసిఎంఎంఎఫ్ బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నుంచే తాత్కాలిక మేనేజింగ్ డైరెక్టర్‌గా జయన్ మెహతాను నియామకానికి బోర్డు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో సోది కార్యాలయాన్ని సైతం సీల్ చేయడంతో అనేక అనుమానాలకు దారి తీస్తుంది. కాగా అనుహ్యంగా సోది తొలగింపునకు గల కారణాలను ఫెడరేషన్ వెల్లడించకపోవడం గమనార్హం. 2010 నుంచి అమూల్ ఎండిగా సోధి పని చేస్తున్నారు.

ఎంజి మోటార్స్ నుంచి కొత్త నెక్స్ జెన్ హెక్టార్

హైదరాబాద్ : ఎంజి మోటార్ ఇండియా కొత్తగా తన నెక్స్ జెన్ హెక్టార్‌ను ఆవిష్కరించింది. డ్రైవింగ్ కంఫర్ట్, ఇంటీరియర్ ఫీచర్స్ సహా అనేక నూతన టెక్నలాజీలతో దీన్ని రూపొందించినట్లు ఆ కంపెనీ తెలిపింది. ఇది అపూర్వమైన చోదక, వినియోగ అనుభవాన్ని అందిస్తుందని ఆ కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. 5, 6, 7 సీట్ల సామర్థ్యం వేరియంట్లలో ఇది లభించనుందని తెలిపింది. 2019లో విడుదల చేసిన దీని తొలి మోడల్‌కు ఇప్పటి వరకు విశేష స్పందన లభిస్తుందని ఎంజి మోటార్ ఇండియా ఎండి రాజీవ్ ఛబా పేర్కొన్నారు. నెక్స్-జెన్ హెక్టర్ ఇప్పుడు 100 వాయిస్ కమాండ్‌లతో సహా 75 కన్నా ఎక్కువ అనుసంధానమైన ఫీచర్లను కలిగి ఉందన్నారు. కాగా.. దీని ధరను వెల్లడించలేదు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బాబు మాదిగ మాట్లాడారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ విద్యార్థులు ఉన్నత చదువుల్లో, ఉద్యోగోన్నతుల్లో రిజర్వేషన్ కోల్పోతున్నారన్నారు. కుల గణాంకాల ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని, అసైన్‌మెంట్ కమిటీల ద్వారా పేద మహిళలకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదవ తరగతి నుంచి ఆపై చదువులు చదువుకునే విద్యార్థులకు రూ.10 లక్షల వరకు ఉచిత బీమా పథకం ప్రవేశపెట్టాలన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీలో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక బోధన సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరిస్తారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల దానియేలు, జిల్లా అధికార ప్రతినిధి అట్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపాటి సాల్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి పూనూరి నరేంద్ర పాల్గొన్నారు.

టిసిఎస్‌లో తగ్గిన 2,197 మంది ఉద్యోగులు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన వాటాదారులకు బంఫర్ డివిడెండ్ ప్రకటించగా.. మరోవైపు ఆ సంస్థలో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో కంపెనీ నికర ఉద్యోగుల సంఖ్యలో 2,197 తగ్గారని.. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,13,974గా ఉందని ఆ కంపెనీ తెలిపింది. ఇదే విషయమై రెగ్యూలేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. గడిచిన పది త్రైమాసికాల్లో కంపెనీ నికర ఉద్యోగుల తగ్గుదల చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. గడిచిన క్యూ3లో కంపెనీ నికర లాభాలు 11 శాతం పెరిగి రూ.10,846 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో రెవెన్యూ 19.1 శాతం వృద్ధితో రూ.58,229 కోట్లుగా నమోదయ్యింది. మూడో మధ్యంతర డివిడెండ్ కింద రూ.8 ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై స్పెషల్ డివిడెండ్ రూ.67ను కలుపుకుని మొత్తం రూ.75 చెల్లించడానికి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

కతువా కేసులో నిందితుడిపై అభియోగాలు నమోదు

న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్‌లోని కతువాలో 2018లో 8ఏళ్ళ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య కేసులోని నిందితుడికి గతేడాది నవంబరుతో మైనారిటీ తీరిందని సుప్రీం కోర్టు ప్రకటించడంతో అతనిపై అభియోగాలు నమోదు చేశారు. శుభమ్ సంగ్రాపై హత్య, అత్యాచారం, కిడ్నాప్, అక్రమంగా నిర్బంధించడంతో సహా వివిధ సెక్షన్ల కింద జమ్మూ కాశ్మీర్ పోలీసుల క్రైం బ్రాంచ్ విభాగం ఛార్జిషీట్ దాఖలు చేసింది. కతువాలోని సెషన్స్ కోర్టులో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు చార్జిషీట్‌ను అందచేశారు. దీనిపై ఈ నెల 24న విచారణ జరగనుంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో విచారణ చేపట్టనున్నారు. చార్జిషీట్ దాఖలు చేయకుండా క్రైం బ్రాంచి అధికారులను కొందరు లాయర్లు అడ్డుకోవడంతో కతువా నుండి పఠాన్‌కోట్‌కు ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు 2018 మే 7న బదిలీ చేసింది. రోజువారీ విచారణ జరగాలని ఆదేశించింది. గిరిజన సంచార తెగకు చెందిన చిన్నారిని కిడ్నాప్ చేసి నాలుగురోజుల పాటు సామూహికంగా అత్యాచారం చేసి, తర్వాత హతమార్చిన ఘటన 2018లో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది.

విదేశాల్లో ఉన్న కుమార్తెతో మాట్లాడేందుకు అనుమతించండి

- సుప్రీంకోర్టును కోరిన గౌతమ్ నవ్‌లఖా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విదేశాల్లో ఉన్న తన కుమార్తెతో మాట్లాడేందుకు అనుమతించాలని సుప్రీంకోర్టును సామాజిక కార్యకర్త గౌతమ్ నవ్‌లఖా కోరారు. దీనికి ఎన్ఐఎ స్పందనను సుప్రీంకోర్టు కోరింది. సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం గౌతమ్ నవ్‌లఖా హౌస్ అరెస్ట్ మధ్యంతర ఉత్తర్వులను ఫిబ్రవరి 17 వరకు పొడిగించింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్ వి రాజు అందుబాటులో లేకపోవడంతో విచారణను వాయిదా వేసింది. నవ్‌లఖా తరపున సీనియర్ న్యాయవాది నిత్యా రామకృష్ణన్ వాదిస్తూ, ఆయన కుమార్తె విదేశాల్లో నివసిస్తోందని, ఆమె నుండి కాల్ వస్తే అనుమతి ఇవ్వాలని కోరారు. నవంబర్ 18న నవ్‌లఖాను గృహ నిర్బంధంలో ఉంచాలని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానం, గృహ నిర్బంధంలో ఉంచే భవనం వద్ద కొన్ని అదనపు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అప్పటి నుంచి నవ్‌లఖా గృహనిర్బంధాన్ని సుప్రీం కోర్టు పొడిగిస్తోంది.

అత్యాచార కేసులో రాజీకి హైకోర్టు అనుమతి

ప్రజాశక్తి- అమరావతి

అత్యాచార కేసులో హైకోర్టు అరుదైన ఉత్తర్వులను జారీ చేసింది. ఇరుపక్షాలు రాజీ చేసుకునేందుకు అనుమతిచ్చింది. యువతి ఫిర్యాదు మేరకు యువకుడిపై పోలీసులు పెట్టిన కేసును రద్దు చేసింది. తనను దూరంగా పెట్టి మరో యువతిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమైన యువకుడిపై యువతి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విశాఖ జిల్లా గాజువాక పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేస్తూ జస్టిస్ రావు రఘునందన్‌రావు ఇటీవల తీర్పు చెప్పారు. అత్యాచారం, మోసం ఇతర సెక్షన్లు, ఎస్సీ,ఎస్టీ నిరోధక చట్టం కింద పెట్టిన కేసుల్ని కొట్టేయాలని యువకుడు రిట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉండగా, తాము కేసును రాజీ చేసుకోవాలని భావిస్తున్నట్లుగా యువతి అనుబంధ పిటిషన్ వేశారు. పెళ్లి చేసుకోనని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశానని, తమ మధ్య వివాదం పరిష్కారమైందని తెలిపారు. కేసు విచారణలో భాగంగా యువతీయువకులు హైకోర్టుకు హాజరయ్యారు. ఆవేశంలో కేసు పెట్టినట్లు ఆమె చెప్పారు.

మోడీది హిట్లర్ వ్యూహం...

- సమైక్య పోరాటమే మార్గం
- ఐద్వా బహిరంగ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్

మల్లు స్వరాజ్యం నగర్ (తిరువనంతపురం) నుండి ప్రజాశక్తి ప్రతినిధి

ప్రజలను చీల్చే నరేంద్రమోడీ హిట్లర్ వ్యూహాన్ని సమైక్య పోరాటాలతోనే ప్రతిఘటించాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. ఐద్వా జాతీయ మహాసభ ముగింపు సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక మల్లు స్వరాజ్యం నగర్ (పుత్తరి కండం) మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఐద్వా నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన పికె శ్రీమతి అధ్యక్షతన జరిగిన సభకు పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా పినరయి విజయన్ మాట్లాడుతూ మైనారిటీలను, కమ్యూనిస్టులను అంతమొందించాలన్న హిట్లర్ వ్యూహమే దేశంలో అమలుజరుగుతోందన్నారు. ఈ అణచివేత వ్యూహంలో భాగంగానే పితృస్వామ్య భావజాలాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మహిళలపై హింసకు పాల్పడుతున్న వారిని కూడా కాపాడటం, తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నా పట్టించుకోకపోవడం దీనికి నిదర్శనమని చెప్పారు. ఈ చర్యల ద్వారా అధికార పీఠాన్ని మరింత పదిలం చేసుకోవడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. 'సమానత్వం కోసం ఐక్యంగా పోరాడదాం' అన్న నినాదంతో ఐద్వా మహాసభ జరుగుతుంటే, దీనికి భిన్నంగా ప్రజలను విభజించడానికి బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. మహిళల భద్రత, లింగ సమానత్వాన్ని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బిల్కిస్ బాను కేసును ప్రస్తావించారు. మత ప్రాతిపదికన పౌరసత్వాన్ని నిర్ణయిస్తూ ఒక వర్గం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఈ విభజన రాజకీయాలు కేరళలో ఎటువంటి పరిస్థితుల్లోనూ సాగనీయకూడదన్న వైఖరిని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. మహిళల అభివృద్ధికి కేరళలో తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగాన్ని నియంత్రించడానికి ప్రత్యామ్నాయ నమూనాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజల హక్కుగా తమ ప్రభుత్వం చూస్తోందన్నారు. జెండర్ బడ్జెట్‌ను అమలు చేయడం ద్వారా నవ కేరళం (న్యూ కేరళ) నిర్మించడం తమ లక్ష్యం అని చెప్పారు మనువాద అజెండాలకు, పద్ధతులకు లొంగిపోవడానికి దేశంలో మహిళలు ఎప్పటికీ ఇష్టపడరని, వారు సంఘటితంగా వీటిని తిప్పికొట్టడం ఖాయమని ఐద్వా పూర్వ జాతీయ కార్యదర్శి బృందా కరత్ అన్నారు. సమానత్వం, ప్రజాస్వామ్యం, మహిళా విముక్తి వంటి విలువల కోసం పోరాటాలు కొనసాగుతాయని చెప్పారు. ఐద్వా అధ్యక్షురాలు పి.కె. శ్రీమతి మాట్లాడుతూ సమానత్వం సాధించాలంటే ప్రజాస్వామ్యం, లౌకికవాదం ఉండాలని అన్నారు. . మహిళా అనుకూల ప్రభుత్వంగా వున్న కేరళ మోడల్‌ను దేశంలోని ప్రతిచోటా అమలు చేయాలని ప్రధాన కార్యదర్శి మరియం ధావలే అన్నారు. అన్ని వర్గాల మహిళలకు పోరాట సందేశాన్ని అందించడం, మనువాద ఎజెండాకు వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడం, మత-కార్పొరేట్ బంధాన్ని ప్రతిఘటించడం వంటి నినాదాలను ఈ మహాసభ లేవనెత్తిందని చెప్పారు.

మరియం ధావలె, పినరయ్ విజయన్ పరస్పర అభివాదం

ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.కె శ్రీమతి, మరియం ధావలె

- కార్యదర్శివర్గంలోకి డి. రమాదేవి, మల్లు లక్ష్మి
- 104 మందితో జాతీయ కమిటీ

ఎం.సి.జోసఫీన్ నగర్ (తిరువనంతపురం) : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.కె శ్రీమతి, మరియం ధావలె ఎన్నికయారు. కోశాధికారిగా ఎస్. పుణ్యవతిని ఎన్నుకున్నారు. జాతీయ మహాసభ చివరిరోజైన సోమవారం ఉదయం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. 104 మందితో నూతన జాతీయ కమిటీని, 34 మందితో కార్యదర్శి వర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కార్యదర్శివర్గంలోకి ఆంధ్రప్రదేశ్ నుండి డి. రమాదేవి, తెలంగాణ నుండి మల్లు లక్ష్మి ఎన్నికయ్యారు. జాతీయ కమిటీలోకి ఆంధ్రప్రదేశ్ నుండి బి. ప్రభావతి, వి. సావిత్రి, ఎన్ అలివేలు, తెలంగాణ నుండి అరుణజ్యోతి, ఎం.భారతి, పి.ప్రభావతి ఎన్నికయ్యారు. అఖిల భారత కేంద్రం నుండి ఆశాలతకు జాతీయ కమిటీలో స్థానం లభించింది. ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య నూతన కార్యవర్గ సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా 'ఐక్యంగా ఉద్యమిద్దాం- మతోన్మాదులను తరిమికొడదాం' అన్న నినాదాలు మారుమ్రోగాయి.

అలివేలు, ప్రభావతి, రమాదేవి, సావిత్రి

మరింత ధైర్యంగా పని చేయాలి : మాలినీ భట్టాచార్య

ఐద్వా అధ్యక్షురాలిగా రిలీవ్ అయి, ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయిన మాలినీ భట్టాచార్య మాట్లాడుతూ దేశ ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని, ఈ పరిస్థితుల్లో మరింత ధైర్యంతో, ఉత్సాహంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్షురాలిగా మాత్రమే రిలీవ్ అయ్యానని, బతికినంత కాలం ఐద్వాకు సేవలందిస్తానని చెప్పారు. ప్రధాన కార్యదర్శి మరియం ధావలె మాట్లాడుతూ మాలినీ భట్టాచార్య ఎంతో ఓపితో ఐద్వా జాతీయ ఆఫీస్ బేరర్లను, కమిటీని నడిపారన్నారు. పొరపాట్లు చేస్తే సరిదిద్దారని, మంచి చేసినపుడు ప్రోత్సహించారని చెప్పారు.

సమానత్వానికై ఐక్యంగా పోరాడదాం

నూతన జాతీయ అధ్యక్షురాలిగా ఎన్నికైనా కేరళ రాష్ట్ర మాజీ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి పి.కె.శ్రీమతి మాట్లాడుతూ సమానత్వ సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. టీమ్ వర్క్ సంఘాన్ని ఇప్పటి వరకు ముందుకు నడిపించిందని, భవిష్యత్తులోనూ దీనిని కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. అనంతరం కేరళ రాష్ట్ర అధ్యక్షురాలు సుహాన మహాసభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

బిజెపి నేతల విద్వేష ప్రసంగాలపై బృందాకరత్, కెఎం తివారీ పిటిషన్లు మరో ధర్మాసనానికి బదిలీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, బిజెపి ఎంపి ప్రవేశ్ వర్మ విద్వేష ప్రసంగాలపై సిపిఎం నేతలు బృందాకరత్, కెఎం తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మరో ధర్మాసనానికి బదిలీ చేసింది. షహీన్‌బాగ్‌లో సిఎఎ వ్యతిరేక ఆందోళనపై ద్వేషపూరిత ప్రసంగాలు చేసినందుకు బిజెపి నేతలు అనురాగ్ ఠాకూర్, పర్వేష్ వర్మపై నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ట్రయల్ కోర్టు నిరాకరించడాన్ని సమర్థిస్తూ 2022 జూన్ 13న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకరత్, సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీలు సుప్రీం కోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్ ను సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎం.ఎం సుందరేష్‌లతో ధర్మాసనం విచారించింది. ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన పిటిషన్లు ఏ ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉన్నాయని ధర్మాసనం అడిగింది. జస్టిస్ కె.ఎం జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం ద్వేషపూరిత ప్రసంగాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారిస్తున్నారని పిటిషనర్ల తరపున న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు.

దీనికి స్పందించిన ధర్మాసనం అయితే ఈ పిటిషన్ కూడా కె.ఎం జోసెఫ్ ధర్మాసనం ముందు విచారణకు పెడితే బాగుంటుందని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలకు లోబడి ఈ పిటిషన్ అదే ధర్మాసనం ముందు జాబితా చేయాలని ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగం లౌకిక దేశాన్ని స్పష్టం చేసిందని పేర్కొంటూ జస్టిస్ జోసెఫ్, జస్టిస్ హృషీకేశ్ రాయ్‌లతో కూడిన ధర్మాసనం ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లను ఫిర్యాదు చేసే వరకు వేచి ఉండకుండా ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది.

మతమార్పిడి తీవ్రమైన సమస్య : సుప్రీం

- రాష్ట్రంలో మతమార్పిడులే లేవు : తమిళనాడు

న్యూఢిల్లీ: మత మార్పిడి అనేది తీవ్రమైన సమస్య అని, అది రాజకీయ రంగు పులుముకోకూడదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌పై అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సహాయాన్ని సోమవారం న్యాయస్థానం కోరింది. బెదిరింపులు, బహుమతులు, డబ్బులు ఆశచూపి ప్రలోభపెట్టడం ద్వారా జరుగుతున్న మత మార్పిడులకు చెక్ పెట్టాలని పిటిషనర్ కోరిన కేసులో హాజరుకావాలని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం వెంకటరమణిని కోరింది. ప్రలోభం ద్వారా మత మార్పిడులు జరుగుతున్నట్లయితే.. ఏం చేయాలి? దిద్దుబాటు చర్యలు ఏమిటి?.. అంటూ అటార్నీ జనరల్ చెప్పాలని ధర్మాసనం కోరింది. విచారణ ప్రారంభంలో తమిళనాడు తరపు సీనియర్ న్యాయవాది పి.విల్సన్, ఈ పిటిషన్‌ను రాజకీయ ప్రేరేపిత పిల్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అలాంటి మార్పిడుల ప్రశ్నే లేదని నొక్కి చెప్పారు.

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలి : ఇసిని కోరిన మాణిక్ సర్కార్

అగర్తల : రాష్ట్రంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఎన్నికల కమిషన్ (ఇసి)ని కోరారు. 2019 లోక్‌సభ ఎన్నికలు, గత ఉప ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయలేకపోయారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధతను సమీక్షించేందుకు రాష్ట్రానికి ఇసి బెంచ్ రావడానికి రెండు రోజుల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కాళేశ్వరం మూడో దశ విస్తరణ పనులపై స్టేటస్ కో ఆదేశాల సవరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టిఎంసి విస్తరణ పనులపై స్టేటస్ కో ఆదేశాలు సుప్రీంకోర్టు సవరించింది. రాష్ట్ర ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించాలంటూ ఇచ్చిన నివేదికను గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జిఆర్ఎంబి) , కేంద్ర జల సంఘం తదితర సంబంధిత సంస్థలు పరిశీలించాలని ఆదేశించింది. మూడో దశ విస్తరణ పనులకు పర్యావరణ అనుమతుల్లేవని చెరకు శ్రీనివాస్ రెడ్డి, మూడో టిఎంసి విస్తరణ పనులు నిలిపివేయాలని, పరిహారం వ్యత్యాసాలపై శ్రీరాం గంగాజమున తదితరులు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లు సోమవారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం విచారించింది. రాజకీయ పరమైన అంశాలతో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ ఆరోపించారు. స్టేటస్ కో ఆదేశాల వల్ల ప్రజా ప్రయోజనకరమైన ప్రాజెక్టు పనులు చేయలేకపోతున్నామని తెలిపారు. స్టేటస్ ఎత్తివేయాలని కోరారు. గోదావరి పరివాహక రాష్ట్రాలకు ఇబ్బంది లేకుండా వర్షాకాలంలోనే నీటిని ఎత్తిపోస్తామని కోర్టుకు వివరించారు. స్టేటస్ కో విధించడం వల్లనే సవరించిన డిపిఆర్‌ను జిఆర్ఎంబి, కేంద్ర జల సంఘం పరిశీలించలేకపోతున్నాయని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి తెలిపారు. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు గోపాల శంకర్‌నారాయణన్, పరమేశ్వరన్‌లు వాదనలు వినిపిస్తూ.. పర్యావరణ అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టు చేపడుతోందని ఆరోపించారు. అనంతరం గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఆదేశాలు సవరిస్తామని కోర్టు పేర్కొంది. మూడో టిఎంసి విస్తరణ పనులకు సంబంధించిన డిపిఆర్‌ను జిఆర్ఎంబి, సిడబ్ల్యూసి తదితర సంస్థలు పరిశీలించాలని ఆదేశించింది. అదేవిధంగా పరిహారం తీసుకోవడానికి ఆసక్తిగా ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సొమ్ములు చెల్లించొచ్చని పేర్కొంది. ఆయా అంశాలపై కోర్టు తుది తీర్పునకు అందరూ లోబడి ఉండాలని స్పష్టం చేసింది.

ఒఆర్ఒపి బకాయిలను మార్చి 15లోగా చెల్లించాలి

కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సాయుధ దళాల పింఛనుదారులకు 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' (ఒఆర్ఒపి) పథకం కింద బకాయిలను మార్చి 15లోగా చెల్లించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశించింది. సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం పిటిషన్ ను విచారించింది. సాయుధ దళాల పింఛనుదారులకు అన్ని బకాయిలు త్వరితగతిన చెల్లించేలా చూడాలని, ఇకపై ఎలాంటి జాప్యం జరగకూడదని కేంద్రాన్ని ఆదేశించింది. ఒఆర్ఒపి బకాయిల చెల్లింపుపై కేంద్రం తీసుకున్న ఏదైనా చర్య వల్ల తాము బాధపడ్డామని భావిస్తే, దరఖాస్తు చేసుకునేందుకు మాజీ సైనికుల సంఘానికి సుప్రీం కోర్టు స్వేచ్ఛనిచ్చింది.

కేంద్రం తరపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వాదనలు వినిపిస్తూ కంప్ట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (సిజిడిఎ) ద్వారా ట్యాబులేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఇప్పుడు తుది ఆమోదం కోసం టేబుల్‌లను రక్షణ మంత్రిత్వ శాఖకు పంపామని అన్నారు. మార్చి 15 నాటికి సాయుధ దళాలకు చెందిన 25 లక్షల మంది పింఛనుదారుల ఖాతాల్లోకి డబ్బు చేరడం ప్రారంభిస్తుందని వెంకటరమణి తెలిపారు.

సాయుధ దళాలకు చెందిన అర్హులైన పింఛనుదారులందరికీ ఒఆర్ఒపి పథకం బకాయిల చెల్లింపు కోసం 2023 మార్చి 15 వరకు గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం గత నెలలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2022 మార్చి 16 నాటి తీర్పుకు అనుగుణంగా గత ఏడాది జూన్‌లో తొలిసారిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి, మూడు నెలల పాటు గణించి చెల్లింపులు చేయాలని కోరిన తరువాత, బకాయిలు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇచ్చిన రెండో పొడిగింపు ఇది. కేంద్రం ఫార్ములాకు వ్యతిరేకంగా న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ తో ఇండియన్ ఎక్స్-సర్వీస్‌మెన్ మూవ్‌మెంట్ (ఐఈఎస్ఎం) దాఖలు చేసిన పిటిషన్‌పై 2022లో అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. 2015 నవంబర్ 7 నాటి అర్డర్ ప్రకారం ఒఆర్ఒపి ప్రయోజనం 2014 జూలై 1 నుండి అమలు చేయబడుతుందని, "భవిష్యత్తులో, ప్రతి ఐదేళ్లకు ఒకసారి పెన్షన్ తిరిగి నిర్ణయించబడుతుంది" అని పేర్కొంది.

'అంబేద్కర్, ద్రవిడ నేతల'ను ప్రస్తావించని గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

వదిలివేసిన లేదా కొత్తగా చొప్పించిన భాగాలు రికార్డుల్లో వుండరాదని ఆదేశించారు. గవర్నర్ వదిలిపెట్టిన 65వ నెంబరు పేరాగ్రాఫ్‌లో "తంథై పెరియార్, అన్నాళ్ అంబేద్కర్, పెరుంతలైవర్ కామరాజర్, పెరారింగర్ అన్నా, ముత్తమై అరింగర్ కళైంగర్ వంటి ప్రముఖుల ఆదర్శాలను, వారి సిద్ధాంత సూత్రాలను అనుసరిస్తూ, ఈ ప్రభుత్వం ఎంతగానో ప్రశంసలు పొందిన ద్రవిడ్ నమూనా పాలనను తన ప్రజలకు అందిస్తోంది." అని వుంది. గవర్నర్ తన ప్రసంగ పాఠంలో మరోచోట మాజీ ముఖ్యమంత్రి కరుణానిధిని ప్రస్తావిస్తూ కళైంగర్ అని పేర్కొన్నారు. అలాగే ప్రసంగ పాఠంలో లేకపోయినా స్వామి వివేకానందపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు జాలర్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రస్తావించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణను ప్రస్తావించే పేరాను కూడా గవర్నర్ చదవలేదు. 'తమిళనాడు శాంతికి స్వర్గధామంగా కొనసాగుతోంది. పలు విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి, అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళుతోంది' అన్న పేరాను కూడా గవర్నర్ వదిలిపెట్టారు. ఈ ప్రసంగ పాఠాన్ని ప్రభుత్వం సిద్ధం చేయగా, గవర్నర్ ఆమోదించారని, అందులో కొన్ని భాగాలను వదిలిపెట్టారని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. గవర్నర్ చర్య చాలా విచారకరమైనదిగా, అసెంబ్లీ సాంప్రదాయానికి విరుద్ధమైనదిగా ముఖ్యమంత్రి స్టాలిన్ వర్ణించారు. "రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రసంగించడానికి అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ పట్ల పూర్తి గౌరవంతో వ్యవహరించాం. కానీ మా సిద్ధాంతాలకు వ్యతిరేకంగానే కాదు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆయన వ్యవహరించారు. ప్రభుత్వం సిద్ధం చేసిన, తాను (గవర్నర్) ఆమోదించిన ప్రసంగ పాఠాన్నే పూర్తిగా చదివి వినిపించలేదు " అని పేర్కొంటూ ముద్రించిన ఇంగ్లీషు ప్రసంగం కాపీని మాత్రమే సభ రికార్డుల్లో వుంచాలని, ఇందుకుగానూ అసెంబ్లీ నిబంధన 17ను సడలించాలని కోరుతూ ముఖ్యమంత్రి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. స్పీకర్ చదివిన తమిళ అనువాదాన్ని పూర్తిగా వుంచాల్సిందిగా ఆదేశించారు.

బోల్సనారో బరితెగింపు

- పార్లమెంట్, అధ్యక్ష భవనం సహా కీలక కార్యాలయాలపై మూక దాడులు
- మూడు గంటల పాటు వీరంగం
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన భద్రతా బలగాలు
- వందలాదిమంది అరెస్టు

బ్రసీలియా : అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తుగా మారిన బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జేర్ బోల్సనారో మరోసారి బరితెగించారు. బ్రెజిల్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన లూలా ప్రభుత్వాన్ని అస్థిరపాల్జేసేందుకు దేశ పార్లమెంట్, అధ్యక్ష భవనం, సుప్రీం కోర్టు సహా కీలక కార్యాలయాలపై తన అనుచరులతో యథేచ్ఛగా దాడులు చేయించాడు. అమెరికాలో కేపిటల్ హిల్‌పై ట్రంప్ దాడి చేయించిన తరహాలోనే బోల్సనారో వ్యవహరిస్తూ, ఆదివారం నాడు తన అనుచరులతో పెద్ద ఎత్తున అరాచకం సృష్టించాడు. అధ్యక్ష భవనం కిటికీల్లో నుండి ఫర్నీచర్‌ను విసిరేశారు. అత్యున్నత న్యాయస్థానంలోని కొన్ని గదులపైనా దాడి చేశారు. దాదాపు మూడు గంటల పాటు ఈ విధ్వంసం సాగింది. మిలటరీ పోలీసులు, జాతీయ భద్రతా బలగాలు పెట్టిన బారికేడ్లను పగలగొట్టి మరీ వారు లోపలకు దూసుకువెళ్లారు. బ్రెజిల్ జాతీయ పతాక రంగుల్లోని టీ షర్ట్‌లను ధరించిన బోల్సనారో మద్దతుదారులు కాంగ్రెస్ భవనానికి మద్దతునిచ్చే లెజిస్లేటివ్ పోలీసులకు చెందిన కొన్ని వాహనాలపై కూడా దాడి చేశారు. కర్రలు పట్టుకుని తమను అడ్డగించే వారితో ఘర్షణలకు దిగారు. సైన్యం జోక్యం చేసుకొని బోల్సనారోకు అధికారం అప్పచెప్పాలని లేదా ప్రస్తుత అధ్యక్షుడు లూలాను అధికార పీఠం నుండి దింపేయాలని వారు రంకెలేశారు.

బ్రెజిల్ సెనెట్, ప్రజాప్రతినిధులు సమావేశమయ్యే కాంగ్రెస్ భవనం పై కప్పుపైకి ఎక్కి.. సైన్యం 'జోక్యం' చేసుకోవాలంటూ బ్యానర్లు ప్రదర్శించారు. బ్రెజిలియన్ జెండాలు ధరించిన బోల్సనారో మద్దతుదారులు అధ్యక్షభవనంలో తిరుగుతున్న దృశ్యాలను టివి ఛానల్ గ్లోబో ప్రత్యక్ష ప్రసారం చేసింది. మద్దతుదారులు ఒక పోలీసుపై దాడి చేసిన దశ్యాలు కూడా కనిపిస్తున్నాయి. రోడ్లను దిగ్బంధించడంతో పాటు వాహనాలకు నిప్పు పెట్టారు. సైనిక భవనాల వెలుపల గలాభా సృష్టించి, తక్షణమే సైన్యం జోక్యం చేసుకోవాలంటూ నానా యాగీ చేశారు. మూక దాడుల్లో సుమారు 3,000 మంది పాల్గొన్నట్లు స్థానిక మీడియా తెలిపింది.

ఇటీవల జరిగిన బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో బోల్సనారో ఓటమిని అంగీకరించని ఆయన మద్దతుదారులు కాంగ్రెస్ భవనంపై దాడి చేసి, దాన్ని తమ హస్తగతం చేసుకోవాలని భావించారు. గవర్నమెంట్ ప్యాలెస్ దిశగా కూడా వారు సాగారు. అయితే పోలీసులు వారిని బాష్పవాయు గోళాలతో అడ్డుకుని చెల్లా చెదురు చేశారు. న్యాయ శాఖ మంత్రి ఫ్లావియో దినో ఈ దాడులను ధృవీకరించారు. అరాచకవాదుల చర్యను అడ్డుకున్నామని తెలియజేశారు.

సావోపాలో రాష్ట్రంలో అధ్యక్షుడు లూలా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఈ అల్లర్లకు బోల్సనారోనే కారణమని అన్నారు. వారు నాజీల కన్నా ప్రమాదకారులని వ్యాఖ్యానించారు. బ్రసీలియాలోని భద్రతను అదుపులోకి తీసుకోవాల్సిందిగా భద్రతా బలగాలను ఆదేశించారు. ఈ కుట్రకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి తీరుతామని ప్రకటించారు. బ్రసీలియాలోని పరిస్థితిని సమీక్షించేందుకు వెంటనే ఆయన నగరానికి చేరుకున్నారు. విధ్వంసంలో దెబ్బతిన్న ప్రాంతాలను, భవనాలను సందర్శించారు. గతేడాది అక్టోబర్ 30న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిని అంగీకరించని బోల్సనారో అధికార మార్పిడిని అడ్డుకోవడానికి హింసను సృష్టించి ఎమర్జన్సీని విధించడం వంటి కుతంత్రాలు పన్నారని అన్నారు. ప్రస్తుతం అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న బోల్సనారో సోషల్ మీడియా ద్వారా మద్దతుదారులను రెచ్చగొట్టి ఈ మారణహోమాన్ని ప్రోత్సహిస్తున్నారంటూ లూలా మండిపడ్డారు. బ్రసీలియాలోని సైనిక ప్రధాన కార్యాలయం ఎదురుగా వందలాదిమంది బోల్సనారో అనుచరులు మకాం వేశారు. బోల్సనారో ఓటమి పాలైన గతేడాది అక్టోబరు 30 నుండి వారు అక్కడే శిబిరాలు వేసుకుని వుంటున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి శిబిరాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో దాడులకు తెగబడ్డాయి. హింసాత్మక చర్యలు తలెత్తే ప్రమాదముంటే దేశ రాజధాని నగరంలో జాతీయ బలగాలను ఉపయోగించేందుకు అనుమతిస్తూ మంత్రి దినో శనివారం ఆదేశాలు జారీ చేశారు.

వందలాదిమంది అరెస్టు

అల్లర్లు, దాడులు నేపథ్యంలో బ్రెజిల్ పోలీసులు, జాతీయ భద్రతా బలగాలు వెంటనే రంగంలోకి దిగి అరాచకవాదులను అదుపులోకి తీసుకున్నాయి. పార్లమెంట్, అధ్యక్ష భవనం, సుప్రీం కోర్టు సహ కీలక భవనాలన్నింటినీ తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. ఈ దాడులకు బాధ్యులైన వారిని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు చెప్పారు. అయితే ఆదివారం నాటి దాడుల్లో ఎవరూ మరణించడం లేదా గాయపడడం జరగలేదని చెప్పారు.

ప్రజాస్వామ్యంపై దాడి !

- ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన ఖండనలు

బ్రసీలియా : బ్రెజిల్‌లో జరిగిన దాడులకు, చోటు చేసుకున్న అరాచక పరిస్థితులకు ప్రపంచవ్యాప్తంగా ఖండనలు వెల్లువెత్తాయి. భారత్, అమెరికా సహ అగ్రదేశాలు, ఐక్యరాజ్య సమితి, లాటిన్ అమెరికా, కరేబియా దేశాలు ఈ అరాచకాన్ని తీవ్రంగా ఖండించాయి. ప్రజాస్వామ్యంపై, శాంతియుతంగా అధికార బదిలీపై దాడి అంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యానించారు. ఇటువంటి దాడులతో బ్రెజిల్ ప్రజల సంకల్పం దెబ్బతినదని అన్నారు. అధ్యక్షుడు లూలాతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా అని వ్యాఖ్యానించారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు చార్లెస్ మైఖేల్ ట్వీట్ చేస్తూ ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. బ్రెజిల్‌కు ఫ్రాన్స్ నుండి పూర్తి మద్దతు వుంటుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ ప్రకటించారు. బ్రెజిల్ ప్రజల తీర్పును గౌరవించాలన్నారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడే సహ లాటిన్ అమెరికా నేతలందరూ ఈ దాడులను తీవ్రంగా ఖండించారు.

ఇది పిరికి పంద చర్య అని, ప్రజాస్వామ్యంపై దాడి అని చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ వ్యాఖ్యానించారు. ఇదొక కుట్ర ప్రయత్నమని మెక్సికో అధ్యక్షుడు ఒబ్రాడర్ వ్యాఖ్యానించారు. బ్రెజిల్‌లో రాజకీయ విధ్వంసాన్ని వెనిజులా ప్రభుత్వం ఖండించింది. ఈ సమయంలో బ్రెజిల్ ప్రజలకు తమ మద్దతు వుంటుందని తెలిపింది.

బ్రెజిల్‌లో నెలకొన్న హింసాత్మక, ప్రజావ్యతిరేక చర్యలను తాము ఖండిస్తున్నట్లు క్యూబా అధ్యక్షుడు మిగుయెల్ డియాజ్ -కానెల్ ట్వీట్ చేశారు. అధ్యక్షుడు లూలా ఎన్నికతో దేశవ్యాప్తంగా వ్యక్తమైన ప్రజాభిప్రాయాన్ని మంటగలిపే ఈ హింసాత్మక చర్యలను ఖండిస్తున్నామన్నారు. లూలా ప్రభుత్వానికి, బ్రెజిల్‌కు తమ పూర్తి మద్దతును, సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు.

తీవ్ర ఆందోళన కలిగించాయి : మోడీ

బ్రెజిల్‌లో ప్రభుత్వ సంస్థలపై దాడులు తీవ్ర ఆందోళన కలిగించాయని, వీటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ సమయంలో బ్రెజిల్ అధికారులకు తమ పూర్తి మద్దతు వుంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు.

బ్రెజిల్ ప్రజాస్వామ్య సంస్థలపై జరిగిన దాడిని ఖండిస్తున్నానని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు. బ్రెజిలియన్ ప్రజల విశ్వాసాన్ని గౌరవించాలని కోరుకుంటున్నానని అన్నారు. బ్రెజిల్ గొప్ప ప్రజాస్వామ్య దేశమని వ్యాఖ్యానించారు.

ఐప్సో ఖండన

అధ్యక్షుడు లూలా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు మితవాద శక్తులు బరి తెగించడాన్ని అఖిల బారత శాంతి, సంఘీభావ సంస్థ (ఐప్సో) తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కుట్ర ద్వారా తొలగించాలని వారు ప్రయత్నిస్తున్నారని, అయితే సకాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఆ ప్రయత్నాలు భగ్నమయ్యాయని ఐప్సో కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో పేర్కొంది. లూలా అధ్యక్షుడుగా ఎన్నికైనప్పటి నుండి మితవాద శక్తులు ఆ ప్రభుత్వాన్ని అస్థిరపరుస్తామని బెదిరిస్తూనే వున్నాయని ఆ ప్రకటన పేర్కొంది. 2020 జనవరి 6న అమెరికాలో కేపిటల్ హిల్‌పై జరిగిన దాడి ఉదంతాన్ని ఇది గుర్తుకు తెచ్చిందని ఐప్సో తెలిపింది. ప్రజాస్వామ్యంపై జరిగిన ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరింది. బ్రెజిల్ ప్రజలకు పూర్తి సంఘీభావాన్ని తెలియజేసింది.

మీకోసం

పొడిబారిన పెదవులపై కొబ్బరినూనె, బాదం నూనెను సమపాళ్లలో కలిపి రాసుకుంటే మృదువుగా ఉంటాయి.

జీవన సౌరభం

ఎప్పటికీ మన స్థాయిని పెంచేది మన ప్రవర్తన తప్ప ఎదుటి వారి పొగడ్త కాదు.

JEEVANA

జీవన the family

సంక్రాంతి సంబరాలు

ముత్యాల ముగ్గులు
పల్లె పడుచు నవ్వులు
సిరి సిరి మువ్వలు
చిన్నారుల కిలకిలలు

గొబ్బెమ్మ పాటలు
అట్లతద్దె ఆటలు
పల్లె చిరునవ్వులు
గల గల సెలయేరులు

ముద్దబంతి పువ్వులు
మంచుతెర ముసుగులు
ప్రకృతి అందాలు
చలి తెమ్మెర రాగాలు

హరిదాసు కీర్తనలు
గంగిరెద్దు మేళంలు
జానపద కళారూపాలు
సంక్రాంతికి సొబగులు

భోగి మంటలు
పిండి వంటలు
కోడి పందేలు
పండగ పరుగులు

కొత్త అల్లుళ్ల సందడులు
బావమరదళ్ల సరసాలు
కొత్త బట్టల వయ్యారాలు
సంక్రాంతికి వన్నెలు

బొమ్మల కొలువులు
సిరి లొలికే పంటలు
సంగిడీల పోటీలు
సంక్రాంతి సంబరాలు

- మొర్రి గోపి
88978 82202

లెక్క తేల్చండి



చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 15

నేను గీసిన బొమ్మ

సిహెచ్. కీర్తన,
7వ తరగతి,
రాయలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రణాళికతో ఇల్లు సర్దుకోండి

పండగ దగ్గరపడుతోంది. ఇంటికి పిల్లలు, బంధువులు, సన్నిహితులు అందరూ వస్తారు. మరి ఇల్లు శుభ్రత చాలా ముఖ్యం. అందుకు వారం రోజులు ముందు నుంచే ఈ పనులు ప్రారంభిస్తారు మహిళలు. ఒక ప్రణాళిక ప్రకారం శుభ్రం చేసుకుంటూ వెళితే శ్రమ లేకుండా తేలిగ్గా ఉంటుంది.

- గజిబిజిగా ఉండే సామాను చూసి గాబరా పడకుండా ఒకదాని తర్వాత మరొక గది శుభ్రం చేసుకోవాలి. ఒకరి వల్ల కాకపోతే కుటుంబసభ్యుల సాయం తప్పకుండా తీసుకోవాలి. లేకపోతే ఒళ్లునొప్పులతో బాధపడాల్సి వస్తుంది.
- కొద్ది సామాన్లు, చిన్న ఇల్లు అయితే ఒక రోజులో అయిపోతుంది. మరిన్ని సామాన్లు, పెద్ద ఇల్లు అయితే కనీసం రెండు, మూడు రోజులు పడుతుంది. దాన్ని బట్టి రోజుకో గది శుభ్రం చేసుకునేట్లు ప్లాన్ చేసుకోవాలి.
- ఇంట్లో సున్నితమైన, గాజు వస్తువులు ఏమైనా ఉంటే జాగ్రత్తగా తీసి వేరొక చోట పెట్టుకోవాలి. ముందుగా చాలా సంవత్సరాలుగా వాడకుండా ఉంచుతున్న వస్తువులు, వేసుకోకుండా ఉంటున్న బట్టలు, తుక్కు సామాను మొత్తం తీసేయాలి. అప్పుడే ఇంట్లో పని పట్ల స్పష్టత వస్తుంది.
- గదుల్లో పైభాగంలో ఉన్న బూజు శుభ్రంగా దులుపుకోవాలి. అరమరల్లో ఉన్న ప్రతి వస్తువునూ తీసి పొడి గుడ్డతో దుమ్ము లేకుండా తుడవాలి.
- టీవీ స్క్రీన్, ఫ్రిజ్‌లకు సాధారణ వస్త్రానికి బదులుగా మైక్రో ఫాబ్రిక్ టవల్ ఉపయోగించండి. దీంతో వీటిపై ఉన్న దుమ్ము త్వరగా తొలగిపోతుంది.
- ఇంట్లో ఉన్న గ్లాస్ టేబుల్స్, డోర్లు, కిటికీలు, అద్దాలను సాఫ్ట్‌నర్ ద్రావణంతో తుడవండి. (ఒక చిన్న బకెట్‌లో ఒక మూత ఫాబ్రిక్ సాఫ్ట్‌నర్, 4 భాగాల నీటితో కలపండి.) ఈ ద్రావణంలో శుభ్రపరిచే వస్త్రాన్ని ముంచి, నీటిని పిండి శుభ్రం చేయండి. తర్వాత మీరు పొడి గుడ్డతో తుడవాలి.
- మీ కిటికీ, తలుపు మెష్‌పై ఉన్న దుమ్ము స్టీల్ బ్రష్ సహాయంతో సులభంగా శుభ్రం చేయొచ్చు. ఎక్కువ శ్రమపడాల్సిన పనిలేదు. వీలైతే, పైపు సహాయంతో నీటితో కడగాలి. చెక్క తలుపులకు, కిటికీలకు, మంచం పట్టెలకు వార్నీస్ రాస్తే కొత్తగా ఉంటాయి. పుచ్చుపోకుండా ఉంటాయి.
- సీలింగ్ ఫ్యాన్ రెక్కలపై పేరుకుపోయిన దుమ్మును శుభ్రం చేసేందుకు పాత దిండు కవర్‌ను ఫ్యాన్ రెక్కకు తొడిగి రుద్దుతూ తుడవాలి.

- అరమరల్లో న్యూస్ పేపర్ల కన్నా తెల్ల పేపర్ వేస్తే చూడటానికి బాగుంటుంది. నీలం, లేత గులాబి రంగులో కటన్లు వేయండి.
- వాడుకునే సామాను మాత్రమే అరమరల్లో వరుస క్రమంగా సర్దుకోవాలి. వాటికి తడి లేకుండా చూసుకోవాలి. అరమరల్లో మంచి వాసన వచ్చేలా కలరా ఉండలను అక్కడక్కడ వేయాలి.
- బట్టలు గుట్టలుగుట్టలుగా, ఇష్టమొచ్చినట్లు అరల్లో కుక్కకుండా నీట్‌గా ఎవరి బట్టలు వారివి వేర్వేరుగా సర్దుకోవాలి.
- డోర్, కిటికీ కటన్లు, దుప్పట్లను ఉతికేముందు వేడినీళ్లలో నాలుగు గంటలు నానబెట్టి ఉతికితే తెల్లగా ఉంటాయి.

ఆహ్లాదంగా కనిపించేలా

- ఇల్లంతా శుభ్రం చేశాక ఇంటి మూలల్లో గానీ, అక్కడక్కడ సీసాల్లో లేదా చిన్న డబ్బాల్లో మనీప్లాంట్, ఇండోర్ మొక్కలు పెడితే చాలా అందంగా కనిపిస్తాయి.
- ఇంటికి నీలం, లేత గులాబి రంగులో పెయింట్ చేయిస్తే చాలా బాగుంటుంది.
- లోపల గోడల మీద అక్కడక్కడ పక్షులు, పూలు, చెట్లు చార్టులను అతికిస్తే ఆ గదికే అందాన్ని తీసుకువస్తాయి.
- వచ్చిన బంధువులు కూర్చునే ప్రదేశంలో కృతిమైన వస్తువులతో కాకుండా ప్రకృతితో ముడిపడేలా వస్తువులు ఉంచండి.
- మీ కుటుంబ బంధం, పెనువేసుకునే, చిన్ననాటి జ్ఞాపకాలు, పిల్లలు గుర్తు వచ్చేలా ఫొటోలు వేలాడదీయండి.
- ఇంట్లో బండల మీద సన్నని మెలకల ముగ్గులు పెయింట్ వేస్తే ఆ గదికే ఎంతో కళ వస్తుంది.
- గాజుగిన్నెలో లేదా స్టీల్‌గిన్నెలో నీళు పోయాలి. అందులో చామంతి, బంతిపూలు వేస్తే చూడటానికి ముచ్చటగా ఉంటుంది.
- ఇల్లు శుభ్రంగా ఉంటే మనసు మానసికంగా హాయిగా ఉంటుంది. ఇంటికి వచ్చిన వారూ మీతో సంతోషంగా గడుపుతారు.

కలబందతో ప్రయోజనాలు

ఇంటి ముందు అందం కోసం పెంచుకునే మొక్కల్లో కలబంద ఒకటి. ఇందులో అనేక ప్రయోజనాలు దాగి ఉన్నాయని వైద్యనిపుణులు అంటున్నారు. వ్యాధులను నిరోధించే ఔషధ గుణాలు, పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే సామర్థ్యం ఈ మొక్కలో ఉన్నట్లు గుర్తించారు.

❖ కలబందలో విటమిన్లు ఎ, సి, బి6, బి12, ఇ, ఫోలిక్ యాసిడ్, ముఖ్యమైన ఖనిజాలైన కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరన్‌లను కలిగి ఉంటుంది. అందుకే దీన్ని రోజూ వారి చర్యల్లో భాగంగా ఉపయోగించుకోవచ్చు.

❖ చలికాలంలో గానీ, వేసవిలో కలబంద గుజ్జును చర్మానికి పలుచని పూతలా రాసుకొని, తరుచూ మర్దన చేస్తూ ఉంటే చర్మం పొడిబారడం, ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారదు. మృదువుగా ఉంటుంది.

❖ ముఖానికి ఫేస్‌వాష్‌కు బదులుగా కలబంద గుజ్జును రాసుకుని అరగంట తర్వాత సబ్బుతో కడిగితే మృదుకణాలు, జిడ్డు తొలిగి కాంతివంతంగా మెరుస్తూ ఉంటుంది. చంకల్లో గుజ్జును రాసుకుని అరగంట తర్వాత కడిగితే చమట వాసన పోతుంది.

❖ చర్మం కాలిన్పుడు, తెగినప్పుడు, శరీరంలో అక్కడక్కడ గడ్డలు కట్టినప్పుడు ఈ జెల్ రాస్తే ఉపశమనం కలుగుతుంది. గాయం తగ్గుతుంది.

❖ కలబందలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు మొటిమలను తగ్గిస్తాయి. మొటిమల వల్ల వచ్చే ఎరుపు, వాపు తగ్గుతుంది.

❖ కలబంద గుజ్జు శరీరానికి రాసుకుని ఎండలోకి వెళితే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు వేడి వల్ల చర్మం కమిలిపోకుండా ఉంటుంది.

❖ అలోవెరా గుజ్జును తేనెలో కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మధుమేహం, రక్తపోటును అదుపు చేయడంలో సహాపడుతుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి.

❖ తల్లో చుండ్రు, పుళ్లు, ఇన్ఫెక్షన్లు, దురద వచ్చినప్పుడు ఈ గుజ్జును బాగా రాసి, గంటపాటు ఉంచుకోవాలి. ఆ తర్వాత గాఢత తక్కువ ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే వెంటనే ఫలితం కనిపిస్తుంది. ఇలా వారంలో ఒకసారి చేస్తూ ఉంటే వెంట్రుకలు ఆరోగ్యంగా పెరుగుతాయి.

రంగవల్లి

19 చుక్కలు 1 వచ్చే వరకు (సరి చుక్క)

కొండూరు వాణిశ్రీ,
సైనిక్‌పురి,
హైద్రాబాద్.



మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక ,
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి -
522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496



'వీర సింహారెడ్డి' సెన్సార్ పూర్తి

బాలకృష్ణ తాజా చిత్రం 'వీరసింహా రెడ్డి' సెన్సార్ పూర్తి చేసుకుంది. జనవరి 12, 2023న విడుదల కాబోతున్న ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ జారీచేశారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించారు.

' జీ2' లో అడవి శేష్ లుక్

హీరో అడివిశేష్ టైటిల్ రోల్ పోషించిన గూఢచారి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇదే ఫ్రాంఛైజీలో ఇప్పుడు 'జీ2' సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. అందరికీ సర్‌ప్రైజ్ ఇస్తూ ముంబైలో జరిగిన ఈవెంట్‌లో జీ2 ఫస్ట్ లుక్ పోస్టర్‌తోపాటు ప్రీ వెర్షన్ అనౌన్స్ మెంట్ వీడియోను షేర్ చేశారు మేకర్స్. రెగ్యులర్ షూటింగ్ త్వరలో షూట్ కానున్నట్టు తెలియజేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. మేజర్ సినిమా ఎడిటర్ వినయ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. లాంఛింగ్ ఈవెంట్‌లో అభిషేక్ అగర్వాల్, అడివి శేష్, వినయ్ కుమార్ పాల్గొన్నారు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

లీక్‌డ్ వీడియోలు షేర్ చేయొద్దు

న్యాచురల్ నాని - శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'దసరా' మార్చి 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలకు సిద్ధవుతోంది. అయితే చిత్రం నుంచి నెట్టింట్లో చక్కర్లు కొడుతున్న లీక్‌డ్ వీడియోను షేర్ చేయొద్దని మేకర్స్ ట్విటర్ ద్వారా అభిమానులకు విజ్ఞప్తి చేశారు. త్వరలో చిత్రానికి సంబంధించి కొత్త అప్‌డేట్‌తో మీ ముందుకు వస్తామని, నాని అభిమానులంతా సహనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ చిత్రంలో కీర్తిసురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సాయికుమార్, సముద్రఖని, జరీనా వహాబ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మాస్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.

'వారసుడు' విడుదల వాయిదా

సంక్రాంతి బరిలో నిలిచిన విజయ్ నటించిన 'వారసుడు' చిత్రం విడుదల వాయిదా పడింది. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం మొదట ఈ నెల 11న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. అయితే వరుసగా ఇద్దరు పెద్ద హీరోల చిత్రాలు కూడా సంక్రాంతి బరిలో నిలవడంతో దిల్‌రాజు 'వారసుడు' చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ముందుగా అనుకున్నట్లు ఈ నెల 11న కాకుండా 14వ తేదీన విడుదల చేస్తున్నట్టు తెలిపారు. తమిళ్ వర్షన్ మాత్రం యథావిధిగా 11న విడుదల అవుతుందని చెప్పారు. చిరంజీవి, బాలకృష్ణ సినిమాలకు ఎక్కువ థియేటర్లు కావాలని... అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.

'శాకుంతలం' ట్రైలర్ లాంచ్‌లో సమంత..

సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'శాకుంతలం' చిత్రం నుంచి తాజాగా ట్రైలర్ విడుదలచేశారు. ఈ కార్యక్రమానికి సమంత కూడా హాజరయ్యారు. గుణ శేఖర్ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను దిల్ రాజు నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో చిత్ర దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ.. సినిమాకు హీరో సమంత, సినిమా వెనకాల హీరో దిల్‌రాజు అని చెబుతూ కంటతడి పెట్టుకున్నారు. దీంతో అక్కడే కూర్చున్న సమంత సైతం ఏడ్చేశారు. ఆ తరువాత ఆమె మాట్లాడుతూ.. 'చాలారోజులుగా ఈ తరుణం కోసం ఎదురుచూస్తున్నా. 'శాకుంతలం' నా మనసుకు దగ్గరైన సినిమా. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. గుణశేఖర్ కష్టాన్ని చూసి ఓపిక లేకపోయినా ఇక్కడికి వచ్చాను. కొంతమందికి సినిమా వాళ్ల జీవితంలో భాగమవుతుంది. కానీ, గుణశేఖర్‌కు సినిమానే జీవితం. ప్రతి సినిమా మాదిరిగానే ఈ చిత్రాన్ని కూడా ఆయన ప్రాణం పెట్టి తీశారు. మాకు సపోర్ట్‌గా నిలిచిన దిల్‌రాజుకు థ్యాంక్స్. జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ ఒక్కటి మాత్రం మారలేదు. సినిమాను నేను ఎంతలా ప్రేమిస్తానో... సినిమా కూడా నన్ను అంతలా ప్రేమిస్తోంది. ఈ సినిమాతో మీ ప్రేమ మరింత పెరుగుతుందని నమ్ముతున్నా' అని తన మనసులో మాట చెప్పారు సమంత. ఫిబ్రవరి 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఇక వన్డే సమరం

రోహిత్, కోహ్లి ఇన్.. శ్రీలంకతో తొలి మ్యాచ్ నేడు

మధ్యాహ్నం 1.30గం॥ల నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

గౌహతి: శ్రీలంకపై టి20 సిరీస్ నెగ్గిన టీమిండియా ఇక వన్డే సమరంపై దృష్టి సారించింది. ఇరుజట్ల మధ్య జరిగే మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డేకు గౌహతి ఆతిథ్యమివ్వనుంది. మూడో టి20లో సూర్యకుమార్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడడంతో టీమిండియా 91పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో 2-1తో టి20 సిరీస్‌ను చేజిక్కించుకున్న భారతజట్టు అదే ఉత్సాహంతో వన్డే సిరీస్‌లోనూ బరిలోకి దిగనుంది. టి20 సిరీస్‌కు దూరంగా ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ వన్డే సిరీస్‌కు అందుబాటులోకి వచ్చారు. గత రికార్డులను పరిశీలిస్తే.. శ్రీలంకపై టీమిండియాదే పై చేయి. ఇరుజట్ల మధ్య ఇప్పటివరకు 162 వన్డేలు జరిగ్గా.. భారత్ 93 మ్యాచుల్లో, లంక 57 మ్యాచుల్లో గెలిచింది. ఒక మ్యాచ్ టై కాగా.. 11 మ్యాచుల్లో ఫలితం తేలలేదు. భారత పర్యటనలో మాత్రం శ్రీలంకకు ఆశించిన రికార్డు ఉంది. 41వన్డేల్లో ఇండియా 30 మ్యాచుల్లో గెలిస్తే.. శ్రీలంక కేవలం 8మ్యాచు ల్లోనే గెలిచింది. 3మ్యాచుల్లో ఫలితం తేలలేదు.

బుమ్రాకు విశ్రాంతి

భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్‌కు దూరమయ్యాడు. మరికొంతకాలం బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించుకోవడమే ఇందుకు కారణం. వెన్నెముక గాయం నుంచి కోలుకున్న బుమ్రా.. జాతీయ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ క్లీన్‌చిట్ పుచ్చుకున్నాడు. దీంతో సెలక్షన్ కమిటీ బుమ్రా వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉన్నాడని ప్రకటించినా.. బిసిసిఐ యూ టర్న్ తీసుకుంది. అతడిని ఆడించే విషయంలో తొందరపాటు వద్దని మరింత విశ్రాంతి ఇవ్వాలనే ఉద్దేశంతో వన్డే సిరీస్ నుంచి తప్పించనుంది. ఫిబ్రవరిలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్ బరిలోకి దిగే అవకాశం ఉంది.

జట్లు(అంచనా):

ఇండియా: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్, కోహ్లి, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), శ్రేయస్/సూర్యకుమార్, హార్దిక్, అక్షర్, సుందర్, చాహల్, షమీ, సిరాజ్.

శ్రీలంక: శనక(కెప్టెన్), నిస్సంక, కుశాల్ మెండీస్(వికెట్ కీపర్), ఫెర్నాండో, ధనుంజయ, అసలంక, హసరంగ, తీక్షణ, రజిత, లాహిరు, వాన్‌డెర్సే.

బిసిసిఐతో కాంట్రాక్టు కొనసాగింపునకు

130కోట్ల డిస్కౌంట్ కోరిన స్టార్ ఇండియా 140కోట్లకు బ్యాంక్ గ్యారంటీ ఇవ్వనన్న బైజూస్

ముంబయి: భారత్‌లో జరిగే క్రికెట్ మ్యాచ్‌ల ప్రసారాల కాంట్రాక్టుకు సంబంధించి స్టార్ ఇండియా డిస్కౌంట్ కోరగా.. జెర్సీ స్పాన్సర్ బైజూస్ బ్యాంక్ గ్యారంటీ ఇవ్వలేమన్నారు. ప్రస్తుతం ఉన్న ఒప్పందాన్ని కొనసాగించాలంటే స్టార్ ఇండియా రూ.130కోట్ల తగ్గింపు, బైజూస్ రూ.140కోట్లు తగ్గింపు కోరుతున్నాయి. ఈ అంశాలపై సోమవారం జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో బిసిసిఐ అధికారులు సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. గత ఏడాది నవంబర్‌లోనే బైజూస్ జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను వదులుకోవాలని అనుకున్నా.. 2023 మార్చివరకు ఒప్పందాన్ని కొనసాగించాలని బిసిసిఐ కోరడంతో ఎడ్‌టెక్ కంపెనీ పైవిధంగా కోరినట్లు సమాచారం. బైజూస్ ఒప్పందాన్ని కొనసాగించలనుకున్న పక్షంలో 140కోట్లు బ్యాంక్ గ్యారంటీ ద్వారా బిసిసిఐకి చెల్లించగా.. మిగిలిన 160కోట్ల రూపాయలను వాయిదాల పద్ధతిలో చెల్లించడం జరుగుతుంది. సోమవారం జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ప్రధానంగా ఈ రెండు అంశాలపైనే సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిసింది. ఇది వందలాది కోట్ల రూపాయలతో ముడిపడి ఉన్న సమస్య కాబట్టి ఆచి తూచి ఓ నిర్ణయం తీసుకోవాలని బిసిసిఐ అధికారులు భావిస్తున్నారు. ఫిఫా ప్రపంచకప్ స్పాన్సర్‌లలో ఒక్కటైన బైజూస్ ఈ ఏడాది మార్చినాటికి 50వేలమంది ఉద్యోగులలో దాదాపు 2,500మందిని తొలగించాలని చూస్తోంది. నష్టాలను పూడ్చుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

130కోట్ల డిస్కౌంట్ కోరుతున్న స్టార్ ఇండియా

ఇక భారత్ వేదికగా జరిగే క్రికెట్ మ్యాచ్‌ల హక్కులను 2018-23కాలానికి రూ.6,138.1కోట్లకు కొనుగోలు చేసిన స్టార్ ఇండియాదీ అదే దారి. తమ కాంట్రాక్టు భవిష్యత్తులోనూ కొనసాగాలంటే తప్పనిసరిగా రూ.130కోట్ల డిస్కౌంట్ కావాలంటూ పట్టుబడుతోంది. కోవిడ్ కాలంలో క్రికెట్ మ్యాచ్‌లు జరగక వేలాది కోట్ల రూపాయలు నష్టపోయామని, భవిష్యత్తులో బిసిసిఐ-స్టార్ ఇండియా మధ్య కాంట్రాక్టులు కొనసాగాలంటే నష్టాల్ని పూడ్చుకోవడం తప్ప వేరే మార్గం లేదని స్టార్ యాజమాన్యం వాదిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) ప్రసార హక్కులను 48,390కోట్ల రూపాయలను కొనుగోలు చేసిన స్టార్ ఇండియా తమ విజ్ఞప్తిని స్పందిస్తుందన్న ధీమాలో ఉంది.

నేటినుంచి ఆంధ్ర-ఢిల్లీ రంజీ మ్యాచ్

న్యూఢిల్లీ: రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బి లీగ్ పోటీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ జట్టు ఢిల్లీతో తలపడనుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ జట్టు ఇప్పటివరకు 4మ్యాచులు ఆడి 2మ్యాచుల్లో గెలిచి, మరో 2మ్యాచుల్లో ఓడింది. ఇక ఢిల్లీ జట్టు 2మ్యాచుల్లో ఓడి, మరో 2మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఆంధ్రజట్టు నాకౌట్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలుపొందాల్సిన పరిస్థితి. అలాగే హైదరాబాద్-సౌరాష్ట్ర జట్ల మధ్య జింఖానా గ్రౌండ్ వేదికగా మ్యాచ్ జరగనుంది. ఆడిన నాలుగు మ్యాచుల్లో హైదరాబాద్ 3మ్యాచుల్లో ఓడి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.

సూర్యకుమార్‌పై కపిల్ ప్రశంసల జల్లు

ఛండీగఢ్: మాజీ క్రికెటర్ కపిల్ దేవ్.. సూర్యకుమార్ యాదవ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'శ్రీలంకతో జరిగిన మూడో టి20లో సూర్యకుమార్ ఇన్నింగ్స్‌ని వర్ణించాలంటే నాకు మాటలు రావడం లేదు. అతడు సచిన్, రోహిత్, కోహ్లీల సరసన ఏదో ఒకరోజు చేరుతాడేమోనని అనిపిస్తోంది. సూర్యకుమార్ ఫైన్ లెగ్ మీదుగా ఆడే ల్యాప్‌షాట్ బౌలర్‌ను భయపెడుతుంది. అతడు నిలబడి మిడ్ ఆన్, మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ కొట్టగలడు. బౌలర్ ఎటువంటి బంతి వేస్తాడో కచ్చితంగా అంచనా వేస్తాడు. డివిలియర్స్, వివియన్ రిచర్డ్స్, సచిన్, విరాట్, రికీ పాంటింగ్ వంటి గొప్ప గొప్ప బ్యాటర్లను చూశాను. కానీ కొందరు మాత్రమే అతడిలా బంతిని క్లీన్‌గా కొట్టగలరు. హ్యాట్సాఫ్ సూర్యకుమార్ యాదవ్. ఇలాంటి ఆటగాళ్లను వందేళ్లకు ఒకసారి మాత్రమే చూస్తాం' అని కపిల్‌దేవ్ ప్రశంసల జల్లు కురిపించాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68